

# వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

మంగళవారం 11, ఏప్రిల్, 2023 16 పేజీలు


## మహిళలకు కుట్టుమిషన్లు పంపిణీ చేసిన మంత్రి



16లో..

**రంజాన్ వేళలు**

ఇఫ్తార్
సా॥ 06 : 33
సహర్
ఉ॥ 04 : 37



# బీటలు వారుతున్న కోట





2లో..

**భద్రాద్రి నియోజక వర్గంలో గెలుపు ఓటములను నిర్ణయించే కీలకమైన మండలాల్లో రాజకీయంగా పెనుమార్పులు చోటుచేసుకుంటున్నాయి. రెండు జిల్లాల్లో భాగస్వామ్యంగా ఉన్న ఆమండలాల్లో ఇద్దరు జిల్లా అధ్యక్షుల పనితీరును ప్రశ్నార్ధకంలో పడేసేలా బిఆర్ఎస్ పార్టీ కష్టాల దిశగా పయనించే పరిస్దితులు ఉత్పన్నమౌతున్నాయి.బాలసాని ఇలాకాగా చెప్పకొస్తున్న ఆ ప్రాంతం ప్రస్తుతం చిన్నాభిన్నమైన రాజకీయాలకు వేదికగా మారబోతోంది. బాలసాని కోటను చీల్చే లక్ష్యంగా పొంగులేటి బిఆర్ఎస్ నేతల చేరికల వేటకు రంగం సిద్దంచేస్తున్నట్లుగా తెలుస్తోంది.**

ప్రభాతవార్త ప్రతినిధి, ములుగు

బాలసాని లక్ష్మినారాయణ....క్షేత్రస్దాయి నుండి రాష్ట్రస్దాయి నేతగా ఎదిగిన వ్యక్తి.రాజకీయంగా ఎన్నో కీలకమైన పదవులను అలంకరిస్తూ తనకంటూ ప్రత్యేకమైన గుర్తింపును తెచ్చున్నారు అనడంలో ఎలాంటి సందేహం లేదు.అలాంటి ఆయనకు పార్టీ పరంగా పుట్టింటి కష్టాలు ఎప్పుడూ వైపైలా పక్కనే ఉంటాయి.సొంతింటి శాపం ఎప్పుడూ ఏదో ఒక రకంగా వెంటాడుతూనే ఉంటోంది.రాజకీయంగా గ్రామీణస్దాయినుండి రాష్ట్రస్దాయి నేతగా ఆయన ఎదిగినప్పటికీ సొంతప్రాంతంలో మాత్రం క్రమంతప్పని ఇబ్బందులు తారసపడుతూనే ఉంటాయి.ప్రధానంగా భద్రాచలం నియోజక వర్గంలోని అత్యంత కీలకమైన,రాజకీయవైరాలకు కేంద్రంగా చెప్పబడే వెంకటాపురం వాజేడు మండలాలు మొదటినుండి బాలసానికి పట్టున ప్రాంతాలుగా ప్రచారంలో ఉన్నాయి.

- బాలసాని ఇలాకాలో వేట
- కీలకనేతల స్వలాభాల బాట
- మాఫియాకు బిఆర్ఎస్ బాసట
- అధికారపార్టీలో నిరసనల గోల
- నేతల తీరుతో కారుకు కష్టాలు
- చేటు తెస్తున్న ఇసుక వ్యవహారాలు
- కీలకమండలాల్లో పాగావేసే పనిలో పొంగులేటి వ్యూహాత్మక అడుగులు
- అటు కాంగ్రెస్..ఇటు శ్రీనివాస్
- కష్టకాలం దిశగా బిఆర్ఎస్

## బిఆర్ఎస్ తప్పులను కప్పి పుచ్చడానికే బీజేపీపై కేసులు



వివరాలు మెయిన్‌లో

- పేపర్ లీకేజీ కేసులో పోలీసులకి స్టేట్‌మెంట్ ఇచ్చిన ఈటెల
- వరంగల్ కమీషనరేట్‌కు భారీగా తరలి వచ్చిన పార్టీ శ్రేణులు

## కన్నకూతుర్లకు విషమిచ్చిన కసాయి తండ్రి

ఆస్పత్రికి తరలిస్తుండగా పెద్ద కూతురు మృతి.. చిన్నకూతురి పరిస్థితి విషమం



వివరాలు మెయిన్‌లో

## నర్సంపేటలో రెచ్చిపోతున్న మట్టి మాఫియా

- అధికారులతో చీకటి ఒప్పందం చేసుకున్న మాఫియా



2లో..

నర్సంపేట, ప్రభాతవార్త

నర్సంపేటలో మట్టిమాఫియా రోజు రోజుకు రెచ్చిపోతుంది. ఎలాంటి అనుమతులు లేకుండా రాత్రి వేళల్లో గుట్టుచప్పుడు కాకుండా టిప్పర్లతో మట్టి తరలిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. మట్టిమాఫియాను అరికట్టాల్సిన స్థానిక అధికారులు కాసులకు కక్కుత్తిపడి మాఫియాతో చీకటి ఒప్పందం చేసుకొని మాఫియాను ప్రోత్సహిస్తున్నట్లు విమర్శలు వస్తున్నాయి.

# బీటలు వారుతున్న కోట

(మొదటి పేజీ తరువాయి..)

భద్రాచలం నియోజక వర్గంలో గెలుపు ఓటములు శాసించే మండలాలుగా పేరున్న ఈ రెండు మండలాల్లో రాజకీయంగా బాలసాని ప్రాభల్యంకూడాఎక్కుగానే ఉంటోందని చెప్పవచ్చు. ఈ ప్రాంతంలో అధికారపార్టీ నేతలు ఆయన చెప్పిందే వేదంగా పనిచేసే పరిస్థితులు ఉంటాయి. అయితే ఇక్కడ కొందరు స్వార్ధపరులు, పైరవీకారులు, స్వలాభాల నేతల కారణంగా ఇక్కడ తరచూ ఎదురైయ్యే వివాదాలు ఆయనకు నిత్యం తలనొప్పులు తెస్తూనే ఉన్నాయ.

## సొంతింటి ముప్పు

బాలసాని రాజకీయ పయనంలో ప్రత్యర్ధిపార్టీల కంటే సొంతపార్టీ నేతల వ్యవహారాలే ఆయనకు ఎక్కువ తలనొప్పులు తెచ్చిపెట్టాయి. తాజగా భద్రాచలం నియోకవర్గం పరిధిలోని వెంకటాపురం వాజేడు మండలాలకు చెందిన కొందరు నేతలు వ్యవహరిస్తున్న తీరుతో అధికారపార్టీ కోటకు బీటలు వారుతున్నాయనే చెప్పవచ్చు. నేతల తీరుతో బాలసాని బలంగా వేసుకున్న పునాదులు ఒక్కొక్కటిగా బలహీనపడుతూ వస్తున్న పరిస్థితి నుండి బీటలు వారే స్థాయిదాకా వచ్చింది. దీంతో బిఆర్ఎస్ పార్టీకి చెందిన కార్యకర్తల్లో ఆందోళన నెలకొంది. ఇటీవలె వెంకటాపురం మండలంలో బహుళ అంతస్థుల నిర్మాణాలకు సంబందించిన వ్యవహారాలపై ఆదివాసీ నేతలు చేసిన పోరాటాలను అధికారపార్టీకి చెందిన కొందరు నేతలు తమస్వార్ధానికి ఉపయోగంచుకునేలా ప్రయత్నాలు చేసారంటూ ప్రత్యర్ధులు చాపక్రిందనీరులా చేస్తూ పోతున్న ప్రచారం కారుపార్టీకి కష్టాలు తెచ్చపెట్టేలా చేసిందనే చెప్పాలి. ఈ వ్యవహారంపై వెంకటాపురంకేంద్రంగా అధికారపార్టీపై తీవ్రమైన వ్యతిరేకతకు దారితీసే ప్రచారం జరుగుతున్నా బిఆర్ఎస్ నేతలు మౌనంగా ఉండటం ఆరోపణలను నిజంచేసేలా ఉందనే బావన అధికారపార్టీలోనే నెలకొనడం విశేషం. పార్టీలో పైరవీలు పెత్తనాలు పంచాయితీలు చేసే నేతలవల్లే ఇలాంటి అపవాదులు పార్టీ ఎదుర్కోనడంపై మండలపార్టీలో ప్రజాప్రతినిధుల్లో ఆవేదన ఉన్నా పార్టీన భ్రష్టుపట్టించే వారు పార్టీ పెద్దలకు సంబందించన వారు కావడంతో ఏమీచేయలేని పరిస్థితుల్లో ఉన్నారనే అభిప్రాయాలు వ్యక్తంఅవుతున్నాయి.

## ప్రజాప్రతినిధుల తిరుగుబాటు

బిఆర్ఎస్ నేతల వివక్షతకు వ్యతిరేకంగా వాజేడు మండలంలో ముఖ్యమైన ప్రజాప్రతినిధులే తిరుగుబాటు చేయడం అధికారపార్టీలోని అనైఖ్యతను ప్రస్పుటం చేస్తోంది. చాలా కాలంగా వాజేడు అధికారపార్టీకి చెందిన ఎంపిపి, జెడ్పిటిసిలు పార్టీలో తమకు ప్రాధాన్యతలేదనే గళాన్ని వినిపిస్తూ వస్తున్నారు. మండలపార్టీ నాయకత్వం ఏకపక్షదోరణితో వారు పార్టీలో అసమ్మతి వాదంతోనే ముందుకు సాగుతున్నారు. అయితే ఇటీవలె భద్రాచలంలో మాజీ బిఆర్ఎస్ నేత పొంగులేటి శ్రీనివాసరెడ్డి నిర్వహించిన సభకు ప్రత్యక్షంగా హాజరైన ఆ ప్రజాప్రతినిధులు అధికారపార్టీని వీడినట్లుగా సంకేతాలు ఇచ్చేసారు. ముఖ్యమైన ప్రజాప్రతినిధులు పార్టీకి దూరంగా కావడంతో మండలంలో బిఆర్ఎస్పార్టీ వ్యవహారంపై చర్చలు సాగుతున్నాయి. వాజేడు మండలంలోని కొందరు నాయకులు ఇటీవలె కాలంలో పార్టీ భవిష్యత్పైన కంటే వ్యక్తిగతమైన ఎజెండాలతో ముందుకు వెలుతూ ఇసుక మాఫియాతో జతకట్టి పార్టీ ప్రతిష్ఠను దిగజార్చుతున్నారనే ఆరోపణలు ఎదుర్కొంటున్నారు. పార్టీ ఇచ్చిన అధికారాలను మాఫియాకు అనుకూలంగా వాడేప్రయత్నంలో పార్టీ గౌరవాన్ని కూడా సదరు నాయకులు తాకట్టుపెట్టే పనిలో ఉన్నారని, స్వలాభాల వేటలో సొంతపార్టీ వారిని కూడా లెక్కచేయకుండా వ్యవహారాలు చేస్తున్నారంటూ పలువురు ప్రజాప్రతినిధులు ఆరోపిస్తున్నారు. పార్టీకి దూరం అవుతున్న వారిని సముదాయించడంలో మండలపార్టీ పూర్తిగా వైఫల్యం చెందడంవల్లే బిఆర్ఎస్లో అసమ్మతి సెగలు వేడెక్కుతున్నాయనే భావనే ఆపార్టీలోనే నెలకొంది.

## పొంగులేటి వైపు అడుగులు:

బాలసాని ఇలాకాగా పేరున్న వెంకటాపురం వాజేడు మండలాల్లో ఇటీవలె పొంగులేటి నిర్వహించిన ఆత్మీయసమ్మేళనానికి అధికారపార్టీకి చెందిన నేతలనుండే ఎక్కువరెస్పాన్స్ రావడంపై అధికారపార్టీలో అంతర్మధనం మొదలైంది. అయితే వెంకటాపురం మండలంతో పోల్చుకుంటే వాజేడుమండలంనుండే పార్టీకి ఎక్కువగా నష్టం జరిగే అవకాశాలు కనిపిస్తున్నాయి. అక్కడ మండలపార్టీ పనితీరుపై బిఆర్ఎస్ కార్యకర్తల్లో తీవ్రమైన అసంతృప్తి ఉన్నట్లుగా తెలస్తోంది. ఇప్పటికే జెడ్పిటిస, ఎంపిపిలు పొంగులేటికి జై కొట్టడంతో మరికొందరు సర్పంచ్లు ఎంపిటిసిలు ముఖ్యనేతలు సైతం శ్రీనివాసరెడ్డికి టచ్లో ఉన్నట్లుగా తెలుస్తోంది. రాబోయే రోజుల్లో కారుపార్టీనుండి పొంగులేటి గూటికి చేరుకునే వలసలు భారీగానే ఉంటాయనే అభిప్రాయాలు ఇక్కడ వ్యక్తం అవుతున్నాయి. కాగా వెంకటాపురం మండలంలోని కొందరు సీనియర్ టిఆర్ఎస్ నేతలు పొంగులేటి వైపు చూస్తున్న పరిస్థితి నెలకొంది. ఆత్మీయ సమ్మేళనం పేరుతో రెండు మండలాల్లో పర్యటించిన పొంగులేటి వ్యూహాత్మకంగా అన్నిపార్టీల వారితో కలిసి మాట్లాడటం ఇక్కడి రాజకీయచర్చలకు ఆస్కారం ఏర్పడింది. భద్రాద్రిలో పాగా వేయాలనే తలంపుతో ప్రధానంగా అధికారపార్టీ నేతలే లక్ష్యంగా చేరికల వేటను ప్రారంభించే వ్యూహాలను పొంగులేటి బృందం సిద్ధం చేస్తున్నట్లుగా తెలుస్తో ంది. అయితే ప్రస్తుతం భద్రాచలం నియోజకవర్గంలో బిఆర్ఎస్కు దీటైన పోటీఇస్తూ వస్తున్నకాంగ్రెస్కు తోడు తాజాగా పొంగులేటి సైతం అధికారపార్టీ లక్ష్యంగా రాజకీయవ్యూహాలను రచించే పనిలో పడటంతో ఈ నియోజకవర్గంలో పాగా వేయాలనే అధికారపార్టీ కోరిక కలగానే మిగిలిపోతోందా..?అనే ఆవేదన కారు పార్టీ కార్యకర్తలో నెలకొంది.

# ఎమ్మెల్యే ముత్తిరెడ్డి ఖబర్దార్..

### కురుమలంటే అంత చులకనా..!

### రాష్ట్ర మహిళ ప్రధాన కార్యదర్శి పేర్నే ఉషారవి



**రఘునాథపల్లి, ఏప్రిల్ 10 ప్రభాతవార్త :**

కురుమ కులస్తులను సంఘవిద్రోహ శక్తులుగా మారారని వ్యాఖ్యానించిన జనగామ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి కురుమలకు బహిరంగ క్షమాపణ చెప్పాలని కురుమసంఘం యువచైతన్యం సమితిరాష్ట్ర మహిళా ప్రధాన కార్యదర్శి పేర్నే ఉషారవి డిమాండ్చేశారు. సోమవారం మండలకేంద్రంలో నిర్వహించిన కురుమ సంఘం సమావేశంలో ఆమె మాట్లాడారు.

సోలిపురంలో కురుమలపై జరిగిన దాడిపై కురుమసంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఎమ్మెల్సీ ఎగ్గే మల్లేశం జిల్లా అధ్యక్షుడు కంచెరాములు బాధితులకుసంఘీ భావం తెలిపి మనోధైర్యం కల్పిస్తే ఎమ్మెల్యే అనుచిత వ్యాఖ్యలు చేయడం దుర్మార్గమన్నారు. సీఎం కేసీఆర్, కేటీఆర్ కురుమలకు ప్రత్యేక గౌరవం అందిస్తుంటే ఎమ్మెల్యే అహంకార పూరితంగా వ్యాఖ్యలు చేయడం సరికాదన్నారు. ఇప్పటికైనా కురుమలకు ఎమ్మెల్యే క్షమాపణ చెప్పకపోతే పార్టీలకు అతీతంగా ఆయన ఇంటిని ముట్టడించడంతోపాటు ఎక్కడ తిరగనివ్వబోమని హెచ్చరించారు. సమావేశంలో జిల్లాకురుమసంఘం ఉపాధ్యక్షుడు గొరిగె రవి, యువచైతన్య సమితి జిల్లా అధ్యక్షుడు పేర్నె రవి, నాయకులు వ్యాపరి యాకయ్య, కేమిడిరాజు, మాయరాములు, మరాటి జంపయ్య, పేర్ని రాజాలు, బడితే శ్రీనివాస్, బాలబోయిన శ్రీను, వెంకటేశన, రమేష్, సత్యనారాయణ, లెనిన్, వీరేష్, అనిల్, వినోద్, విజయ్, మదు పాల్గొన్నారు.

# నర్సంపేలో రెచ్చిపోతున్న మట్టి మాఫియా

(మొదటి పేజీ తరువాయి..)

పట్టణ శివారులోని చిన్న చిన్న కుంటలపై కన్నేసిన మట్టిమాఫియా జెసీబీలతో తవ్వకాలు చేపట్టి టిప్పర్ల ద్వారా తరళిస్తున్నారు. రాత్రి వేళల్లో ఈ దందా చేస్తూ గుట్టుగా ఎవరికి కనపడకుండా చేస్తున్నారంటే అధికారుల అండదండలు వీరికి ఎంతగా ఉన్నాయో చెప్పుకోవచ్చు. ప్రధాన రహదారుల మధ్యనే మట్టి తవ్వకాలు జరుగుతున్నప్పటికి మైనింగ్, రెవిన్యూ అధికారులు అటువైపు కన్నెత్తి చూడక పోవడం పలు అనుమానాలకు తావిస్తుంది. ఇంత బాహాటంగా తవ్వకాలు జరుగుతున్నాయంటే మాఫియాకు రాజకీయ నాయకులు అధికారుల అండదండలు ఉండటంతోనే వీరి వ్యాపారం మూడు పువ్వులు ఆరు కాయలుగా కొనసాగుతుంది. పట్టణ శివారు పాఖాల రోడ్డులో అశోక్నగర్ వైపుకు పోతుండగా సర్వే నెంబర్ 117లో మొండికుంట ఐదు ఎకరాల విస్తీర్ణం కలిగి ఉండాల్సి ఉండగా ఈ మొండి కుంటలో నిరంతరం రోజుల బడి తవ్వకాలు చేపడుతుండటం వల్ల కుంట లోయగా మారిపోయింది. ఈ కుంట రాజుపేట ఏజెన్సీ ఏరియాలో ఉండటం వలన దీనికి 1/70 యాక్ట వర్తిస్తుంది. ఈ ప్రాంతంలో ఉన్న వ్యవసాయ భూములను చెరువులను కుంటలను రక్షించాల్సిన బాధ్యత రెవిన్యూ అధికారులపై ఉంటుంది. అధికారుల అలసత్వాన్ని ఆసరాగా చేసుకున్న మట్టిమాఫియా గ్యాంగులు వారిని డబ్బులతో లోబర్చుకొని నిరంతరం తవ్వకాలు చేపడుతున్నారు. పట్టణంలో రియల్ఎస్టేట్ వ్యాపారం జోరుగా కొనసాగి ఎకరాలకు ఎకరాలు ఫ్లాట్లుగా మారడంతో వీటిని చదును చేసుకునేందుకు వేల కొలది మొరం ట్రిప్పులు కావాల్సి ఉంటుంది. ఇదే అదునుగా భావించిన కొంత మంది వ్యాపారస్తులు ముఠాలుగా తయారై వేసవి కాలం వచ్చిందంటే చెరువులు కుంటలపై కన్నేసి మట్టితో పాటు మొరం దందా కూడా కొనసాగిస్తున్నారు. ప్రతి సంవత్సరం మాదన్నపేట పెద్ద చెరువుతో పాటు చుట్టు పక్క చెరువులలో తవ్వకాలు చేపట్టడం వల్ల చెరువులన్ని బొందలమయమై వర్షాకాలంలో కాలంలో నీళ్ల నిలవడంతో పలు ప్రమాదాలు జరిగిన సంఘటనలు ఉన్నాయి. ఇటీవల మాదన్నపేట కట్టపై దేవాలయం నిర్మించగా ఆ దేవాలయం పక్కనే కొంత మంది అక్రమంగా మట్టిని తీసి విక్రయించారు. పట్టపగలు సైతం జేసీబీలతో మొరం తీసి ట్రాక్టర్ల ద్వారా తరలిస్తున్నారు. ఇదంతా సంబందిత అధికారుల కళ్లకు కనిపించినా పట్టించుకోవడం లేదనే విమర్శలు వస్తున్నారు. ఇదిలా ఉంటే పాఖాల రోడ్డులో కొంత మంది ఇటుక బట్టీల వ్యాపారస్తులు ఎలాంటి అనుమతులు లేకుండా చెరువుల్లోని నల్లమట్టిని తీసుకుపోయి వారి సొంత స్థలాల్లో డంప్ చేసి ఇటుక బట్టీలకు వాడుకుంటున్నారు. ఇలా ఎవరికి ఇష్టం వచ్చినట్లు వారు కుంటల్లో చెరువుల్లో మట్టిని అక్రమంగా తరళిస్తూ సొమ్ము చేసుకుంటుండగా పట్టించుకోవాల్సిన అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు ఉండటంలో ఆంతర్యం ఏమిటో అని పలువురు భావిస్తున్నారు. అధికారులను మచ్చిక చేసుకుంటే తమ వ్యాపారం సాఫిగా సాగుతుందనే ఉద్దేశంతో పట్టణంలోని ఓ ప్రభుత్వ కార్యాలయంలో కాంట్రాక్టు పద్దతిన ఉద్యోగం చేస్తున్న ఓ వ్యక్తి మట్టి మాఫియాకు నాయకత్వం వహిస్తూ అధికారులను మచ్చిక చేసుకొని వారికి ముడుపులు ఇస్తున్నట్లు పలువురు బాహాటంగా చెప్పుకుంటున్నారు. చెరువుల్లో మట్టి తీయాలంటే సంబందిత శాఖకు రాయాల్టీ కట్టి అనుమతి తీసుకోవాల్సి ఉండగా ఇలాంటి చర్యలు ఏం చేయకపోవడంతో ప్రభుత్వానికి రావాల్సిన ఆధాయానికి గండి పడుతుంది. ఇలాంటి విమర్శలు వస్తున్న నేపథ్యంలో విజిలెన్స్ అధికారులు రహస్యంగా దాడులు చేయాల్సి ఉండగా వారు కుడా ఏమాత్రం పట్టించుకోవడం లేదనే విమర్శలు వస్తున్నాయి. ఇటీవల నర్సంపేట పట్టణంలో అక్రమ తవ్వకాలు జరుగుతున్నాయని తెలుసుకున్న విజిలెన్స్ అధికారులు ఖానాపురంకు పోయి ప్రభుత్వ అనుమతి పొందిన వారిని తనిఖీ చేసి పోయారు కానీ నర్సంపేటలో ఉన్న ముఠాలపై ఎలాంటి సమాచారాన్ని ఆరా తీయకుండానే పోయినట్లు తెలిసింది. అటు రెవిన్యూ అధికారులు, ఇటు విజిలెన్స్ అధికారులు ఎలాంటి చర్యలు చేపట్టక పోవడంతో మట్టి మాఫియా ముఠా సభ్యులు చల రేగుతూ నర్సంపేట చుట్టు పక్కల ప్రభుత్వ భూముల్లో మట్టిని యదేచ్ఛగా అక్రమంగా తరళిస్తున్నారు. ఇప్పటికైనా స్థానిక అధికారులు అనుమతి లేకుండా అక్రమంగా మట్టిని తరళించే మాఫియా ముఠాలపై తగిన చర్యలు తీసుకోవాలని, చెరువులను కుంటలను రక్షించాల్సిన అవసరం ఉందని ఈ ప్రాంత ప్రజలు కోరుతున్నారు.



# అంబేద్కర్ విగ్రహ ఏర్పాటుపై విమర్శలు చేసిన వారిని కఠినంగా శిక్షించాలి

### టిఎంఎం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పల్లికొండ యాదగిరి

**మంగపేట రూరల్ ప్రభాతవార్త:**



రాజ్యాంగ నిర్మాత బి.ఆర్.అంబేద్కర్పై అనుచిత వ్యాఖ్యలు చేసిన గొప్ప వీరయ్యను కఠినంగా శిక్షించాలని తెలంగాణ మాల మహా నాడు రాష్ట్ర ప్రచార కార్యదర్శి పల్లికొండ యాదగిరి అన్నారు. మంగపేట మండల కేంద్రంలో ఏర్పాటు చేస్తున్న భారత రాజ్యాంగ నిర్మాత, పీడిత తాడిత, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, సబ్బండ కులాలకు హక్కులు ప్రసాదించిన రాజ్యాంగ ప్రదాత డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ విగ్రహ ఏర్పాటుపై గొప్ప వీరయ్య చేసిన వ్యాఖ్యలను మాల మహానాడు తరుపున తీవ్రంగా ఖండిస్తున్నామని, మండలంలో ఉన్న అన్ని కులాల వారు, అన్ని పార్టీ నాయకులు పార్టీలకు అతీతంగా దీనిపై స్పందించాలని మనకు హక్కుల ప్రసాదించిన అంబేద్కర్పై అనుచిత వ్యాఖ్యలు చేయటం మంచిది కాదని, ఇకనుంచి అయినా ఈ ప్రాంతంలో ఉండబడినటువంటి అన్ని వర్గల ప్రజలందరూ కలిసి కట్టుగా ఉండవలసిన అవసరం ఉందని, అంబేద్కర్పై వ్యాఖ్యలు చేసిన వారిపై చట్ట పరమైన చర్యలు తీసుకోని కఠినంగా శిక్షించాలని యాదగిరి అన్నారు.

# జెఐహెచ్ ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు

**చుంచుపల్లి, ఏప్రిల్ 10 – ప్రభాతవార్తం**

జమాతే ఇస్లామి హింద్ చుంచుపల్లి మండలం రుద్రంపూర్ శాఖ మహిళా విభాగం పెనగడప ముస్లీం మహిళల ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందును ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షురాలు ఫాతిమా రజాక్ పాల్గొని మాట్లాడారు. ముస్లింలకు ముఖ్యమైన ఐదు విధులైన ఈమాన్, నమాజ్, జకాత్, రోజా, హజ్లలో రోజాను రంజాన్ మాసంలో త్రికరణ శుద్ధితో ఆచరిస్తారని, ఉపవాసాన్ని అరబ్బీలో సౌమ్ అని, ఉర్దూలో రోజా అని పిలుస్తారన్నారు. ఈ కార్యక్రమంలో పర్వీన్, రమాదేవి, అమీరున్నీసా, ప్రశాంతి, అనీస్ ఫాతిమా, తాహేరా, సలీమా, జాహెద తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తర యుద్ధంలో కార్యక్రమంలో స్వచ్ఛందంగా పాల్గొంటున్న నర్సంపేట రైతంగం

నర్సంపేట, ఏప్రిల్ 10, ప్రభాతవార్త

ఉత్తర యుద్ధంలో కార్యక్రమంలో పార్టీలకతీతంగా స్వచ్ఛందంగా పెద్ద ఎత్తున నర్సంపేట రైతంగం పాల్గొంటున్నారు. కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ మాత్యులకు ఉపాధి హామీ పథకాన్ని వ్యవసాయానికి అనుసంధానం చేయాలని విజ్ఞప్తి చేస్తూ, ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి ఇచ్చిన పిలుపుకు విశేషంగా నర్సంపేట ప్రజానీకం స్పందిస్తున్నారు. గత మూడు రోజులుగా సాగుతున్న ఉత్తర యుద్ధం నర్సంపేట నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో ఇచ్చిన షెడ్యూల్ ప్రకారం ఆయా గ్రామాల్లో రైతులంతా ఏకతాటిగా పోస్టల్ ద్వారా సందేశాన్ని కేంద్ర ప్రభుత్వానికి పంపి నిరసన వ్యక్తం చేస్తున్నారు. ఉపాధిహామీ పథకంలో నూతనంగా తీసుకొచ్చిన పద్ధతుల వలన వారికి జరుగుతున్న అన్యాయాన్ని ముక్తకంఠంతో వ్యక్తపరుస్తూ, న్యాయమైన డిమాండ్‌ను నేరవేర్చాలని ఈ సందర్భంగా కోరుతున్న జాబ్ కార్డ్ హోల్డర్స్. ఇప్పటికే నియోజకవర్గంలోని 50 గ్రామాలు ఉత్తర యుద్ధాన్ని ప్రకటించగా, మరో 50 గ్రామాల్లో తదుపరి షెడ్యూల్ ప్రకారంగా ఇట్టి కార్యక్రమం కొనసాగుతుంది. ఇదేవిధంగా రైతులు మరియు ప్రజల సమిష్టి భాగస్వామ్యంతో ఉత్తర యుద్ధం కార్యక్రమాన్ని దిగ్విజయం చేయాలని నాయకులను మరియు ప్రజా ప్రతినిధులను ఈ సందర్భంగా ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి కోరారు.



# కాంగ్రెస్‌లో చేరిన పలువురు నాయకులు



చెన్నారావుపేట, ఏప్రిల్ 10, ప్రభాతవార్త

మండల కేంద్రం చెన్నారావుపేటలో పలువురు నాయకులు, కార్యకర్తలు సోమవారం ఏఐసిసి సభ్యులు, నర్సంపేట మాజీ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. చెన్నారావుపేట గ్రామానికి చెందిన బిఆర్ఎస్ సీనియర్ నాయకులు జోరు వీరయ్య, చెవ్వ వెంకటేశ్వర్లు, చిట్టె రవితో పాటు మరికొంత మంది ఆ పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ మేరకు వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా దొంతి మాట్లాడుతూ కార్యకర్తలు, నాయకులు విభేదాలు వీడి ఐక్యంగా పని చేయాలన్నారు. కేంద్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలు ఎండగడుతూ ప్రజలను చైతన్యవంతం చేయాలన్నారు. సమర్ధవంతంగా పనిచేసే వారికి తగిన ప్రాధాన్యత ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు గోపాల్‌నాయక్, గ్రామ పార్టీ అధ్యక్షులు తాళ్లపెల్లి నర్సయ్యగౌడ్, మార్కెట్ కమిటి మాజీ చైర్మన్ పాలాయి శ్రీనివాస్, జిల్లా కార్యదర్శి వెంకటరెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి యాకయ్యగౌడ్, ఉపాధ్యక్షుడు రమేష్‌యాదవ్, కార్య నిర్వాహక అధ్యక్షులు సిద్దెన రమేష్, తప్పెట రమేష్, మైనార్టీ సెల్ అధ్యక్షుడు అమిరోద్దిన్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బండి హరీషన తదితరులు పాల్గొన్నారు.

## రైలునుంచి పడి గుర్తుతెలియని వ్యక్తి మృతి



స్టేషన్‌ఘన్‌పూర్, ఏప్రిల్ 10 ప్రభాతవార్త :

గుర్తుతెలియని రైలునుంచి ప్రమాదవశాత్తు జారిపడి గుర్తుతెలియని వ్యక్తి మృతిచెందిన సంఘటన స్టేషన్‌ఘన్‌పూర్-ఇప్పగూడ రైల్వేట్రాక్‌మధ్య సోమవారం ఉదయం జరిగింది. కాజీపేట రైల్వే ఎస్ఐ సిహెచ్. పరుశరాములు తెలిపిన వివరాల ప్రకారం గుర్తుతెలియని వ్యక్తి వయసు దాదాపు 35నుంచి 40 ఉంటుందని, ఇప్పగూడ ఘన్‌పూర్ రేల్వేస్టేషన్‌ల మధ్య డౌన్‌లైన్‌లో కెఎం నెంబర్ 302/2-4మధ్య సోమవారం ఉదయం గుర్తుతెలియని రైలునుంచి ప్రమాదవశాత్తు జారిపడి బలమైన గాయాలపాలై మృతిచెందినట్లు తెలిపారు. మృతుడు చామన ఛాయ రంగు కలిగి తెల్లని చొక్కా, ఎర్రని పాయింటు ధరించి ఉన్నాడన్నారు. ఆ వ్యక్తిని ఎవరైనా గుర్తుపట్టినచో వెంటనే రైల్వేపోలీస్ కాజీపేటకు తెలుపాలని కోరారు. ప్రస్తుతం మృతదేహాన్ని వరంగల్‌లోని ఎంజీఎం మార్చురీలో భద్రపర్చడం జరిగిందన్నారు. కేసునమోదు చేసుకుని దర్యాప్తుచేస్తున్నట్లు తెలిపారు. ఎవరికైనా వివరాలు తెలిస్తే 986633025నంబర్‌కు ఫోన్‌చేసి తెలుపాలని కోరారు.

## రైలు కింద పడి గంగారం వాసి మృతి

గూడూరు (కేసముద్రం) ఏ ప్రిల్ 10, ప్రభాతవార్త



కేసముద్రం మండల పరిధిలోని ఇంటికన్నె సమీపంలో గుర్తు తెలియని రైలు కింద పడి గంగారం మండల కేంద్రానికి చెందిన తాటి కృష్ణ (32) సోమవారం మృతి చెందాడు. కృష్ణ గుర్తు తెలియని రైలు నందు ప్రయాణిస్తూ నెక్కొండ-ఇంటికనె ్న రైల్వే స్టేషన్‌ల మధ్య (కిమీ415/4-6 డౌన్ లైన్) రైలు నుండి ప్రమాదవశాత్తు జారిపడి మృతి చెందినట్లు వరంగల్ రైల్వే పోలీసులు తెలిపారు. ఈ సంఘటనలో కృష్ణ శరీరం ముక్కలుగా తెగిపోవడం వల్ల మృతి చెందినట్లు వారు తెలిపారు. మృతుడు కృష్ణ కూలి పనులు చేసుకుంటూ జీవిస్తాడని తెలిపారు. కేసు నమోదు చేసి మృతుడి బంధువులకు సమాచారం అందజేసినట్లు వరంగల్ ఆర్‌పిఎస్ ఐఓ పి.రాజు తెలిపారు

## వైద్యం వికటించి గురుకుల విద్యార్థి మృతి

హసన్ పర్తి, ప్రభాతవార్త ఏప్రిల్ 9:



ఆర్ఎంపీ ఇచ్చిన ఇంజక్షన్ వికంటించడంతొ బాలుడు మృతి చెందిన ఘటన సోమవారం తెల్లవారుజామున హన్మకొండ జిల్లా హసన్పర్తి మండలంలో చోటు చేసుకుంది. హసన్పర్తికి చెందిన మీసరకొండ అవినాష్ (12) వరంగల్ మామునూర్ లోని మహాత్మా జ్యోతిభాపులే గురుకులంలో ఆరో తరగతి చదువుతున్నాడు. జ్వరం రావడంతో తల్లిదండ్రులు ఇంటికి తీసుకెళ్లారు. ఆదివారం సాయంత్రం హసన్పర్తిలోని స్థానిక ఆర్ఎంపీ వైద్యుడు శంకర్ వద్దకు తీసుకెళ్లారు. పరీక్షించిన వైద్యుడు జ్వరమని చెప్పి రెండు ఇంజెక్షన్లు ఇచ్చాడు. ఇంజక్షన్ వేసిన కొద్ది నిముషాలకే బాలుడికి వాంతులు, తీవ్రమైన కడుపునొప్పితో బాధపడ్డాడు. దీంతో కుగారు పడిన తల్లిదండ్రులు విషయం ఆర్ఎంపీకి తెలడంతో ఎంజీఎంకు తీసుకెళ్లాల్సిందిగా సూచించాడు. ఎంజీఎంకు వెళ్లేందుకు ఆర్ ఎంపీనే అంబులెన్స్ను సైతం ఏర్పుటు చేశాడు. రాత్రి సమయంలో ఎంజీఎంకు తీసుకెళ్తుండగా మార్గమధ్యలోనే బాలుడు మరణించాడు. ఇంజక్షన్ వికటించడంతో తన కొడుకు మరణించాడని తల్లిదండ్రులు గ్రామస్థులు ఆర్ఎంపీ ఇంటి వద్దకు వెళ్లగా పరారయ్యాడు. ఈ సంఘటతనపై ధర్యాప్తు చేస్తున్నట్లుగా స్థానిక పోలీసులు తెలిపారు.

## రామప్పలో ఏర్పాట్లను పరిశీలించిన ఏఓ విజయ్ భాస్కర్

ములుగు, ఏ ప్రిల్ 10, ప్రభాతవార్త :

రామప్పలో వారసత్వ ఉత్సవాలను ఈ నెల 18న నిర్వహించనున్న నేపథ్యంలో ములుగు కలెక్టరేట్ ఏఓ విజయ్ భాస్కర్ ఆధ ్వర్యంలో సోమవారం ఏర్పాట్లను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో డిపిఓ వెంకయ్య, డిటివో శివాజీ, మండల స్పెషల్ ఆఫీసర్ పిలి ్ల శ్రీపతి, తహసీల్దార్ మంజుల, ఈవెంట్ ఆర్గనైజర్ తదతరులు పాల్గొన్నారు.

# నేరాలు-దారుణాలు

## ట్రాక్టర్ ఢీకొని బాలుడు మృతి

గూడూరు, ఏప్రిల్ 10, ప్రభాతవార్త



ట్రాక్టర్ ఢీకొని సైకిల్‌పై వెళుతున్న బాలుడు తీవ్రంగా గాయపడి అక్కడికక్కడే మృతి చెందిన విశాద సంఘటన మండలంలోని మట్టెవాడ గ్రామంలో సోమవారం జరిగింది. గ్రామస్తులు తెలిపిన ప్రకారం వివరాలిలా ఉన్నాయి. గ్రామానికి చెందిన వాసం సారంగపాణి కుమారుడు వాసం వర్షిత్‌కుమార్ (12) తన మి త్రుడైన మరో బాలుడు అర్రెం పవన్‌దీప్‌తో కలిసి సైకిల్‌పై వెళుతుండగా ఎదురుగా మొరం లోడ్‌తో వేగంగా వచి ్చన ఓ ట్రాక్టర్ సైకిల్‌ను ఢీకొట్టింది. ఈ సంఘటనలో సైకిల్‌తో పాటు వీరిద్దరు కింద పడిపోగా వర్షిత్‌కుమార్ తీవ్రంగా గాయపడి అక్కడికక్కడే మృతి చెందాడు. మరో బాలుడు స్వల్పంగా గాయపడగా వెంటనే మహబూబాబాద్ ఏరియా ఆసుపత్రికి తరలించారు. రోడ్డు ప్రమాదంలో బాలుడు వర్షిత్‌కుమార్ మృతితో గ్రామంలో విషాదం నెలకొంది. ఇదిలా ఉండగా మృతిచెందిన బాలుడి తండ్రి సారంగపాణి ఫిర్యాదు మేరకు ట్రాక్టర్ నడుపుతున్న ఊకె ప్రణీత్‌పై కేసు నమోదు చేసి బాలుడి మృతదేహానికి పోస్టుమార్టం నిర్వహించి కుటుంబ సభ్యులకు అప్పగించినట్లు ఎస్ఐ దిలీప్ తెలిపారు.

## మృతుల కుటుంబాలను పరామర్శించిన దొంతి



నర్సంపేట, ఏప్రిల్ 10, ప్రభాతవార్త

మృతుల కుటుంబాలను మాజీ శాసన సభ్యులు దొంతి మాధవరెడ్డి పరామర్శించారు. చక్రం తండాకు చెందిన కీ.శే. అజ్మీర అఖిల్ మరియు కీ.శే. అజ్మీర వీరన్న ఇటీవల మరణించగా వారి చిత్రపటానికి దొంతి మాధవరెడ్డి పూలమాల వేసి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పాల్వాయి శ్రీనివాస్, నర్సంపేట మండల పార్టీ అధ్యక్షుడు బానోతు లక్ష్మణ్ నాయక్, మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు పురుషోత్తం, సురేష్, గ్రామ పార్టీ అధ్యక్షుడు కాలిపాక రాజు, ప్రధాన కార్యదర్శి రాము, నాయకులు మల్లారెడ్డి, వాగ్య, మోహన్, శ్రీనివాస్ రెడ్డి, నవీన్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## మందపల్లి పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవం

దుగ్గొండి, ఏప్రిల్ 10, ప్రభాతవార్త



మండలంలోని మందపల్లి పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవం సోమవారం ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరించి తోటి విద్యార్థులకు పాఠాలు బోధించి పలువురిని ఆకట్టుకున్నారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు కర్నకంటి రాంమూర్తి మాట్లాడుతూ సమాజంలో ఉపాధ్యాయ వృత్తి చాలా గొప్పదన్నారు. విద్యార్థులకు మంచి మార్గాలను చూపిస్తారన్నారు. విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరించి తోటి విద్యార్థులకు పాఠాలను బోధించడం చాలా గొప్పదన్నారు. పాఠశాల హెడ్‌మాస్టర్‌గా బాగాయితి సుస్మిత, ఎంఇవోగ మాతంగి అక్షిత, శిరీష, ఐశ్వర్య, పాఠశాల చైర్మన్‌గా వేల్పుల రిషిత్, మార్త ఆకాష్, రేవూరి పూజిత, కనుకుల కిరణ్మయి, బాగాయితి వినతి, వైష్ణవి, ఉపాధ్యాయులుగా వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో అప్పాల నిర్మిళ, యూసుఫ్ తదితరులు పాల్గొన్నారు.




## రాజారావు సేవలు వెలకట్టలేనివి

**-ప్రభుత్వ విద్యార్థుల అండగా ఉపాధ్యాయుడు రాజారావు**

**-విద్యార్థులకు దుప్పట్లు అందజేసిన రాజారావు**

**-హర్షం వ్యక్తం చేస్తున్న ఉపాధ్యాయ బృందం**

*కాటారం, ఏప్రిల్ 10, ప్రభాతవార్త*



కాటారం మండలంలోని జాదరావుపేట ప్రాథమికి పాఠశాలలో హిందీ ఉపాధ్యాయుడిగా విధులు నిర్వర్తిస్తున్న ఎన్‌విఎస్ రాజారావు సోమవారం పాఠశాల విద్యార్థిని, విద్యార్థులకు సుమారు రూ.10వేల విలువ చేసే దుప్పట్లను పాఠశాల ప్రధానోపాధ్యాయులు సురేష్ చేతుల మీదుగా పంపిణీ చేశారు. గతంలో కూడా రాజారావు ఉపాధ్యాయుడు పూర్వ విద్యార్థుల ద్వారా పాఠశాల విద్యార్థులకు క్రీడా సామాగ్రిని పంపిణీ చేపించడం జరిగిందని తెలిపారు. అంతేగాకుండా విద్యార్థులనవ రెండుసార్లు ప్రత్యేక భోజనాన్ని ఏర్పాటు చేయించడంతో పాటు పాఠశాల అభివృద్ధి కొరకు రూ.10వేల విరాళాన్ని అందించి తన సేవా గుణాన్ని చాటుకున్నట్లు తెలియజేశారు. ఇలాంటి సేవా గుణాన్ని కలిగిన సహచర ఉపాధ్యాయుడి యొక్క వ్యక్తిత్వాన్ని ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు ప్రతాప్, రాంప్రసాద్, సుమన్, సౌజన్య, విద్యార్థులు, గ్రామస్థులు కొనియాడారు.

## వృద్ధాశ్రమానికి ప్రభుత్వ విద్యార్థుల చేయూత

**-సహాయార్థంగా రూ.3,854 అందజేత**

**-విద్యార్థులను అభినందించిన ఉపాధ్యాయ బృందం**

*కాటారం, ఏప్రిల్ 10, ప్రభాతవార్త*



మండలంలోని జాదరావుపేట ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థులు 'శ్రీ సాయి అనాథ వృద్ధాశ్రమ వేల్ఫేర్ సొసైటీ' వారికి విద్యార్థుల సహాయార్థం(అనాథ వృద్ధులకు) మొత్తంగా రూ.3,854లను సమీకరించినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సురేష్ సోమవారం తెలిపారు. ఇట్టి మొత్తాన్ని విరాళంగా అనాథ వృద్ధాశ్రమానికి అందించినట్లు తెలిపారు. విద్యార్థుల యొక్క సేవా గుణాన్ని శ్రీ సాయి అనాథ ఆశ్రమ(వృద్ధ) వేల్ఫేర్ సొసైటీ వారు కొనియడారు. కాగా విద్యార్థులు సేవాభావం పట్ల ఉపాధ్యాయులు అభినందిస్తూ గోల్డ్‌మెడల్ బహుకరిస్తూ ప్రోత్సహించారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు ప్రతాప్, రాజారావు, రాంప్రసాద్, సుమన్, సౌజన్య పాల్గొన్నారు.

## వడ్డెర సంఘం జిల్లా లేబర్ అధ్యక్షునిగా శ్యామ్

*మల్హర్‌రావు, ఏప్రిల్ 10, ప్రభాతవార్త*

తెలంగాణ వడ్డెర సంఘం జయశంకర్ భూపాలపల్లి జిల్లా లేబర్ అధ్యక్షునిగా మండలకేంద్రమైన తాడిచర్ల గ్రామానికి చెందిన తమ్మిశెట్టి శ్యామ్ నియామకం అయ్యారు. ఈమేరకు సోమవారం రాష్ట్ర వడ్డెర సంఘం, అండ్ చారిటబుల్ ట్రస్ట్ ఛైర్మన్ శివరాత్రి ఐలుమల్లు నియామక పత్రం అందజేసినట్లు శ్యామ్ తెలిపారు. ఈసందర్భంగా శ్యామ్ మాట్లాడుతూ..వడ్డెర్ల అభివృద్ధితో పాటు ఐక్యత, వడ్డెర సమస్యలు పరిష్కరించేందుకు తాను నిరంతరం శాయశక్తుల కృషి చేస్తానని తెలిపారు.

## ప్రజా సేవలో పరితపిస్తున్న పుట్ట మధు

**-గుండ్రాత్‌పల్లి మాట**

**ముచ్చటలో భూపెల్లి రాజు**

*కాటారం, ఏప్రిల్ 10, ప్రభాతవార్త*



నిత్యం ప్రజా సేవలో పరితపిస్తున్న బిఆర్‌ఎస్ మంథని నియోజకవర్గ ఇంచార్జ్, పెద్దపల్లి జడ్పీ ఛైర్మన్ పట్టు మధు అని బిఆర్‌ఎస్ నియోజకవర్గ యూత్ అధ్యక్షుడు భూపెల్లి రాజు అన్నారు. మాట ముచ్చట కార్యక్రమంలో భాగంగా మండలంలోని గుండ్రాత్‌పల్లిలో ప్రజలతో కలిసి అభివృద్ధి కార్యక్రమాలు, గ్రామంలో ఉన్న సమస్యలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రజలకు సేవ చేయడం పుట్ట మధు అదృష్టంగా భావిస్తారని బిఆర్‌ఎస్ మహిళా విభాగం మండల అధ్యక్షురాలు ఎలుబాక సుజాత అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు అవగాహన కల్పించారు. రానున్న ఎనికల్లో బిఆర్‌ఎస్ పార్టీ నుండి పుట్ట మధును ఎమ్మెల్యేగా గెలిపించుకుంటే మరింత అభివృద్ధి జరుగుతుందని తెలియజేశారు. ఈకార్యక్రమంలో ఇంచార్జ్ సర్పంచ్ నగునూరి రాజబాబు, గోనె ముకుందం, దుర్గం తిరుపతి, గోమాస సమ్మయ్య, దుర్గం చిన్న సమ్మయ్య, ఆకుదారి భాస్కర్, దుర్గం రాజేష్, బిఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## విద్యాసదస్సును విజయవంతం చేయాలి

*మహముత్తారం, ఏప్రిల్ 10, ప్రభాతవార్త*

జిల్లాకేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళశాలలో విద్యా పరిరక్షణ కమిటీ జిల్లా శాఖ ఆధ్వర్యంలో జరిగే విద్యాసదస్సును విజయవంతం చేయాలని ఉపాధ్యాయులకు, విద్యార్థులకు విజ్ఞప్తి చేస్తున్నట్లు డిటిఎఫ్ మహముత్తారం మండల శాఖ అధ్యక్ష, కార్యదర్శులు యండి మోయిన్, విజయ్ సోమవారం ప్రకటనలో పేర్కొన్నారు. నాటి నుండి నేటి వరకు విద్యారంగం రోజురోజుకు వ్యాపారీకరణ చెందుతూ పెట్టుబడిదారుల కబంధ హస్తాల్లోకి వెళ్లిపోయిందని, దానిని కాపాడుకోవాల్సిన బాధ్యత అందిరిపై ఉందని పేర్కొన్నారు. విద్యా మొత్తం ప్రభుత్వం ఆధీనంలోనే ఉండాలని, లేనట్లయితే బలహీన వర్గాలకు అందని మిద్దే అవుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. రేపు మధ్యాహ్నం నుండి జరిగే విద్యాసదస్సును విజయవంతం చేయాలని వారు కోరారు.

## మృతుని కుటుంబానికి ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు పరామర్శ

*మల్హర్‌రావు, ఏప్రిల్ 10, ప్రభాతవార్త*



మండలకేంద్రమైన తాడిచర్ల గ్రామానికి చెందిన సీనీయర్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్త బొబ్బిలి నాగభూషణం గౌడ్ సోమవారం తీవ్ర అనారోగ్యానికి గురై మృతి చెందగా విషయం తెలుసుకున్న ఏఐసిసి కార్యదర్శి, మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబు మృతుని పార్థీవ దేహనికి నివాళులర్పించి మృతుని కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. అధైర్యపడొద్దని అండగా ఉంటామని భరోసా కల్పించారు. వారి వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

## ఆటో బోల్తా..

**-నలుగురు విద్యార్థులకు తీవ్ర గాయాలు**

**-మరికొంత మందికి స్వల్ప గాయాలు**

**-పరీక్ష రాసి వస్తుండగ మార్గమధ్యలో ఘటన**

*మల్హర్‌రావు, ఏప్రిల్ 10, ప్రభాతవార్త*



పదవ తరగతి వార్షిక పరీక్షలు జరుగుతున్న నేపథ్యంలో సోమవారం మల్లారం, చిన్నతూండ్ల గ్రామాలకు చెందిన పదిమంది విద్యార్థులు తాడిచర్ల జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాలలో పరీక్ష రాసి ఆటోలో ఇంటికి వెళుతున్న క్రమంలో తాడిచర్ల ఎర్రగుంట సమీపంలో ఆటో అదుపు తప్పి బోల్తా కొట్టిందని స్థానికులు తెలిపారు. ఆటోలో మొత్తం ఐదుగురు బాలురు, ఐదుగురు బాలికలు ఉన్నట్లు తెలిసింది. ఈప్రమాదంలో తెల్లం స్వరూప, ముక్కెనవేని హరిత, పులిగంటి ప్రణీత్, మేకల హరీష్‌లకు తీవ్ర గాయాలు కాగా మిగతా వారికి స్వల్ప గాయాలు అయినట్లుగా తెలిపారు. తీవ్రంగా గాయపడిన నలుగురు విద్యార్థులను తాడిచర్ల ప్రభుత్వాసుపత్రిలో ప్రథమ చికిత్స అందించి మెరుగైన వైద్యం కోసం భూపాలపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఆటో నడిపే యువకునికి ఎలాంటి లైసెన్స్ లేకుండా అనుభవరాహిత్యంతో అతివేగంగా అజాగ్రత్తగా నడపడం ద్వారానే ప్రమాదం చోటుచేసుకున్నట్లుగా పలువురు ఆరోపిస్తున్నారు.

## ఒక యూనిట్‌కు 85రదఖాస్తులు..

**-మైనార్టీ వేల్ఫేర్ స్క్రీనింగ్ టెస్ట్‌కు నేడు ఇంటర్వ్యూలు**

**-నివ్వెర పోతున్న నిరుద్యోగులు**

**-అధికారుల తీరుపై మండిపాటు**

*చిట్యాల, ఏప్రిల్ 10, ప్రభాతవార్త*

మైనార్టీ కార్పోరేషన్ ద్వారా రుణాల కోసం దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు మంగళవారం మండల పరిషత్ కార్యాలయంలో ఇంటర్వ్యూలు నిర్వహించడం జరుగుతుందని ఎంపిడిఓ రామయ్య తెలిపారు. అయితే యూనిట్ల కేటాయింపులో తీవ్ర అన్యాయం జరిగిందని, దరఖాస్తుదారులు మండిపడుతున్నారు. ఒక్క యూనిట్ కోసం 85దరఖాస్తులు వచ్చిటన్లు అధికారులు తెలిపారు. దశాబ్దాలుగా మైనార్టీ వేల్ఫేర్ ద్వారా రుణాల కోసం ఎలాంటి నోటిఫికేషన్‌లు జారీ చేయలేదని, దరఖాస్తుదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గత రెండు నెలల క్రితం మైనార్టీ కార్పోరేషన్ ద్వారా రుణాల కోసం దరఖాస్తులు చేసుకోవాలని ప్రకటన చేశారని తెలిపారు. మండలం నుండి ఉపాధి కోసం 85మంది ఆన్‌లైన్‌లో దరఖాస్తులు సమర్పించినట్లు చెప్పారు. ఒక్క యూనిట్ కోసం ప్రకటన చేసి నిరుద్యోగులను మోసం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. వ్యయా ప్రయాసాలకు ఓర్చి, ధృవీకరణ పత్రాలు తయారు చేసి ఉపాధి రుణాల దరఖాస్తు కోసం అనేక తిప్పలు పడ్డామని చెప్పారు. తీరా అధికారులు స్క్రీనింగ్ టెస్ట్ ప్రకటనలో మండలానికి ఒక్క యూనిట్ ఉందని చావుకబురు చల్లగా విన్నవించారని ఎద్దేవా చేస్తున్నారు. మైనార్టీల సంక్షేమాన్ని అధికారులు విస్మరించారని ఆరోపణలు గుప్పిస్తున్నారు. ప్రభుత్వం, జిల్లా అధికారులు స్పందించి మైనార్టీ వేల్ఫేర్ ద్వారా యూనిట్లను పెంచి నిరుద్యోగులకు ఉపాధి రుణాలను మంజూరు చేసి ఆదుకోవాలని దరఖాస్తుదారులు వేడుకుంటున్నారు.

## ఔదార్యాన్ని చాటుకున్న గ్రామస్థులు, పెరుక కులస్థులు

*రేగొండ, ఏప్రిల్ 10, ప్రభాతవార్త*

ఇటీవల రేగొండ మండలంలోని నిజాంపల్లి గ్రామంలో అనారోగ్యంతో మృతి చెందిన నిరుపేద కుటుంబానికి చెందిన వంగల చంద్రమౌళి మరణించాడు. వారి కుఉటంబానికి పెరుక కులస్థులు, గ్రామస్థులు ఔదార్యాన్ని చాటుకుని రూ.30వేల ఆర్థిక సహకారాన్ని అందించినట్లు పెరుక కుల సంఘ అధ్యక్షుడు మైదం రవి, గ్రామస్థులు తెలిపారు. మృతి చెందిన చంద్రమౌళి గత 50సంవత్సరాల నుండి పురోహితుడుగా పని చేస్తూ గ్రామస్థులందరి మనసులో మంచితనాన్ని చాటుకున్నట్లు తెలిపారు. నిరుపేద కుటుంబాన్ని ప్రతి ఒక్కరూ చేయి చేయి కలిపి ఆర్థిక సహకారం అందించినట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో గ్రామస్థులు, పెరుక కుల సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# ఎస్ఎస్సీ పేపర్ కేసులో డిసిపి కార్యాలయంలో పోలీసులకి స్టేట్మెంట్ ఇచ్చిన ఈటల

ప్రభాతవార్త ప్రతినిధి-హన్మకొండ:

ఎస్ఎస్సీ పేపర్ కేసులో డిసిపి కార్యాలయంలో పోలీసులకి స్టేట్మెంట్ని ఈటల రాజేందర్ ఇచ్చారు.తన ఫోన్ పోలీసులకు ఇచ్చి వారికి కావాల్సిన సమాచారం ఇచ్చారు.పోలీసుల నోటీసులో పేర్కొన్న ఫోన్ నంబర్ నుండి ఎలాంటి వాట్స్ ఆప్ మెసేజ్ రాలేదు.వేరే నంబర్ నుండి వచ్చిన మెసేజ్ కూడా ఓపెన్ చేసి చూడలేదు పోలీసులకి వివరణ.నిర్ధారించుకున్న పోలీసులు.బయటికి వచ్చిన తరువాత బిజెపి జాతీయ కార్యవర్గ సభ్యులు,హుజురాబాద్ ఎమ్మెల్యే ఈటల రాజేందర్ మీడియాతో మాట్లాడుతూ నాకు ఎలాంటి వాట్స్ ఆప్ కాల్ రాలేదు.వచ్చిన మెసేజ్ ఓపెన్ చేసి చూడలేదు అన్నారు.20 ఏళ్లుగా ప్రజా జీవితంలో ఉన్నామన్నరు.పరీక్షల సమయంలో ఒక ప్రధాన మంత్రి నేరుగా విద్యార్థులతో ఇంటరాక్ట్ అయి దైర్యం చెస్తున్న వారు ఉన్నారు.అంటే ఆయన ఒక్క నరేంద్ర మోడీ మాత్రమే అని అన్నారు.అలాంటి పార్టీలో నేను ఉన్నా.మా పార్టీ పిల్లల భవిష్య త్తు కోరే పార్టీ అని అన్నారు.9.30కి పరీక్ష మొదలు అయితే 11 గంటల తరువాత పేపర్ బయటికి వస్తే దానిని పేపర్ లీక్ ఎలా అంటారు? కేసీఆర్ ప్రగతి భవన్లో కూర్చొని ఎలా అయిన మమ్ముల్ని ఇరికించాలని కుట్ర పూరితంగా మా మీద కేసులు పెట్టించారు.టీఎస్పీఎస్సీ ఆరు పరీక్ష పేపర్స్ లీక్ అయ్యాయి.నెగటివ్ చర్చ జరుగుతుంది అని దానిని డైవర్ట్ చెయ్యడానికి ఈ కేసులు అని అన్నారు.చంద్రశేఖర్ కోట్ల రూపాయాల డబ్బులు తెచ్చి రేంజ్ రోవర్ కారులో ఇచ్చానని చెప్తుంటే ఆ చర్చ జరగవద్దు అని పక్కదోవ పట్టిస్తున్నారని అన్నారు.లిక్కర్ కేసి చర్చ జరగవద్దు అని ఈ డైవర్ట్.రాజ్ దీప్ సర్దేశయ్ చెప్తున్నారు.కేసీఆర్ దేశమంతా ఎన్నికల కోసం ఖర్చు పెడతా అని ఆ అంశం మీద చర్చ జరగవద్దు అని ఈ కేసులు పెడుతున్నారు.తెలంగాణలో డైట్ చర్జీలు ఇవ్వరు,పెన్షన్ సకాలంలో ఇవ్వరు,కాంట్రాక్టర్స్ డబ్బులు రావు కానీ దేశమంతా ఎన్నికల ఖర్చు పెడతారట అని అన్నారు.ఈ అంశాలన్నింటినీ పక్కదోవపట్టించే ప్రయత్నమే కేసులు,కేసీఆర్ ఓడగొట్టెంత వరకు,ప్రజల ఆకాంక్షలు నెరవేర్చేవరకు ప్రజలకు అండగా ఉంటానిని అన్నారు.ఇది ఒక అక్రమ కేసు,టీఎస్పీఎస్సీ పేపర్ లీకు నుండి డైవర్ట్ చేయడానికే ఎస్ఎస్సీ కేసు అని ఆయన అన్నారు.






## నూతనంగా ఏర్పాటు చేయనున్న బైపాస్ రైల్వేలైన్ మార్గంపై పునరాలోచించాలి

ప్రభాతవార్త ప్రతినిధి-హన్మకొండ:



హనుమకొండ జిల్లా పరిధిలోని నష్కల్ నుండి ఎల్లపూర్ వరకు నూతనంగా ఏర్పాటు చేయనున్న బైపాస్ రైల్వేలైన్ మార్గంపై పునరాలోచించాలని ఇది వరకే జాతీయ రహదారి, దేవాదుల పైప్‌లైన్, రైల్వేలైన్ ఎక్స్టెన్షన్ లలో భూములను కోల్పోయామని,ఉన్న కాసింత భూములు కూడా ప్రతిపాదిత బైపాస్ రైల్వేలో పోతున్నాయి అని తెలియజేస్తూ బిజెపి 65వ డివిజన్ అధ్యక్షులు రమేష్ ఆధ్వర్యంలో దేవన్నపేట గ్రామ ప్రజలు బిజెపి హనుమకొండ జిల్లా అధ్యక్షురాలు శ్రీమతి రావు పద్మకి వినతిపత్రం అందజేశారు.సోమవారం తన నివాసంలో గ్రామ ప్రజలు కలిసి సమస్యను విచారించారు.దీంతో స్పందించిన రావు పద్మ ఈ యొక్క సమస్యను వెంటనే బిజెపి రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ కుమార్ దృష్టికి మరియు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి దృష్టికి తీసుకొని వెళ్ళి సమస్య పరిష్కారం కొరకు కృషి చేస్తానని వారికి హామీ ఇచ్చారు.

## పింగిళి ప్రభుత్వ కళాశాల డిగ్రీ సెమిస్టర్ ఫలితాల విడుదల

ఎడ్యుకేషన్ కేయూ, ఏప్రిల్ 10 ప్రభాతవార్త :



స్థానిక వడ్డేపల్లిలోగల పింగిలి ప్రభుత్వ మహిళా కళాశాల అటానమస్ నందు డిగ్రీ మొదటిసంవత్సరం మొదటి సెమిస్టర్ ఫలితాలను విడుదల చేసినట్లు కళాశాల ప్రిన్సిపాల్ లెఫ్టినెంట్ ప్రొ.చంద్రమౌళి ఒక ప్రకటనలో సోమవారం తెలిపారు. కళాశాలలో బీఏ, బీకాం, బీఎస్సీ మొదటి సెమిస్టర్ పరీక్షలు ఫిబ్రవరి 20నుంచి 28వరకు నిర్వహించబడ్డాయి. ఈ పరీక్షా ఫలితాలను సోమవారం కళాశాల ప్రిన్సిపాల్ కార్యాలయంలో ప్రిన్సిపల్ ఆచార్య చంద్రమౌళి అధ్యక్షతన ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కేయూ పరీక్షలనియంత్రణ అధికారి ఆచార్య పి.మల్లారెడ్డి, ప్రిన్సిపల్ ఐలయ్య విడుదల చేశారు. ఈసందర్భంగా ప్రిన్సిపల్ మాట్లాడుతూ ఈ పరీక్షలకు మొత్తం 514మంది దరఖాస్తు చేసుకోగా 463మంది పరీక్ష రాయగా 276మంది 59.61శాతం ఉత్తీర్ణత సాధించినట్లు తెలిపారు. బీఏ,బీకాం, బీఎస్సీ విభాగాల వారిగా వివరాలు ఇలా ఉన్నాయి. బీఏ విభాగం మొత్తం 44మంది పరీక్షరాయగా 27మంది ఉత్తీర్ణత (61.36శాతం) సాధించగా, బీకాంలో 138మంది పరీక్షరాయగా 82మంది (59.42శాతం)తో ఉత్తీర్ణత సాదించారు. అలాగే బీఎస్సీలో 281మంది పరీక్షరాయగా 167మంది(59.43శాతం) ఉత్తీర్ణత సాధించినట్లు ప్రిన్సిపల్ తెలిపారు. ఈసందర్భంగా యూనివర్శిటీ కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్ ప్రొ.మల్లారెడ్డి కళాశాల రిజల్ట్స్ను క్యూఆర్ కోడ్ విధానంలో విడుదల చేస్తూ కళ్శాశాలలో అమ్మాయిలే చదవడం ద్మారా మంచి ఫలితాలు వచ్చాయన్నారు. ప్రభుత్వ పింగిలి మహిళా కళాశాల అటానమస్ కళాశాలలో అనుభవజ్ఞులైన మంచి అర్హత కలిగిన అధ్యాపకులు ఉన్నందున విద్యార్థులు ఎక్కువమంది జాయిన్ అయ్యి తమ ఉన్నత విద్యను పూర్తిచేసుకోవాల్సిందిగా కోరారు. కార్యక్రమంలో కేయూ పరీక్షల విభాగం అధికారి ఆచార్య మల్లారెడ్డి, కళాశాల పరీక్షల విభాగం అధికారి డా.రామకృష్ణారెడ్డి, అడిషనల్ కంట్రోలర్స్ డా.రేణుక, శిరీష, వైస్‌ప్రిన్సిపల్ డా.సుహాసిని, అకాడమిక్ కోఆర్డినేటర్ డా.పార్వతి, డా.రాజేశ్వరి, డా.గంప రజిత, డా.మాధవి,డా.భాస్కర్ పాల్గొన్నారు.

## ఉపాధిహామీ పథకం ఆర్థిక అవసరాలకు ఉపయోగపడుతుంది

**- ఎంపీపీ కళావతి**

సంగెం, ఏప్రిల్ 10 ప్రభాతవార్త :



మహాత్మాగాంధీ జాతీయ ఉపాధిహామీ పథకం ఆర్థిక అవసరాలకు ఉపయోగపడుతుందని సంగెం మండల ఎంపీపీ కందకట్ల కళావతి అన్నారు. సంగెం మండలపరిధిలో సోమవారం రోజున జాతీయ ఉపాధిహామీ పనులను ఎంపీపీ కళావతి ప్రారంభించారు. అనంతరం రైతు కూలీలతో మాట్లాడుతూ జాతీయ ఉపాధిపథకం కూలీలకు వారి కుటుంబ ఆర్థిక అవసరాలకు ఎంతో ఉపయోగపడుతుందని, దీనిని ప్రతీ ఒక్క కూలీ సద్వినియోగం చేసుకోవాలని, దీంతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కల్పించే ఇతర స్కీములకు అర్హులుగా ఉపయోగపడుతారని ఆమె తెలిపారు. ఎండ తీవ్రతను అనుసరించి కూలీలకు తగిన సౌకర్యాలు కల్పించాలన్నారు. స్థానిక సర్పంచ్ కావటి వెంకటయ్య, ఉపసర్పంచ్ దూడయ్య, పంచాయతీ కార్యదర్శి వాజీత్, ఫీల్డ్ అసిస్టెంట్ రవి, వార్డు సభ్యులు తదితరగ్రామ నాయకులు పాల్గొన్నారు.

## భక్తి భావాన్ని పెంపొందించుకోవాలి

రాయపర్తి, ఏప్రిల్ 10, ప్రభాతవార్త

ప్రతి ఒక్కరు భక్తి భావాన్ని పెంపొందించుకోవాలని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు సతీమణి ఎర్రబెల్లి చారిటబుల్ ట్రస్ట్ చైర్ పర్సన్ ఎర్రబెల్లి ఉషాదయకార్‌రావు అన్నారు. సోమవారం మండలంలోని తిర్మలాయిపల్లి గ్రామంలో ఇటీవల నూతనంగా నిర్మించిన లక్ష్మినరసింహస్వామి దేవస్థానంలో మండలాభిషేకం(తిరుగు పండుగ) పూజ కార్యక్రమంలో పాల్గొని స్వామి వారికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి జినుగు అనిమిరెడ్డి, జడ్పిటిసి రంగుకుమార్‌గౌడ్, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు నరసింహానాయక్, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మదు, సర్పంచ్‌లు గలవెల్లి అనంతప్రసాద్, కుక్కల భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## 49వ డివిజన్‌లో హాత్‌సే హాత్ జోడో యాత్ర

ప్రభాతవార్త ప్రతినిధి-హన్మకొండ:



హన్మకొండ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు నాయిని రాజేందర్ రెడ్డి హాత్ సే హాత్ జోడో యాత్ర సోమవారం వరంగల్ పశ్చిమ నియోజకవర్గం 49వ డివిజన్‌లో ఫారెస్ట్ ఆఫీస్ ఎక్స్ రోడ్ నుండి ప్రారంభమై రెవిన్యూ కాలనీ,శ్రీనివాస్ సెలూన్, ప్రగతినగర్ రోడ్ నెంబర్-1, ప్రగతినగర్ రోడ్ నెంబర్-2, నాగేంద్ర నగర్, ప్రకాష్ రెడ్డి పేట, జీసస్ విగ్రహాం మీదుగా సాగి జులైవాడ వద్ద ముగుస్తుంది.సోమవారం మధ్యాహ్నం 3 గంటలకు హన్మకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో టిఎస్‌పిఎస్‌సి గ్రూప్-1 ప్రశ్నా పత్రాల లీనేజీ ఘటనపై అఖిలపక్ష పార్టీల ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు.ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో టిజెఎస్ రాష్ట్ర అధ్యక్షులు ప్రొఫేసర్ ఎం.కోదండరాం మరియు రాష్ట్ర నేతలు పాల్గొంటారు.

## బిజెపి నిరుద్యోగ మార్చ్‌ను జయప్రదం చేయండి

ప్రభాతవార్తప్రతినిధి- హన్మకొండ:

మిలియన్ మార్చ్ స్ఫూర్తితో టీఎస్పీఎస్సీ పేపర్ లీకేజిపై ఈ నెల 15వ తేదిన హనుమకొండ జిల్లాలో బిజెపి ఆధ్వర్యంలో నిరుద్యోగ మార్చ్ నిర్వహించనున్నట్లు ఈ యొక్క మార్చ్‌లో భారీ ఎత్తున ఎత్తున నిరుద్యోగులు పాల్గొని విజయవంతం చేయాలని మార్చ్ నిర్వాహణ కమిటీ చైర్మన్ ఎస్వీఎస్ఎస్ ప్రభాకర్ అన్నారు. సోమవారం హనుమకొండ హంటర్ రోడ్డులోని వేద బంక్వేట్ హాట్‌లో ఉమ్మడి వరంగల్‌జిల్లా అధ్యక్షులు, ఇంచార్జిలు, ఆఫీస్ బేరర్స్‌తో సన్నాహక సమావేశం నిర్వహించారు. రాష్ట్ర ఉపాధ్యక్షులు కాసం వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగిన ఈ యొక్క సమావేశానికి ముఖ్య అతిథిగా బిజెపి జాతీయ కార్యవర్గ సభ్యులు హుజురాబాద్ ఎమ్మెల్యే ఈటెల రాజేందర్, హాజరై నాయకులు, కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడారు. బిజెపి కార్యక్రమంలో హనుమకొండ అధ్యక్షురాలు రావుపద్మ, డా. విజయ్‌రామారావు, మాజీ ఎమ్మెల్యే మార్తినేని ధర్మరావు, కొండేటి శ్రీధర్, రేవూరి ప్రకాష్‌రెడ్డి, ఒంటేరు జైపాల్, మొలుగూరి బిక్షపతి, వన్నాల శ్రీరాములు తదితరులుపాల్గొన్నారు.

# మంగళవారిపేటలో పోస్టుకార్డు ఉద్యమం



**ఖానాపురం, ఏప్రిల్ 10, ప్రభాతవార్త**

మండలంలోని మంగళవారిపేట గ్రామంలో జాతీయ గ్రామీణ ఉపాధిహామి పథకాన్ని వ్యవసాయానికి అనుసంధానం చేయాలని వ్యవసాయ కూలీలు, రైతులు, ప్రజలు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పోస్టు కార్డు ద్వారా కేంద్రానికి లేఖలు పంపిణి వారు నిరసన చేపాట్టారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు వెంకటలక్ష్మినర్సయ్య, మండల రైతు కమిటి కన్వీనర్ కుంచారపు వెంకటరెడ్డి, గ్రామ సర్పంచ్ లావుడ్య రమేష్ ఉపసర్పంచ్ దబ్బెట ఉపేందర్, కొర్తమటతండా సర్పంచ్ సుమన్, వేపచెట్టుతండా సర్పంచ్ భూక్య పద్మ వెంకన్న, మాజీ జడ్పిటిసి గుగులోతు బాలునాయక్, మంగళవారిపేట ఫీల్డ్ అసిస్టెంట్ పులిగిల్ల శ్రీశైలం, ఎస్కే. ఫరదీద్, కలకోటి స్వామి, మచ్చ ముత్తయ్య, జలగం బాబు, మాలోతు లింగనాయక్ తదితరులు పాల్గొన్నారు.

### నెక్కొండలో....

కేంద్ర ప్రభుత్వం జాతీయ ఉపాధిహామి పథకాన్ని వెంటనే వ్యవసాయానికి అనుసంధానం చేయాలని వ్యవసాయ, కూలీలు, రైతులు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ

గ్రామీణ అభిశృద్ధి శాఖ మంత్రి, కేంద్ర ప్రభుత్వం ఉపాధిహామి పథకాన్ని నిర్వీర్యం చేయడానికి రూ.30వేల కోట్లు నిధులు తగ్గించడంలో ఉపాధి కూలీ పని దినాలు తగ్గాయి. వ్యవసాయ కూలీకి రోజుకు 257 ఇవ్వాలని చట్టం ఉన్నప్పటికీ ఏ ఒక్క కూలీకి 100లకు మించడం లేదు పని ప్రదేశాల్లో కనీస మౌళిక సదుపాయాలైన (టెంట్, మంచినీరు, గడ్డపారలు, పారలు, తట్టలు) అందించడం లేదు కనీసం వేతన చట్టం ప్రకారం 8గంటల పని చేసిన కూలీకి 480 ఇవ్వాలని ఉన్నప్పటికీ ఉపాధి హామి కూలీలకు మాత్రం కనీసం కూలీ అందించడంలేదన్నారు.

### దుగ్గొండిలో....

కేంద్ర ప్రభుత్వం జాతీయ గ్రామీణ ఉపాధిహామి పథకాన్ని వ్యవసాయానికి అనుసంధానం చేయాలని జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ ఆకుల శ్రీనివాస్, ఎంపిపి కాట్ల కోమల భద్రయ్య అన్నారు. మండలంలోని ముద్దునూరు మైసంపల్లి గ్రామంలో సోమవారం ఉత్తర యుద్ధం కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం పోస్టు కార్డులను పోస్టులో వేసి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధిహామి పథకానికి ఇటీవల బడ్జెట్లో 50 శాతం మాత్రమే నిధులను కేటాయిచండంతో పాటు పనిదినాలు తగ్గించడం సరికాదన్నారు. సాంకేతిక పద్ధతిని జోడించి అవసరమైన కొర్రీలతో ప్రజలను ఇబ్బంది పెట్టే విధంగా కొత్త పద్దతులను ప్రవేశపెట్టే విధంగా కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలను ప్రజలంతా వ్యతిరేకించారన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు సుకినె రాజేశ్వర్‌రావు, సర్పంచ్‌లు, రేవూరి సురేందర్‌రెడ్డి, గంగారపు వనమాల, ఎంపిటిసి కొంగర అరుణ, రవి, ఉపసర్పంచ్ ఇటుకాల నగేష్, గుండెకారి రంగారావు, నాగరాజు, అజయ్, విజేందర్ తదితరులు పాల్గొన్నారు.

### నల్లబెల్లిలో....

కేంద్ర ప్రభుత్వం జాతీయ ఉపాధిహామి పథకంపై నిర్లక్ష్య వైఖరి వ్యవహరిస్తున్న తీరును ఉత్తర యుద్ధం ద్వారా మండలంలో ప్రతిఘటించారు. సోమవారం మండలంలోని రుద్రగూడెం, మామిండ్ల వీరయ్యపల్లి, కన్నారావుపేట, కొండాపురం, గ్రామాల్లో ఉపాధిహామి పథకంపై కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ మండ కన్వీనర్ ఊడ్గుల ప్రవీణ్‌గౌడ్, వైస్ ఎంపిపి గందె శ్రీలత శ్రీనివాస్‌గుప్తా, మాజీ ఎంపిపి కక్కెర్ల శ్రీనివాస్‌గౌడ్, క్లస్టర్ బాద్యులు తదితరులు పాల్గొన్నారు.




## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే



**చెన్నారావుపేట, ఏప్రిల్ 10, ప్రభాతవార్త**

మండలంలోని సూర్యపేటతండా గ్రామంలో మృతుని కుటుంబాన్ని నర్సంపేట మాజీ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి సోమవారం పరామర్శించారు. గ్రామానికి చెందిన మూడవ వార్డు సభ్యుడు కాంగ్రెస్ కార్యకర్త దారావత్ మైబు ఆదివారం ప్రమాధవశాత్తు వ్యవసాయ బావిలో పడి మృతిచెందిన విషయం తెలిసిందే. ఈ మేరకు మాజీ ఎమ్మెల్యే తండాకు చేరుకొని మైబు మృతి పట్ల విచారం వ్యక్తం చేసి కుటుంబ సభ్యులను పరామర్శించారు. పరామర్శించిన వారిలో మార్కెట్ కమిటి మాజీ చైర్మన్ పాలాయి శ్రీనివాస్, మండల పార్టీ అధ్యక్షుడు గోపాల్‌నాయక్, జిల్లా కార్యదర్శి వెంకటరెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి యాకయ్యగౌడ్, నర్సంపేట మండల అధ్యక్షులు లక్ష్మణ్, కార్యనిర్వాహఖ అధ్యక్షులు సిద్దెన రమేష్, తప్పెట రమేష్, జల్లి గ్రామ పార్టీ అధ్యక్షుడు బాలునాయక్, ఉపసర్పంచ్ శోభన్ తదితరులు ఉన్నారు.

# సాయుధ వ్యవసాయక విప్లవ పందాయే ఈ దేశ విముక్తికి మార్గం

**నర్సంపేట, ఏప్రిల్ 10, ప్రభాతవార్త**

సాయుధ వ్యవసాయక విప్లవ పందాయే ఈ దేశ విముక్తికి మార్గమని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కే.గోవర్ధన్ అన్నారు.సోమవారం సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో పట్టణంలోని న్యూ డెమోక్రసీ పార్టీ కార్యాలయంలో నాయకులు బేబక్క సంతాప సభ డివిజన్ కార్యదర్శి ఎలకంటి రాజేందర్ అధ్యక్షతన జరిగింది.కామ్రేడ్ బేబక్క వరంగల్ ఖమ్మం జిల్లాలో వ్యవసాయక విప్లవోద్యమ నిర్మాణానికి కృషి చేసిందని ఆయన అన్నారు.గోదావరి పరివాహక ప్రాంతంలో పార్టీ దళాలకు అండగా ఉండి విప్లవ ప్రజా ఉద్యమాన్ని నిర్మించిందని అంటూ రాజ్య నిర్భందానికి వ్యతిరేకంగా పోరాడుతూ అటవీ ప్రాంతంలో ఆదివాసీ గిరిజనులకు,పేద గిరిజనేతరులకు అండగా ఉంటూ పార్టీ నాయకత్వంలో వారికి భూములు పంచిందని ఆయన గుర్తు చేశారు.నాటి ప్రభుత్వాలు అక్రమ కేసులు పెట్టి జైలుకు పంపినా నెలల తరబడి జైల్లో ఉండి అటవీ ప్రాంత విప్లవ ఉద్యమానికి దిక్సూచిగా నిలబడిందని ఆయన పేర్కొన్నారు.ఈ సంతాప సభలో న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు ఆరెల్లి కృష్ణ, బండి కోటేశ్వరరావు, ఐఎఫ్‌టియు జిల్లా ప్రధాన కార్యదర్శి నున్న అప్పారావు, ఏఐకేఎంఎస్ జిల్లా,జిల్లా ప్రధాన కార్యదర్శి మొగిళి ప్రతాపరెడ్డి, నాయకులు గట్టి కృష్ణ, జక్కుల తిరుపతి, ప్రగతిశీల మహిళా సంఘం జిల్లా కార్యదర్శి సిహెచ్ పూలక్కలు ప్రసంగించారు.ఈ కార్యక్రమంలో ఏఐకేఎంఎస్ జిల్లా నాయకులు భోగి సారంగపాణి, పి వైఎల్ జిల్లా నాయకులు రఘు, సాల సుమన్, ఆకుల వెంకటస్వామి, గండ్రాతి హరిబాబు, ఐఎఫ్‌టియు జిల్లా నాయకులు బరిగెల కుమార్ పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలను ప్రశ్నించినందుకే రాహుల్‌గాంధీపై వేటు

**– హాత్‌సే హాత్ జూడో యాత్రలో దొంతి**

**ఖానాపురం, ఏప్రిల్ 10, ప్రభాతవార్త**



దేశ ప్రజల పక్షాన, దేశ ఆర్థిక వనరులను ఒక్కరిద్దరును పారిశ్రామిక వేత్తలకు దోచిపెడుతున్న మోడీనీ పార్లమెంట్ సాక్షిగా ప్రశ్నించినందుకే కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ పార్లమెంట్ సభ్యత్వాన్ని బిజెపి ప్రభుత్వం రద్దు చేసిందని, నరేంద్రమోడి అనాలోచిత విధానాల వల్ల దేశంలో ఆర్థిక విపత్తు వచ్చిందని ఏఐసిసి సభ్యులు దొంతి మాధవరెడ్డి అన్నారు. హాత్ సే హాత్ జోడో యాత్ర నర్సంపేట నియోజకవర్గం ఖానాపురం మండలంలోని పెద్దమ్మగడ్డ, మనుబోతులగడ్డ, బండమీదిమామిడితండాలో సోమవారం మహిళల హారతులు చిన్నారుల కరాచరణాల మధ్య కొనసాగింది. ఈ సందర్భంగా దొంతి మాధవరెడ్డి మాట్లాడుతూ భారతదేశం లౌకిక దేశమని, ఈ దేశంలో మతాల చిచ్చు రేపుతున్న బిజెపి ఆర్థిక వనరులను కొల్లగొడుతూ... ఒక్కరిద్దరు పారిశ్రామిక వేత్తలకు కొమ్ముకాస్తూ, నరేంద్రమోడీ దేశాన్ని ఆర్థిక సంక్షోభంలోకి నెడుతున్న సందర్భంలో దేశాన్ని ఐక్యత చేయడం కోసం కాంగ్రెస్ పార్టీ అధినేత రాహుల్ గాంధీ హాత్ సే హాత్ జోడో యాత్ర కన్యాకుమారి నుండి కాశ్మీర్ వరకు ప్రజల సమస్యలు వింటూ వారిని చైతన్య పరుస్తూ 3600 కిలో మీటర్లు పాదయాత్ర చేస్తే ప్రజలు కాంగ్రెస్ పార్టీకి ఇచ్చిన ఆదరణ చూసిన నరేంద్రమోడి, రాహుల్ అన్యాయంగా పార్లమెంట్ సభ్యత్వం రద్దు రేటు వేసి దుర్మార్గపు పాలన కొనసాగిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు యడ్ల జగన్మోహన్‌రెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పాలాయి శ్రీనివాస్, మండల పార్టీ అధ్యక్షుడు శాఖమూరి హరిబాబు, సర్పంచ్ శాఖమూరి చిరంజీవి హరిబాబు, ఇతర ప్రజాప్రతినిధులతో పాటు మాజీ ప్రజాప్రతినిధులు, మండల కార్యవర్గం మండల, గ్రామ వివిధ అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం అందించిన స్థానిక కౌన్సిలర్



**నర్సంపేట, ఏప్రిల్ 10, ప్రభాతవార్త**

మున్సిపాలిటీ పరిధిలోని 10వ వార్డులో లింగాల అనిల్(33) అకాల మరణం చెందడంతో వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి స్థానిక కౌన్సిలర్ తెలియజేశారు.నాగిశెల్లి పద్మ ప్రసాద్ అనిల్ చిన్న వయసులోనే అకాల మరణం పొందడం చాలా బాధకరమని వారు అన్నారు.అనిల్‌కు ఇద్దరు పిల్లలు భార్య తల్లి తండ్రి ఉన్నారు.వారి ఆర్థిక పరిస్థితిని చూసిన కౌన్సిలర్ 5000 రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో మామిడాల భిక్షపతి, కీసరి వెంకటేశ్వర్లు, వలుస సత్యనారాయణ, నాగిశెట్టి ప్రవీణ్, అరపెల్లి బాబు, పస్తం ఎల్లాస్వామి, పస్తం కృష్ణ, ముస్క రాజేందర్, మారపెల్లి అశోక్, కొలువుల శ్యామ్, కొలువుల హరీష్, కొలువుల వెంకటేశ్వర్లు తదితర వార్డు ప్రజలు పాల్గొన్నారు.

## క్రీడలతోనే మానసిక ఉల్లాసం



**దుగ్గొండి, ఏప్రిల్ 10, ప్రభాతవార్త**

క్రీడలతో మానసిక ఉల్లాసం పెంపొందిస్తుందని పాఠశాల డైరెక్టర్ రవి అన్నారు. మండల కేంద్రంలో ఆదర్శ వాణి పాఠశాల విద్యార్థులు రెజ్లింగ్ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులను సోమవారం ఘనంగా న్మానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హన్మకొండ జెఎస్ఎస్ స్టేడియంలో ఉమ్మడి వరంగల్ జిల్లా స్థాయి రెజ్లింగ్ పోటీలు వరంగల్ రెజ్లింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ పోటీల్లో 45 కేజీల విభాగంలో సిద్దు, 55 కేజీల్లో రాంచరణ్, 60 విభాగంలో చరణ్, 65 కేజీల్లో సిద్దు జిల్లా స్థాయిలో ప్రతిభ కనబర్చి రాష్ట్ర స్థాయికి ఎంపికయ్యారన్నారు. ఈ విద్యార్థులు 12, 13వ తేదిల్లో జరుగు రాష్ట్ర స్థాయి రెజ్లింగ్ పోటీల్లో పాల్గొంటారన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు అన్ని రంగాల్లో ముందుండాలన్నారు. భవిష్యత్‌లో మంచి మార్గాలను చూపిస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ బిక్షపతి, ప్రిన్సిపాల్ విజేందర్, రెజ్లింగ్ కోచ్ ఇటుకాల దేవేందర్, శశిధర్, చారి, సుధాకర్, కార్తిక్, శ్రీకాంత్, భరత్, ప్రవీణ్‌లు పాల్గొన్నారు.

# డాక్టర్ బిఆర్ అంబేద్కర్, చాకలి ఐలమ్మ విగ్రహావిష్కరణ చేసిన మంత్రి కేటిఆర్

**- ఎస్సీ, ముదిరాజ్ కమ్యూనిటీ హాల్‌కు శంకుస్థాపన**

**- నూతన సబ్‌స్టేషన్ ప్రారంభం**



**తంగళపల్లి, ప్రభాతవార్త :** తంగళపల్లి మండలంలోని చీర్లవంచ గ్రామంలో మంత్రి కేటిఆర్ సోమవారం పర్యటించారు. ఈ మేరకు నూతన సబ్ స్టేషన్ ప్రారంభం, డాక్టర్ బిఆర్ అంబేద్కర్, చాకలి ఐలమ్మ విగ్రహావిష్కరణ, ఎస్సీ ముదిరాజ్ కమ్యూనిటీ భవనాలకు శంకుస్థాపన కార్యక్రమాలలో మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి కేటిఆర్ మాట్లాడుతూ ఇప్పటి వరకు రూ.12 కోట్లతో పలు అభివృద్ధి కార్యక్రమాలను చీర్లవంచలో చేపట్టామన్నారు. గ్రామంలో ప్లాట్‌లకు డబ్బులు రానివారు, 18 సంవత్సరాలు నిండి డబ్బులు రానివారికి న్యాయం జరిగేలా చూస్తామని పేర్కొన్నారు. తెలంగాణకు మిడ్ మానేరు జంక్షన్ అయ్యిందంటే కొదురుపాక, చీర్లవంచ గ్రామాలు, ఇతర గ్రామాల నిర్వాసిత ప్రజల త్యాగ ఫలితమే అని కొనియాడారు. 350 ఎకరాలలో ఆక్వా హబ్ ఏర్పాటు చేయనున్నాం అని అన్నారు. స్థానిక యువతకు శిక్షణ ఇచ్చి హబ్‌లో ఉపాధి అవకాశాలు కల్పిస్తామని వెల్లడించారు. గ్రామంలో ప్రాథమిక ఉన్నత పాఠశాలను హైస్కూల్‌గా అప్‌గ్రేడ్ చేస్తామని ప్రజలకు తెలిపారు. భవిష్యత్తులో జూనియర్ కళాశాలను మంజూరు చేస్తామని ప్రకటించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ను మంజూరు చేస్తామని అన్నారు. ఎల్లమ్మగుడి, వేణుగోపాలస్వామి ఆలయాలను నిర్మిస్తామని తెలిపారు. రజక సంఘం, రెడ్డి, గంగపుత్ర, యాదవ సహా అన్ని కుల సంఘాలకు కమ్యూనిటీ భవనాలు నిర్మిస్తామని హామీ ఇచ్చారు. ఊరంతా ఉపయోగపడేలా ఫంక్షన్ హాల్ నిర్మాస్తామని తెలిపారు. దళితులలో ఉన్న పేదరికాన్ని నిర్మూలించేందుకు దళితబంధు కార్యక్రమం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిందన్నారు. గ్రామంలో దశలవారీగా దళితబంధును వర్తింపజేస్తామన్నారు. గృహలక్ష్మి కార్యక్రమం కింద ప్లాట్ ఉండి ఇళ్లులేని వారికి ఒక్కొక్కరికి రూ.3 లక్షల ఆర్థికసాయం అందజేస్తామని, అర్హులై ఉండి ప్రభుత్వ పథకాలు రాని వారిని గుర్తించి అర్హులందరికీ న్యాయం చేస్తామన్నారు. రూ.10 కోట్లతో రెండు నెలల్లో చీర్లవంచ గ్రామం నుండి సిరిసిల్ల వరకు రోడ్డుకు మరమ్మతులు పూర్తిచేస్తామన్నారు. పర్యటనలో మంత్రి వెంట జిల్లా ప్రజాపరిషత్ చైర్‌పర్సన్ న్యాలకొండ అరుణ రాఘవరెడ్డి, జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి, రాష్ట్ర పవర్‌లూం డెవలప్మెంట్ కార్పోరేషన్ చైర్మన్ గూడూరి ప్రవీణ్, సెస్ చైర్మన్ చిక్కాల రామారావు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఆకునూఇర శంకరయ్య, రైతుబంధు సమితి అధ్యక్షులు గడ్డం నర్సయ్య, ఎంపీపీ పడగల మానస, జడ్పీటీసీ పూర్మాని మంజుల, జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్, జిల్లా వైద్యాధికారి డాక్టర్ సుమన్ మోహన్‌రావు, జిల్లా ఉపవిద్యాధికారి డాక్టర్ శ్రీరాములు, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

# మర్రిపెల్లి రిజర్వాయర్‌ను ఇంకా ఎప్పుడు పూర్తి చేస్తారు

**- రాజన్న సిరిసిల్ల జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు ఆది శ్రీనివాస్**



**వేములవాడ, ప్రభాతవార్త :** వేములవాడ మండలంలోని మర్రిపెల్లి రిజర్వాయర్‌ను ఇంకెప్పుడు పూర్తి చేశారని రాజన్న సిరిసిల్ల జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు ఆది శ్రీనివాస్ ప్రశ్నించారు. సోమవారం కాంగ్రెస్ నాయకులతో కలిసి మర్రిపెల్లి రిజర్వాయర్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత పది సంవత్సరాలుగా పనుల పేరిట చెరువుకు గండి తీశారని, చుక్క నీరు లేకపోవడం వల్ల చుట్టూ పది గ్రామాల్లో సాగునీటికి తాగునీటికి ఇబ్బందులు ఏర్పడుతున్నాయన్నారు. రైతులకు వెంటనే నష్టపరిహారం అందించలని, పెద్దమ్మ, మడేలమ్మ దేవాలయాలకు సంబంధజంచిన నిధులు రజక, ముదిరాజ్ సంఘాలకు ఇవ్వాలన్నారు. కాంట్రాక్టర్ నిర్లక్ష్యం అదికారుల అలసత్వం నిర్లక్ష్యం ప్రభుత్వం పట్టించుకోకపోవడం వల్లనే రిజర్వాయర్ నిర్మాణంలో ఆలస్యం జరుగుతుందన్నారు. నెల రోజుల్లో పనులు ప్రారంభించకపోతే కాంగ్రెస్ పార్టీ తరపును పెద్ద ఎత్తున ఆందోళన చేపడుతామన్నారు. అధికార పార్టీ నిన్నటి రోజు 55 వేల ఎకరాలకు సాగునీరు ఇస్తున్నామని ప్రకటన చేయడం పచ్చి అబద్దమని, వ్యవసాయశాఖ అధికారుల లెక్క ప్రకారం వేములవాడ రూరల్ మండలంలో సుమారు 14 వేల ఎకరాలు రైతులు వ్యవసాయం చేస్తున్నట్లుగా లెక్కల్లో ఉందన్నారు. కోనరావు పేట, రుద్రంగి, వేములవాడ అర్బన్, కథలాపూర్, భీమారం, మేడిపల్లి మండలంలోకి గోదావరి జలాలు చుక్క నీరు పోలేదన్నారు. అధికారుల లెక్కల ప్రకారం చూస్తే సుమారు 20 వేల ఎకరాలకు సాగునీరు వస్తున్నట్లు లెక్కలు చూపిస్తున్నారని, పదే పదే 55 వేల ఎకరాలకు సాగునీరు ఇస్తున్నామని ప్రకటన పచ్చి బూటకమన్నారు. రైతులు ప్రజలు ఇదంతా గమనించాలన్నారు. 30 మాసాల క్రితం లింగంపేటలో పైప్‌లైన్ తెగిపోవడం వల్ల ఇంతవరకు మరమ్మతులు చేపట్టడం లేదన్నారు. కలికోట సూరమ్మ ప్రాజెక్టు పూర్తికాలేదని, దాని కింద ఉన్న 43 వేల ఎకరాలకు నీళ్లే ఇవ్వలేదన్నారు. ఈ కార్యక్రమంలో వేములవాడ రూరల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వకుళాభరణం శ్రీనివాస్, ఎదురుగట్ల సర్పంచ్ కరుణాకర్, సంగ స్వామి యాదవ్, బత్తిని ఎల్లగౌడ్, మానుపాటి పర్శరాములు, జాగిరి సురేష్, రొండి రాజు, శ్రీనివాస్, సాయి మల్లేశం, చల్ల సురేష్, బండ శ్రీనివాస్, గోవర్ధన్‌రెడ్డి, హరినందన్‌రెడ్డి, పట్టిక శ్రీనివాస్‌రెడ్డి, దాన వేణు, చిలక ప్రభాకర్, స్థానిక రైతులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# జాతీయ చేనేత ఐక్యవేదిక రాష్ట్ర కార్యదర్శిగా నరేందర్

**చిట్యాల, ఏప్రిల్ 10, ప్రభాతవార్త** జాతీయ చేనేత ఐక్యవేదిక కమిటీ రాష్ట్ర కార్యదర్శిగా మండలకేంద్రానికి చెందిన పద్మశాలి సంఘం మండల అధ్యక్షుడు కటుకూరి నరేందర్ నియమితులయ్యారు. ఈమేరకు జాతీయ అధ్యక్షుడు రాపోలు వీర మోహన్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు భీమనాదుని సత్యనారాయణలు సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. సాధన కోసం నరేందర్ నిరంతరం కృషి చేశాడు. ఆయన సేవలను గుర్తించి రాష్ట్ర కమిటీలో చోటు కల్పించినట్లు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. తన నియామకానికి కృషి చేసిన జాతీయ, రాష్ట్ర, జిల్లా, మండల నాయకులకు నరేందర్ కృతజ్ఞతలు తెలిపారు.

# అక్రమ అరెస్టులను ఖండించిన బిజెపి నాయకులు



**గంభీరావుపేట, ప్రభాతవార్త :** రాష్ట్ర పురపాలక మరియు ఐటీశాఖ మంత్రి కేటీఆర్ గంభీరావుపేట మండలం గోరంటాల గ్రామానికి రాక సందర్భంగా మండలంలోని బిజెపి నాయకులను సోమవారం పోలీసులు ముందస్తు అరెస్టు చేశారు. ఈ సందర్భంగా జిల్లా బిజెపి అధికార ప్రతినిధి గడ్డమీది ప్రసాద్‌రెడ్డి మాట్లాడుతూ మంత్రి పర్యటించిన ప్రతీసారి అక్రమ అరెస్టులు ఏమిటని ప్రశ్నించారు. రాష్ట్రంలో ప్రభుత్వం నిరంకుశ పాలన కొనసాగిస్తుందని ఆరోపించారు. రాష్ట్రంలో అభివృద్ధి జరిగినట్లయితే బిజెపి నాయకులను ఎందుకు అరెస్టు చేస్తున్నారని మండిపడ్డారు. ఇకముందు ఇలాంటి చర్యలకు పాల్పడవద్దని హెచ్చరించారు. ఈ సమావేశంలో మైనార్టీ మండలశాఖ అధ్యక్షులు అన్వర్ మండల ప్రధాన కార్యదర్శి కృష్ణకాంత్ యాదవ్, మహేష్, మద్దుల రాజిరెడ్డి, సర్వోత్తమ్, తిరుపతి పాల్గొన్నారు.




# ప్రజాస్వామ్యం ప్రజలకు అందని ద్రాక్ష

**30న చలో ములుగు విజయవంతం చేయాలి**

**ములుగు జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కోరె రవి యాదవ్**



**ములుగు, ఏప్రిల్ 10, ప్రభాతవార్త :** భారతదేశంలో ప్రజాసా వ్యమ్యం ప్రజలకు అందని ద్రాక్షలా మారిందని సామాజిక న్యాయవేదిక ములుగు జిల్లా వరి ్కంగ్ ప్రసిడెంట్ కోరె రవి యాదవ్ అన్నారు. ములుగు మండలంలోని జంగాలపల్లి క్రాస్ రోడ్‌లో సామాజిక మేదర న్యాయ వేదిక నాయకుల ఆధ్వర్యంలో ఏప్రిల్ 30న చలో ములుగు జిల్లా సదస్సు విజయవంత చేయాలని కోరుతూ సోమవారం కరపత్రం విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓటు మనదే, సీటు మనదే అనే భావన ప్రతి ఒక్కరిలో రావాలని, అభివృద్ధి లేని పాలనను ప్రజలు వ్యతిరేకించాలని ఆయన పిలుపునిచ్చారు. స్వాతంత్ర్యం వచ్చిన నాటి నుండి అణగారిన కులాల ప్రజలు అణచివేయబడతున్నారని తెలిపారు. నిజాయితీ గల పాలనలో ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో రేపాల సతీష్, మొలుగూరి మొగిలి, రేపాల వీరస్వామి, దీకొండ రాంబాబు, మొలుగూరి కిరణ, దీకొండ రఘుబాబు తదితరులు ఉన్నారు.

# బాస్ ఫొటో స్టూడియో ఆధ్వర్యంలో చలివేంద్రం

**చలివేంద్రం ప్రారంభించిన ఏఎస్పీ ఏఆర్**

**బద్రిని అభినందించిన ములుగు ఏఎస్పీ**

**ములుగు, ఏప్రిల్ 10, ప్రభాతవార్త :** ములుగు జిల్లా కేంద్రంలో బాస్ ఫొటో స్టూడియో యజమాని బద్రి



ఆధ్వర్యంలో సోమవారం స్టూడియో ఎదురుగా చలివేంద్రం ఏర్పాటు చేశారు. ఈ చలివేంద్రాన్ని ములుగు ఏఎసీ ్ప (ఏఆర్) సదానందం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రం ఏర్పాటు చేయడం అభినందనీయమని అన్నారు. చలివేంద్రంను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. రానున్న రోజుల్లో ఇలాంటి ప్రజోపకరమైన కార్యక్రమాలు చేపట్టాలని, పోలీసుల సహకారం ఎల్లప్పుడు ఉంటుందని ఏఎసీ ్ప తెలిపారు. ఈ కార్యక్రమంలో బాస్ ఫొటో స్టూడియో వ్యవస్థాపకుడు భద్రి, ఆయన కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# నాణ్యతలేని రోడ్ల నిర్మాణాలపై అధికారుల మౌనమేల..?

-పార్ట్-2
-కేసీఆర్ లక్ష్యానికి తూట్లు పొడుస్తున్న పిఆర్ ఇంజనీర్ విభాగం
-కాసుల మూటల కమిషన్ల కక్కుర్తితో అవినీతి రవికాంతుల మాయ మర్మం
-ఏటూరునాగారం, కన్నాయిగూడెంలో మండలంలో గుత్తేదారుల ఇష్టారాజ్యం
-అర్ధరాత్రి నాణ్యత లోపంతో సిసి రోడ్ల నిర్మాణాలు



ఏటూరునాగారం/ కన్నాయిగూడెం ప్రభాతవార్త:
తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ బంగారు తెలంగాణ లక్ష్యంగా ఏజెన్సీ ప్రాంతాలు అభివృద్ధి పథంలో ముందుకు సాగాలనే కృతనిశ్చయంతో మారుమూల పల్లెలకు రహదారుల నిర్మాణానికి కోట్ల రూపాయాలు వెచ్చిస్తుంటే, కొందరు పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ విభాగం ఉద్యోగులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ కమిషన్ల కోసం కక్కుర్తి పడి కాంట్రాక్టర్లతో కుమ్మక్కై నాసిరకం నిర్మాణాలకు పూనుకొని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ లక్ష్యాన్ని నీరు కారుస్తున్నారు. కొందరు పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ విభాగం అధికారులు అక్రమ ధనార్జనే లక్ష్యంగా చేసుకుని కేసీఆర్ విషయం పూర్వాపరాలలోకి వెళితే పూర్తి ఏజెన్సీ ప్రాంతమైన ఏటూరునాగారం, కన్నాయిగూడెం మండలాల్లో గుత్తేదారులు ఇష్టరాజ్యాంగ నిర్మాణ పనులు చేస్తున్నారు. పూర్తిగా నాణ్యత లోపంతో సీసీ రోడ్లు మన ఊరు మన బడి భవన నిర్మాణ పనులు చేశారు. పట్టుమని పది రోజులు గడవకముందే సీసీ రోడ్లు మన ఊరు మనబడి కార్యక్రమంలో నిర్మించి భవన కాంపౌండ్ వాల్ నిర్మాణాలు బీటలు మారుతున్నాయి. ఇప్పటికి మన ఊరు మనబడి నిర్మానాలు గుత్తేదారులు తమ ఇష్టమైనట్టుగా నిర్మాణాలు కొనసాగిస్తున్నారు. అయినా సంబంధిత ఇంజనీరింగ్ అధికారుల చేతివాటంతో గుత్తేదారులను హెచ్చరించిన సంఘటనలు కనబడటం లేదని, మండలంలోని ప్రజలు చర్చించుకుంటున్నారు. ప్రభుత్వం ప్రజలకు సంక్షేమ పథకాల్లో భాగంగా కోట్లు ఖర్చుపెట్టి అభివృద్ధి పనులు చేపట్టుతుంటే గుత్తేదారులతో అధికారులు కుమ్మక్కయ్యారని, ఫలితంగా ప్రభుత్వ నిర్మాణ పనులు తూతూ మంత్రంగా పూర్తిగా నాణ్యత లోపంతో నిర్మిస్తున్నారనీ మండలంలోని ప్రజలు ఆరోపిస్తున్నారు. పది కాలాలు భద్రతగా ఉండవలసిన నిర్మాణాలు పూర్తి కాకముందే బీటలు మారుతున్నాయి. దీనికి కారకులు ఎవరని మండల ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఏటూరునాగారం గ్రామంలో నిర్మించిన సీసీ రోడ్డు పనులు ఇంజనీరింగ్ అధికారుల పర్యవేక్షణ లేకుండా రాత్రి పది గంటల వరకు గుత్తేదారులు తమ ఇష్టారాజ్యంతో నిర్మాణం చేశారు. మండలంలో ఇలాంటి ఉదాంతాలు వెలుగు చూస్తూ ఉంటే ఇంజనీరింగ్ విభాగం అధికారులు కమిషన్ల మత్తులో జోగుతూ గుత్తేదారులకు కొమ్ము కాస్తున్నారని ప్రజలు బహిరంగంగానే అధికారుల తీరును అహస్యించుకుంటున్నారు. ఉప కార్యనిర్వాహక కార్యాలయ పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ విభాగం అధికారులే కొన్ని పనులకి బినామీలను పెట్టి చేపిస్తున్నారని ఆదివాసీ సంఘాలు ఆరోపిస్తున్నాయి. ఏటూరునాగారం, కన్నాయిగూడెంలో ఏ నిర్మాణ శైలి చూసిన పూర్తిగా నాణ్యత లోపంతో వెక్కిరిస్తూ ఉప కార్యనిర్వాహక కార్యాలయ పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ విభాగం అధికారుల పనితీరుకు అద్దం పడుతుంది. అవినీతి రవికాంతుని లీలలతో నాసిరకంగా కొనసాగిన అనేక నిర్మాణాల సమాహార సమాచారంతో పూర్తి వివరాలతో మీ వార్త ప్రతికలో త్వరలో మీ ముందు ఉచుంతుంది.

# నర్సరీలవి నకిలీ విత్తనాలు..?

-ఎన్ని నెలలు ఉన్నా పెరగని మొక్కలు -ప్రతి నర్సరీలో అదేతంతుగా మొక్కలు -ఈజీఎస్‌లో ఇదోరకం అవినీతి బాగోతం -మొక్కల పెంపకాన్ని పట్టించుకోని అధికారులు -కోట్ల నిధులు కొళ్ళగొట్టిన నకిలీ విత్తనాలు



తాడ్వాయి, ప్రభాతవార్త :
ప్రతి గ్రామంలో మొక్కల పెంపకం చేపట్టి గ్రామాలను హరిత హారాన్ని చేయలనే లక్ష్యంగా ప్రభుత్వం లక్ష్యం పెట్టుకుంది. కానీ అధికారులు మాత్రం కాంట్రాక్టర్‌లతో కుమ్మక్కై మొక్కల పెంపకాని కోసం విత్తనాలను కొనుగోలు చేసి కాంట్రాక్టర్‌లకు డబ్బులు అప్పగించారు. ఇదే అదునుగా భావించిన కాంట్రాక్టర్‌లు నకిలీ విత్తనాలను అధికారులకు ముట్టచెప్పినట్లు తెలుస్తుంది. ములుగు జిల్లాలోని ప్రతి మండలానికి లక్షల మొక్కలను నర్సరీల పెంపకం చేపట్టారు. మండలంలోని 18 గ్రామపంచాయతీల్లో నర్సరీల పెంపకం చేపట్టారు. ఈ నర్సరీలో పూలమొక్కలు, పండ్లనిచ్చే మొక్కలు కానుక చెట్లు వంటివి నీడనిచ్చే మొక్కలు సైతం పెరుగుతన్నాయి. నాలుగు నెలలుగా నర్సరీలలో విత్తనాలను నాటి కాలం అతీతం అవుతుంది. అయినప్పటికి మొక్కలు పెరగకుండా పోతున్నాయి. ఇదేమిటని పలు గ్రామాలలో మొక్కలను చూసిన ప్రజాప్రతినిదులు ముక్కున వేలేసుకుంటున్నారు. నాలుగు నెలలు దాటి నప్పటికి మొక్కలు పెరగకుండా ఆరఫీటు నుండి ఫీట్ వరకే పెరిగి ఆగిపోయాయి. మొక్కల పెంపకంలో ఎదో తిరకాసు నెలకొందని ఆరోపణలు వస్తున్నాయి. అంతేకాకుండా పలు గ్రామాలలోని ఫీల్డ్ అసిస్టెంట్‌లు నర్సరీల వైపు చూడడం లేదని, ఇలా వచ్చి అలా వెళ్తున్నారని, నీళ్ళు పట్టిన దాఖలాలే లేకపోలేదని ఆరోపిస్తున్నారు. ఇదిలా ఉండగా మొక్కలు ఎలా పెరుగుతాయోనని ప్రశ్నిస్తున్నారు. మొక్కల వైపు ఈజీఎస్ అధికారులు కానీ మండల అభివృద్ధి అధికారులు కానీ కన్నెత్తి చూసిన దాఖలాలు లేవంటున్నారు. ఒక్కొక్క మొక్క కొనుగోలు రెండున్నర రూపాయలు విత్తన ఖర్చుకు వెచ్చించి లక్షలాది మొక్కలను ప్రతి నర్సరీకి కొనుగోలు చేశారు. నర్సరీల పెంపకంలో అవినీతి బాగోతం దాగి ఉందని విమర్శలు వస్తున్నాయి. వేసవికాలం అయిపోయిన తరువాత మొక్కలు నాటుతామని అధికారులు ఆలోచనగా పెట్టుకున్నారు. వేసవి ఎండల తీవ్రతకు పలు గ్రామాల లోని నర్సరీల్లో ఎండిపోయాయి. జూన్ మాసంలో మొక్కల పెంపకం కోసం కలెక్టర్ ఆదేశాల మేరకు ప్రణాళికలను సిద్ధం చేస్తున్నారు. కానీ మొక్కలు పెరిగితే కదా గ్రామాలలో నాటించేది. ఈజీఎస్‌లో జరిగిన ఈ ఉదాంతం వెలుగులోకి వచ్చినప్పటికి అధికారుల పరువు పోతుందని అంటున్నారు. ఇప్పటికైనా నర్సరీల పెంపకంలో జరిగిన నిధుల బాగోతంపై జిల్లా కలెక్టర్ పట్టించుకుని చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

# బాధితులకు న్యాయం జరిగేలా చూస్తా

-జిల్లా ఎస్పీ శరత్‌చంద్రపవార్

మహబూబాబాద్, ఏప్రిల్10, ప్రభాతవార్త
ప్రజావాణిలో వచ్చే పిర్యాదుదారుల సమస్యలను పరిష్కరించి వారికి న్యాయం జరిగేలా చూడాలని జిల్లా ఎస్పీ శరత్‌చంద్రపవార్ ఆదేశించారు. సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ప్రజల నుండి వచ్చిన పిర్యాదులను స్వీకరించారు. అనంతరం ఎస్పీ మాట్లాడుతూ.. పోలీస్‌స్టేషన్‌కు వచ్చిన ప్రతి పిర్యాదును చట్టప్రకారంగా పరిష్కరించి బాధితులకు న్యాయం చేయాలని అధికారులను ఆదేశించారు. జిల్లా పోలీస్ కార్యాలయంలో ప్రతిరోజు ఉదయం 11గంటల నుండి మధ్యాహ్నం 2గంటల వరకు పిర్యాదుదారుల నుండి పిర్యాదులను స్వీకరించడానికి అందుబాటులో ఉంటానని ఎస్పి శరత్‌చంద్రపవార్ అన్నారు.

# ఏజెన్సీలో అటవీ ఉత్పత్తుల సేకరణ !

-వేలాది కుటుంబాలకు ప్రగతి బాటలు
-ఏటూరునాగారం సబ్ డివిజన్ ద్వారా సేకరణ
-అన్ని మండలాల్లో జీసీసీ కేంద్రాలలో ఈ పనులు
-కోట్ల రూపాయలతో ప్రారంభించిన కొనుగోలు
-జీసీసీ డీఎం ప్రతాప్‌రెడ్డి అందుకోసం పటిష్ట చర్యలు
-ఏజెన్సీ గ్రామాలలో పర్యటించిన జీసీసీ మేనేజర్ దేవ్



తాడ్వాయి, ప్రభాతవార్త :
ఏజెన్సీలో ఉత్పత్తుల సేకరణను ప్రారంభించారు. అడవులపై ఆధారపడి జీవిస్తున్న గిరిజనులకు వీటి సేకరణ ఎంతో జీవనోపాధి కలిగిస్తుంది. అడవుల్లో విరివిగా లభిస్తున్న ఇప్పపువ్వు, చిల్లగింజలు, టైసు బంక, ముష్టిగింజలు, చీపుర్లు, నులక ఉండలు, తేనె, ఇప్పగింజలు, మారేడు చెక్క ఇవన్ని అడవుల్లో సేకరించిన గిరిజనులు ఇళ్ళల్లో ఎండబెడతారు. నాలుగు రోజులకు సమీపంలోని జీసీసీ సెల్స్ డిపోలకు తీసుకువచ్చి విక్రయిస్తారు. తాడ్వాయి, పసరా, ఏటూరునాగారం, మంగపేట, కన్నాయిగూడెం, వాజేడు, వెంకటాపురం మండలాల పరిధిలోని సమీప అడవుల్లో సేకరణ ప్రారంభించారు. ఏటూరునాగారం సబ్ డివిజన్ పరిధిలో అన్ని జీసీసీ డిపోల ద్వారా ఉంటున్నారు. ఈ పనులను ముమ్మరం చేయగా జీసీసీ డీఎం ప్రతాప్‌రెడ్డి, ఐటిడిఏ పీవో అంకిత్ ఆదేశాల మేరకు పనులను చేపట్టారు. తాడ్వాయి మండలంలోని అంకంపల్లి, తవశెట్టివాయి, లవ్వాల, కొండపర్తి గ్రామాలను జీసీసీ మేనేజర్ దేవ్ సందర్శించారు. తన సిబ్బందితో కలిసి గిరిజనులు సేకరించిన అటవీ ఉత్పత్తులను పరిశీలించారు. నాలుగు రోజుల్లో ఈ సేకరించిన అడవీ ఉత్పత్తులను సమీప గ్రామాలలోని సేల్స్ డిపోలకు తీసుకువచ్చి విక్రయించాలన్నారు. తద్వారా జీవనోపాధి కలుగుతుందని తెలిపారు. వేలాదికుటుంబాలు అడవి ఉత్పత్తుల సేకరణ ద్వారా జీవనోపాధి పొందుతారని అన్నారు. ప్రస్తుత వేసవికాలంలో గ్రామాలలో ఉపాధి పనులు లభించనున్నందున గిరిజనులకు ఇబ్బందులు కలుగుతున్నాయి. అటవీ ఉత్పత్తుల ద్వారా గిరిజనులకు జీవనోపాధిగా ఎంతో దోహదపడతాయి.

# గిరిజనులకు “గిరిజన సహాయ నిధి” ఆర్థికసాయంను అందజేసిన పీవో



ఏటూర్‌నాగారం, ఏప్రిల్ 10,ప్రభాతవార్త:
స్థానిక ఐటిడిఏ కార్యాలయంలో సోమవారం పలువురు గిరిజనులకు గిరిజన సహాయ నిధి పథకం కింద ఆర్థిక సహాయాన్ని పీవో అంకిత్ లబ్దిదారులకు అందజేశారు. కన్నాయిగూడెం మండలం,భూపతిపురం గ్రామానికి చెందిన ఆలం జంజయ్యకు రూ. 25వేలు, కొత్తగూడెం మండలం గోవిందాపురం గ్రామానికి చెందిన పెనుక వెంకన్నకు రూ. 25 వేలు, తాడ్వాయి మండలం, నర్సాపూర్ గ్రామానికి చెందిన నాలి శ్యామలకు రూ. 25 వేలు, ములుగు మండలం అన్నంపల్లి గ్రామానికి చెందిన పోరిక కైలాష్ సింగ్‌కు రూ. 25 వేలను వారి వారి ఆర్థిక పరిస్థితుల దృష్ట్యా అందజేయడం జరిగింది. ఆదివాసీ భవన్ హైదరాబాదులో జరిగే లక్ష్మీదేవర కార్యక్రమానికి రూ. 50 వేల చెక్కును ఆదివాసీ నాయకపోడు సేవా సంఘం రాష్ట్ర కార్యదర్శి కోట నర్సింహులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏపీవో వసంతరావు, డిడి పోచం,ఏవో టివిఆర్ దామోదరస్వామి, సీహెచ్ఓ రమణ, ఆర్‌సివో రాజ్యలక్ష్మీ, జిసిసి డిఎం ప్రతాప్‌రెడ్డి, ఆర్ట్ కల్చర్ ఆఫీసర్ భారతి, మేనేజర్ శ్రీనివాస్, టిడబ్ల్యూఇఇ హేమలత తదితరులు పాల్గొన్నారు.

# పేదల గుడిసెల పట్టాలను అందించే జిమ్మేదారి నాది

**అత్యధిక నిధులతో నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తున్న**

**పాస్టర్ అంత్యక్రియలు, పలు కార్యక్రమాలకు హాజరు**

**ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్**





ప్రభాతవార్త-పోచమ్మమైదాన్

గ్రేటర్ వరంగల్ నగరంలో 12, 32, 33వ డివిజన్లలోని పలు కాలనీలలో జరిగిన జీవో నెంబర్ 58, 59 అవగాహన సదస్సుకు స్థానిక కార్పొరేటర్లతో కలిసి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒక సాదా సీదా లారీ డ్రైవర్ కొడుకుగా, పేదరికం నుండి వచ్చిన వ్యక్తినని పేదల ఇబ్బందులు తెలిసిన వ్యక్తిగా పేదరికం నిర్మూలనే ధ్యేయంగా ప్రజాస్వామ్యబద్దుడై పని చేస్తున్నానన్నారు. ఎన్‌పీఆర్ కాలనీలో కరెంట్, మంచినీరు, ఇంటి నంబర్, రోడ్డుల డ్రైనేజీలు, ఏర్పాటు చేసి గొప్పగా అభివృద్ధి చేస్తామని పట్టాలు కేటియించి మిమ్మల్ని హక్కుదారులు చేయడమే మిగిలిన బాధ్యతని దానిని త్వరలో పూర్తి చేసేందుకు ఈ అవగాహన సదస్సు ఏర్పాటు చేసుకున్నామన్నారు. కేసిఆర్ నాయకత్వంలో అభివృద్ధి సంక్షేమంలో దేశంలోనే తెలంగాణ మొదటి స్థానంలో నిలుస్తుందని అన్నారు. అంతేకాకుండా ఇల్లు కట్టుకునే ప్రేద ప్రజలకు గృహలక్ష్మి, పథకం ద్వారా 3లక్షల రూపాయలు కేటాయిస్తున్నామని, డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లు డివిజన్లలో ఉన్న వారికి కేటాయించడం జరుగుతుం దని, అలాగే కళ్యాణలక్ష్మి, షాదీముబారక్, ఆసరా, పెన్షన్, కేసిఆర్ కిట్, గర్భిణీలకు పౌష్టిక ఆహారం కంటి వెలుగుతో పాటు ఇతర సంక్షేమ పథకాలతో తెలంగాణ అద్భుత ప్రగతిని సాధిస్తుందన్నారు. గత పాలకులు గుడిసెవాసులను, నియోజకవర్గాన్ని మరిచారని ఓట్ల కోసమే ప్రలను మభ్యపెట్టడం తప్ప ప్రజలకు లాభం కలిగించే పనులు ఒక్కటి కూడా చేయలేదని అలాంటి నాయకులు వాడలోకి వస్తే వారికి తగిన బుద్ధి చెప్పాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు కావటి కవిత, ముష్కమల్ల అరుణ, సుధాకర్, వల్లం పద్మ, రవి, చింతాకుల అనిల్, వస్కుల బాబు, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చింతాకుల సునీల్ 58, 59 జీవో నిర్వహణ బాధ్యులు మర్రి శ్రీనివాస్, దుబ్బ శ్రీనివాస్, అభివృద్ధి కమిటీ నాయకులు, డివిజన్ల ముఖ్య నాయకులు, యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కాకతీయుల ఆలయాలలో ప్రార్థనలు చేసిన పాస్టర్లను అరెస్టు చేయాలి

**వరంగల్ జిల్లా విశ్వహిందూ పరిషత్ డిమాండ్**

**వి.హెచ్.పి మహానగర ప్రధాన కుర్యదర్శి శ్రీరామ్ ఉదయ్ కుమార్**



వరంగల్, ప్రభాతవార్త ఏప్రిల్ 9:

గ్రేటర్ వరంగల్ పరిధి ఖిలా వరంగల్ మధ్యకోటలోని ఏకశిల గుట్టపై ఉన్న రామాలయంలో, శంభు రామలింగేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో ఈస్టర్ పండుగను పురస్కరించుకొని క్రైస్తవులతో ప్రార్థనలు నిర్వహించిన పాస్టర్లను వెంటనే అరెస్టు చేయాలని విశ్వహిందూ పరిషత్ మహానగర ప్రధాన కార్యదర్శి శ్రీరామ్ ఉదయ్ కుమార్ ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. కాకతీయుల ఆలయాల్లో ప్రార్థనలు నిర్వహించిన క్రైస్తవ పాస్టర్లపై ప్రభుత్వపరంగా చర్యలు తీసుకోవాలని కోరుతూ సోమవారం వరంగల్ జిల్లా అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకడేకు, ఎండోమెంట్ అధికారులకు, రాష్ట్ర, కేంద్ర పురావస్తు శాఖల, కుడా అధికారులకు, వి.హెచ్.పి నాయకులు విజ్ఞాపన పత్రాన్ని అందజేశారు. ప్రభాత్వపరంగా నిందితుంపై వెంటనే చర్యలు తీసుకోకపెతే ఈ కార్యాలయాలను విశ్వహిందూ పరిషత్, బజరంగ్ దళ్ ఆధ్వర్యంలో ముట్టడిస్తామని ఆయన ఒక ప్రకటనలో హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ వరంగల్ మహానగర ఉపాధ్యర్షులు వెలగందుల రాజు, సేవా ప్రముక్ ఎడెల్లి సందీప్ రెడ్డి, బజరంగ్దళ్ మహానగర్ సంయోజక్ బండి రోహిత్ యాదవ్, సురక్ష ప్రముఖ ఆదిత్య సాయి, గూడూరు ప్రదీప్, ధర్మాచార్య సంపర్క ప్రముఖ గూడూరు రాకేష్, హనుమకొండ ప్రకండ అధ్యక్షులు గడ్డం కిరణ్, ఉల్లి పవన్, జక్కుల ప్రమోదధ్, బైత బాలాజీ సింగ్, శివ ప్రసాద్, ప్రవీణ్ తదితర విశ్వహిందూ పరిషత్, బజరంగ్దళ్ పాల్గొన్నారు.

# ముల్కనూర్ లో ఓపెన్ జిమ్ ఏర్పుటు

**జిల్లా కలెక్టర్ రజీవ్ హనుమంతుకు అభినందన వెల్లువ**



భీమదేవరపల్లి, ప్రభాతవార్త ఏప్రిల్ 9:

మండలంలోని మేజర్ గ్రామ పంచాయతీ ముల్కనూరులో ఓపెన్ జిమ్ ఏర్పుటు చేసారు. గత కొన్ని సంవత్సరాలు ఏ ప్రభుత్వము గ్రామీణ ప్రాంత క్రీడాకానేలను నిర్లక్ష్యం చేస్తూ దారుఢ్యము పరీక్షల్లో నెగ్గక ఈ ప్రాంత క్రీడాకా రులు ఉద్యోగ అవకాశాలను కోల్పోయిన సందర్భాలు కోకొల్లలుగా ఉన్నాయి. తెలంగాణ జన సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఎదులపురం తిరుపతి ఓపెన్ జిమ్ అవసరం ఉన్నదని జడ్పీ చచ్చైర్మన్ సుధీర్ జెడ్పిటిసి వంగ రవి ప్రజా ప్రతినిధులను కోరగా హనుమకొండ గత కలెక్టర్ రాజీవ్ హనుమంతు తమ నిధుల నుండి ఐదు లక్షలు కేటాయించి ఓపెన్ జిమ్ ఏర్పాటుకు కృషి చేయడంతో ఈ ప్రాంత క్రీడాకారులు మాజీ కలెక్టర్ కు అభినందనలు తెలిపారు.

## బల్మూర్ వెంకట్ ఫ్లెక్సీకి పాలాభిషేకం



కమలాపూర్, ప్రభాతవార్త ఏప్రిల్ 9:

తెలంగాణ రాష్ట్ర ఎన్. ఎస్. యు. ఐ రాష్ట్ర అధ్యక్షులు బల్మూర్ వెంకట్ ఫ్లెక్సీకి పాలాభిషేకం మండల కాంగ్రెస్ అధ్యక్షులు గుండపు చరణ్ పటేల్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ పదవ తరగతి హిందీ పేపదీ పేపర్ లీకేజీలో బి.ఆర్.ఎస్, బీజేపీ కలిసి ఆడిన నాటకంలో కమలాపూర్ మహాత్మా జ్యోతిరావు పూలే పాఠశాలలో పదవతరగతి చదువుతున్న దామెర మండలం సీతారాబపురానికి చెందిన నిరుపేద కుటుంబానికి చెందిన హరీష్ అనే విద్యార్థినినీ బలిపశువును చేసి మిగతా పరీక్షలు రాయకుండా ఐదు సంవత్సరాలు డిబార్ చేసినారు. ఆయా పార్టీల కుట్ర కుతంత్రాల రాజకీయాలు చేస్తూ ఒకరిపై ఒకరు ఆరోపణలు చేసుకొంటూ రాష్ట్ర ప్రజలను తప్పుదారి పట్టిస్తున్నారని అన్నారు. బి.ఆర్.ఎస్, బీజేపీ పార్టీ నాయకులు కనీసం విద్యార్థి భవిష్యత్తు మీడియాలో చూసి స్పందించిన బల్మూరు వెంకట్ విద్యార్థి ఇంటికి వెళ్ళ పరామర్శించి న్యాయం చేస్తానని విద్యార్థి తల్లిదండ్రులకు మాట ఇచ్చిన సత్వరమే హైకోర్టులో హౌజ్ మోషన్ పిటిషన్ దాఖలు చేసి డిబార్ రద్దు చేయించి యదావిధిగా పరీక్షలు వ్రాసే విధంగా ఆర్డర్ ఇప్పించి విద్యార్థి భవిష్యత్తు కాపాడాడు. ఈ విషయమై విద్యార్థికి వారి తల్లిదండ్రుల ఆనందానికి అవధులు లేవు ప్రత్యేకమైన కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కోఆర్డినేటర్ తౌటం రవీందర్, జిల్లా ఉపాధ్యక్షులు దేశిని ఐలయ్య గౌడ్, కసుబోసుల వెంకన్న, కొల్లూరు కిరణ్ సొల్లు బాబు శంకర్, సుంకిరి రమేష్, రాజేశ్వరరావు, రిక్కల నారాయణరెడ్డి, సల్ల సత్యనారాయణ, వంశీధర్ తదితరులు సాల్గొన్నారు.

## ఫంక్షన్‌హాల్ నిర్మాణానికి శంకుస్థాపన



ఐనవోలు, ఏప్రిల్10, ప్రభాతవార్త

మండలంలోని రెడ్డిపాలెం గ్రామంలో నందనం సొసైటీకి సంబందించిన గోదాం పక్కన స్దలంలో నాబార్డు ఆత్మ నిర్భరు ప్రోగ్రాం రూ.1.14లక్షల నిధులతో ఫంక్షన్‌హాల్ నిర్మాణానికి డిసిసిబి చైర్మన్ మార్నేని రవీందర్‌రావు సోమవారం శంకుస్ధాపన చేశారు.కార్యక్రమంలో డిసిసిబి డైరెక్టర్ రమేష్,సొసైటీ వైస్ చైర్మన్ తక్కలపల్లి చందర్‌రావు,డైరెక్టర్లు వడిచర్ల శ్రీనివాస్,బొమ్మినేని బుచ్చిరెడ్డి,పూజారి రామచంద్రం,మాదారం సంపత్,రాజరపు కుమార్,బిర్రు పద్మకుమార్,డిసిసిబి ఇంజనీర్ కొంగ మోహన్,నాయకులు బుర్ర రాజశేఖర్,మండల సత్యం,దేవదాస్,చీకటి శ్రీను,యాకర యాదగిరి,దామెర బుచ్చయ్య,సిఈవో కె.సంపత్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కంటివెలుగు శిబిరం ప్రారంభించిన ఎమ్మెల్యే

**చిల్పూర్, ఏప్రిల్ 10 ప్రభాతవార్త :**

చిల్పూర్ మండలకేంద్రంలోని చిల్పూర్ గ్రామపంచాయతీ కార్యాలయంలో ప్రభుత్వం వైద్య ఆరోగ్యశాఖ ద్వారా ఏర్పాటు చేసిన రెండవ విడత కంటివెలుగు శిబిరం ఏర్పాటు కార్యక్రమానికి ఎమ్మెల్యే డాక్టర్ టి.రాజయ్య ముఖ్య అతిథిగా హాజరై సోమవారం ప్రారంభిచారు. ఈసందర్భంగా కంటివెలుగు శిబిరంలో ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను ఎమ్మెల్యే సందర్శించి కంటి పరీక్షలకోసం చేసిన ఏర్పాట్లను పరిశీలించారు. అనంతరం ఎంపీపీ బొమ్మిశెట్టి సరిత బాలరాజ్ ఆధ్వర్యంలో స్థానిక సర్పంచ్ ఉద్దెమారి రాజ్‌కుమార్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే రాజయ్య మాట్లాడుతూ రాష్ట్రంలో ఏ ఒక్కరు కంటిచూపు సమస్యతో బాధపడకూడదనే లక్ష్యంతో సీఎం కేసార్ ఆరోగ్య తెలంగాణలో భాగంగా కేసీఆర్ కంటివెలుగు కార్యక్రమాన్ని తీసుకరావడం జరిగిందని తెలిపారు. వంద రోజుల్లో తెలంగాణ ప్రజలందరికి కంట పరీక్షలు నిర్వహించాలని గిన్నిస్ బుక్ రికార్డు సాధించాలని ప్రభుత్వం ధృడసంకల్పంతో ఉందని, అందుకు ప్రజాప్రతినిధుల, ప్రభుత్వ అధికారులు,



వైద్యులు, సిబ్బంది అందరు కృషిచేయాలని తెలిపారు. కార్యక్రమంలో గుట్టచైర్మన్ శ్రీధర్‌రావు, మండల అధ్యక్షులు మాలోతు రమేష్‌నాయక్, కోఆర్డినేటర్ కేశిరెడ్డి మనోజ్‌రెడ్డి, రంగుహరీష్, రమేష్, రంజిత్‌రెడ్డి, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి కేటీఆర్‌ను బర్తరఫ్ చేయాలి

**యూత్ కాంగ్రెస్ డిమాండ్**

**స్టేషన్‌ఘన్‌పూర్, ఏప్రిల్ 10 ప్రభాతవార్త :**

యువజన కాంగ్రెస్ తెలంగాణ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు సోమవారం స్టేషన్‌ఘన్‌పూర్ డివిజన్‌కేంద్రంలోని ఎమ్మెల్యే డాక్టర్ టి.రాజయ్య క్యాంపు ఆఫీసును యువజన కాంగ్రెస్ స్టేషన్‌ఘన్‌పూర్ అధ్యక్షులు బస్వగాని అనిల్‌గౌడ్ ఆధ్వర్యంలో ముట్టడించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న యూత్‌కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కీసర దిలీప్‌రెడ్డి పాల్గొని మాట్లాడుతూ రాష్ట్రంలో టీఎస్‌పీఎస్‌సీ, పదవ తరగతి పేపర్ల లీకేజీ జరిగినప్పటినుంచి అధికార పార్టీ ఎమ్మెల్యేలు ఇంతవరకు ఎందుకు స్పందించట్లేదని ప్రశ్నించారు. రాష్ట్రంలో ఎంతోమంది విద్యార్థులు, నిరుద్యోగుల జీవితాలను అబాసుపాలు చేసి నిమ్మకు నీరెత్తనట్లు వ్యవహరించడం చాలా బాధాకరమన్నారు. సీఎం కేసీఆర్ తన బిడ్డ ఎమ్మెల్సీ కవితను లిక్కర్‌స్కామ్ నుంచి ఎలా కాపాడుకోవాలనే ఆలోచన తప్ప నిరుద్యోగ యువత గురించి, విద్యార్థుల భవిష్యత్ గురించి ఏమాత్రం పట్టింపులేదని విమర్శించారు. లీకేజీ విషయంలో మంత్రి కేటీఆర్ పీఏ తిరుపతి ప్రమేయం ఉందని దీనికి బాధ్యత వహిస్తు మంత్రి కేటీఆర్‌ను బర్తరఫ్ చేయాలని డిమాండ్‌చేశారు. సీబీఐ విచారణ జరిపించి నిందితులపై కేసులు నమోదు చేసి చర్యలు తీసుకోవాలని దిలీప్‌రెడ్డి కోరారు. ఇప్పటికైనా అధికార టీఆర్‌ఎస్ పార్టీ ఎమ్మెల్యేలు చొరవ తీసుకుని సీఎం



కేసీఆర్‌పై ఒత్తిడి తీసుకవచ్చి నష్టపోయిన విద్యార్థులకు న్యాయం చేయాలని దోషులను వెంటనే శిక్షించాలని విజ్ఞప్తిచేశారు. లేనిపక్షంలో రానున్న రోజుల్లో ప్రగతిభవన్ గడిలపాలనకు చరమగీతం పాడేందుకు పోరాడుతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. కార్యక్రమంలో నియోజకవర్గ ఉపాధ్యక్షుడు తాటికాయల రాజేందర్, మండల అధ్యక్షుడు ఐలపాక శ్రీనివాస్, వర్కింగ్ ప్రెసిడెంట్ మారపాక వసంత్, నలిమెల ఏలియా, గడ్డమీదిసురేష్, సంపత్, రషీద్, బాలు, టోని, విక్రమ్, వినయ్, రాజు, రాజశేఖర్, నాగేందర్, రాజు, శ్రీను, రాజేష్ పాల్గొన్నారు.

## ఓబీసీలకు బీజేపీ తీవ్ర అన్యాయం

**- చెరుకూరి శ్రీనివాస్**



**బచ్చన్నపేట, ఏప్రిల్ 10 ప్రభాతవార్త :**

కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం వెనుకబడిన వర్గాలకు తీవ్ర అన్యాయం చేస్తుందని కాంగ్రెస్‌పార్టీ ఓబీసీ జిల్లా ఉపాధ్యక్షులు చెరుకూరి శ్రీనివాస్ విమర్శించారు. దేశవ్యాప్తంగా వైద్య, దంతవైద్య కళాశాలల్లో ప్రవేశాల కోసం నిర్వహించిన నీట్‌లో కేంద్ర ప్రభుత్వం 27శాతం ఓబీసీ రిజర్వేషన్లు అమలు చేయకపోవడంతో సంబంధిత విద్యార్థులు 11వేల సీట్లను కోల్పోయరని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ హయాంలో కేంద్రంలో ఓబీసీ మంత్రిత్వ శాఖ ఏర్పాటు చట్టసభల్లో రిజర్వేషన్ల కోసం ఎంతో కృషి చేశారన్నారు. ఈడబ్ల్యుఎస్ రిజర్వేషన్లకోసం డిమాండ్ చేసే నైతిక హక్కు బీజేపీ, ఏబీవీపీ నాయకులకు లేదని, బీజేపీ పాలిత ప్రాంతాల్లో వాటిని అమలు చేయడంలేదని, ఈ విషయమై బీజేపీ ఓబీసీ మోర్చ జాతీయ అధ్యక్షుడు కె.లక్ష్మణ్ మాట్లాడకపోవడం శోచనీయం అన్నారు. ఈడబ్ల్యుఎస్ రిజర్వేషన్ల అమలుపై కొన్ని రాష్ట్రాలలో సంబంధించి సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చినప్పటికీ పూర్తిస్థాయిలో అమలు చేయలేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాబోయే ఎన్నికల్లో అధకారంలోకి వస్తే ఓబీసీలకు సామాజిక ఆర్థిక కులగణన ప్రకారం పెద్దపీట వేస్తుందని ఆయన తెలిపారు.

## అధికారులు, ముస్లింమతపెద్దలతో ఎమ్మెల్యే సమీక్ష



**స్టేషన్‌ఘన్‌పూర్, ఏప్రిల్ 10 ప్రభాతవార్త :**

నియోజకవర్గ కేంద్రంలోని ఎమ్మెల్యేక్యాంపు కార్యాలయంలో రంజాన్‌పర్వదినం సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ద్వారా నిరుపేద ముస్లింలకు గిఫ్ట్‌ప్యాకెట్లు పంపిణీ, ఇఫ్తార్ విందు ఇచ్చే విషయమై ప్రభుత్వ అధికారులు, ముస్లిం మతపెద్దలతో ఎమ్మెల్యే రాజయ్య సోమవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మండలాల వారిగా సరైన ప్రణాళికలు, కార్యాచరణ రూపొందించుకోవాలని ఎమ్మెల్యే అధికారులకు సూచించారు. ముస్లింలకు గిఫ్ట్‌ప్యాకెట్స్ పంపిణకోసం నిరుపేద ముస్లింలను అందులో విడోస్, ఒంటరి మహిళలు, వికలాంగులకు ప్రాధాన్యం ఇస్తు పరిగణలోకి తీసుకోవాలన్నారు. నియోజకవర్గానికి మొత్తం 1500గిఫ్ట్‌ప్యాకెట్లు కేటాయించడం జరిగిందని, అందులో మండలాల వారిగా ఘన్‌పూర్‌కు 300, రఘునాథపల్లికి 176, లింగాలఘణపురంకు 200, జఫర్‌గఢ్ 370, చిల్పూర్95, ధర్మసాగర్ 260, వేలేరు76, ఐనవోలు 23 కేటాయించడం జరిగిందన్నారు. కార్యక్రమంలో జిల్లా మైనార్టీ వెల్ఫేర్ అధికారి ఇస్మాయిల్, తహసీల్దార్లు పూల్‌సింగ్ చౌహాన్, అన్వర్, అంజయ్య, విమల, రాజు, రామారావు, ఎంపీడీవోలు హషీం, శ్రీధర్‌స్వామి, వేణుగోపాల్‌రెడ్డి, మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.




## రైలుపట్టాలు దాటితే కేసులే



**స్టేషన్‌ఘన్‌పూర్, ఏప్రిల్ 10 ప్రభాతవార్త :**

వందే భారత్‌రైలు కొనసాగుతున్న సందర్భంగా బీబీనగర్ నుంచి కొండపల్లి వరకు ఎవరైనా రైలుపట్టాలు దాటితే వారిపై కేసులు నమోదు చేయడం జరుగుతుందని ఆర్‌పీఎఫ్ ఏఎస్ఐ వివి.రమణారెడ్డి తెలిపారు. ఈవిషయంమై సోమవారం ఆయన స్టేషన్‌ఘన్‌పూర్ రైల్వేస్టేషన్‌లో ప్రయాణీకులకు అవగాహన కల్పించారు. ఈసందర్భంగా ఏఎస్ఐ మాట్లాడుతూ 147 ఆక్ట్‌ప్రకారం రైలుపట్టాలను నడుచుకుంటు దాటితే కేసులు నమోదు చేయడం జరుగుతుందని, ప్రయాణీకులు వంతెనపై నుంచి మాత్రమే వెళ్లాలని సూచించారు. ముఖ్యంగా వందేభారత్ ఎక్స్‌ప్రెస్ రైలు ప్రారంభమైనప్పటి నుంచి ఆకతాయిలు రైలుపై రాళ్లతో దాడిచేయడం వలన ఈ రూల్స్‌ను పటిష్టం చేయడం జరిగిందన్నారు. ఈవిషయంపై బీబీనగర్, భువనగిరి, ఆలేరు, జనగామ,రఘునాథపల్లి, స్టేషన్‌ఘన్‌పూర్, కాజీపేట, వరంగల్, మహబూబాబాద్, ఖమ్మం, విజయవాడ మొదలుకొని కొండపల్లి వరకు పోలీసుభద్రత ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు. ఎవరైనా పట్టాలు దాటితే వారిపై కేసునమోదు చేసి కాజీపేట మెజిస్ట్రేట్ ముందు హాజరు పర్చడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈసందర్భంగా కేసునమోదైన సదరు వ్యక్తికి ఆరులనెలల జైలుశిక్ష వేయిరూపాయలలోపు జరిమాన విధించడం జరుగుతుందని వివరించారు. కావున ప్రయాణీకులు తగు జాగ్రత్తలు వహిస్తూ వంతెనపై నుంచి మాత్రమే వెళ్లాలని ఏఎస్ఐ సూచనలు చేశారు.

## చిల్పూర్ దేవాలయ ఆవరణలో బోర్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే



**చిల్పూర్, ఏప్రిల్ 10 ప్రభాతవార్త :**

మండలంలోని చిల్పూర్ గుట్ట శ్రీబుగులు వేంకటేశ్వరస్వామి వారిని ఎమ్మెల్యే డాక్టర్ టి.రాజయ్య సోమవారం ప్రత్యేక దర్శనం చేసుకున్నారు. అనంతరం దేవాలయ ప్రాంగణంలో తాగునీటి సౌకర్యార్థం కీ.శే.పొట్లపల్లి చక్రధర్‌రావు జ్ఞాపకార్థం వారి సతీమణి సుభద్రాదేవి నూతనంగా వేయించబడిన బోరును గుట్ట చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్‌రావు ఆధ్వర్యంలో ఎమ్మెల్యే రాజయ్య ప్రారంభించారు. కార్యక్రమంలో దేవాలయ ఈవో ఎన్.వెంకట్రావు, ఎంపీపీ బొమ్మిశెట్టి సరిత బాలరాజు, చిల్పూర్ గ్రామసర్పంచ్ ఉద్దెమారి రాజ్‌కుమార్, ఉపసర్పంచ్ పిట్టల మహేందర్, నియోజకవర్గ కోఆర్డినేటర్ కేసిరెడ్డి మనోజ్‌రెడ్డి, మండల అధ్యక్షులు మాలోతు రమేష్‌నాయక్, పోలాపెల్లిరంజిత్‌రెడ్డి, రంగురమేష్, హరీష్, పార్టీ నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# వందశాతం పన్నులను వసూలు చేయాలి

– ఎంపీడీవో రఘురామకృష్ణ

బచ్చన్నపేట, ఏప్రిల్ 10 ప్రభాతవార్త : మండలంలోని అన్నిగ్రామాలలో వందశాతం ఇంటి, నల్లాపన్నులను ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు వసూలు చేయాలని ఎంపీడీవో రఘురామకృష్ణ అన్నారు. సోమవారం మండల లోని గంగాపూర్ గ్రామంలో పర్యటించి పల్లెప్రగతి పనులు వన నర్సరీ, డంపింగ్‌యార్డు, స్వర ్ధామంలను పరిశీలించారు. అనం తరం గ్రామపంచాయతీ కార్యా యంలో రికార్డులను తనిఖీచేశారు. ఈసందర్భంగా ఎంపీడీవో మాటా ్డుతూ వేసవికాలంలో గ్రామంలో తాగునీటికి ఇబ్బంది లేకుండా చూడాలని, ముఖ్యంగా ఇంటిలోని చెత్తను ఆరుబయట పడవే యకుండా జీపీ ట్రాక్టర్‌లో వేసేలా గ్రామస్తులకు అవగాహన కల్పిం చాలని తెలిపారు. ఈ కార ్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రాజశేఖర్, జీపీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# పాలకుర్తి వార్త

## టెన్త్ పరీక్షలను పరిశీలించిన కలెక్టర్



జనగామ రూరల్, ఏప్రిల్ 10 ప్రభాతవార్త : జనగామ జిల్లాపెంబర్తిలోని జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో జరుగుతున్న పదవ తరగతి పరీక్షల సరళిని జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య సోమవారం సందర్శించి పరిశీలించారు. ఈసందర్భంగా సెంటర్లలోని ఏర్పాట్లపై తనిఖీ నిర్వహించారు. సెంటర్‌లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అన్నివర్యలు తీసుకున్నట్లు పిల్లలు ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాయడానికి అన్ని ఏర్పాట్లు సమకూర్చినట్లు ఆయన తెలిపారు. తనిఖీలలో కలెక్టర్‌తోపాటు డీఈవో కె.రాము, సెంటర్ ఇన్విజిలేటర్లు పాల్గొన్నారు.

## కొమ్ము రమేష్ యాదవ్‌ను సన్మానించిన జిఎంపిఎస్ నాయకులు



నర్సంపేట, ఏప్రిల్ 10, ప్రభతవార్త కొమ్ము రమేష్ యాదవ్‌ను జిఎంపిఎస్ నాయకులు సన్మానిం చారు.నర్సంపేట బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా మూడవసారి ఎన్నికైన కొమ్ము రమేష్ యాదవ్‌ను గొర్రెలు, మేకల పెంపకందార్ల సంఘం (జిఎంపిఎస్) నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి సోమవారం సన్మానించారు.ఈ కార్యక్రమంలో గొర్రెల మేకల పెంపకందార్ల సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు చల్ల మల్లయ్య, జిల్లా కార్యదర్శి పరికి మధుకర్, జిల్లా కమిటీ సభ్యులు నాంచారి కుమారస్వామి, జలిక లింగన్న, వద్నాల వంశీకృష్ణ యాదవ్, నానబోయిన సుమన్, పులిగిల్ల మల్లేష్, వేల్పుల ఒదేలు, రాకేష్, బోళ్ల అశోక్, బోళ్ల రాజ్ కుమార్, బోళ్ల రాజు, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఇంటింటికి మరుగుదొడ్ల నిర్మాణం చేయాలి




దుగ్గొండి, ఏప్రిల్ 10, ప్రభాతవార్త గ్రామాల్లో ప్రతి ఇంటికి మరుగుదొడ్ల నిర్మాణం చేపట్టాలని ఎంపిపి కాట్ల కోమల భద్రయ్య స్వచ్ఛ భారత్ జిల్లా కోఆర్డినేటర్ శ్రీనివాస్ అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం రెండో విడుత స్వచ్ఛ భారత్ మిషన్ గ్రామీణ్‌పై ఫీల్డ్ అసిస్టెంట్లకు పంచాయతీ కార్యదర్శులకు, సీఏలకు శిక్షణ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి ఇంటికి ఇంకుడు గుంత నిర్మాణం చేపట్టాలన్నారు. తడి చెత్త పొడిచెత్త ఎక్కడ పడితే అక్కడ వేయవద్దన్నారు. బహిరంగ మలమూత్ర విసర్జన చేస్తే అనారోగ్యాల భారిన పడుతారన్నారు. పారిశుద్యాలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. తడిచెత్త పొడిచెత్తతో కంపోస్టు ఎరువులను తయారు చేసి పంట పొలాల్లో వేసుకోవాలన్నారు. ఇంకుడు గుంత ఉపయోగాలపై అవగాహన కల్పించారు. నీటిని వృదా చేయకుండా ఇంకుడు గుంగలకు మళ్లించే విధంగా చేయాలన్నారు. గ్రామాల్లో వంద శాతం మరుగుదొడ్లు ఇంకుడుగుంతలు నిర్మాణం చేపట్టే విధంగా చేయాలన్నారు. ప్రతి ఇంటికి వెళ్లి సర్వే చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపివో శ్రీధర్‌గౌడ్, ఏపిఎం రాజ్‌కుమార్, ఏపీవో శ్రీనివాస్, సర్పంచ్‌లు చుక్కరమేష్, పాషం పోషాలు, ఇట్టబోయిన స్వామి, ఎంపిటిసిలు పిండికుమారస్వామి, మోర్తాల రాజు, పంచాయతీ కార్యదర్శులు రాజేంద్రప్రసాద్, సంతోష్, పైనాల రాజు, అశోక్, రమేష్, సతీష్, కొండాయిల్‌రెడ్డి, అనిల్, శ్రీకాంత్, నరేష్, ఆనందకుమార్, యాస్మిన్, కావ్య, రజియా, మంజుల, సరిత, రాజశేఖర్, ఫీల్డ్ అసిస్టెంట్లు సుమలత నర్సయ్య, కోటి, రమేష్,జయ, బాలునాయక్, సమ్మయ్య, రాజు, మౌనిక తదితరులు పాల్గొన్నారు.

## కంటివెలుగును సద్వినియోగం చేసుకోవాలి



పాలకుర్తి, ఏప్రిల్ 10 ప్రభాతవార్త : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటివెలుగు కార్యక్రమాన్ని అందరు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ నల్లనాగిరెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని ఈరవెన్ను గ్రామంలో ఏర్పాటు చేసిన రెండవ విడత కంటివెలుగు కార్యక్రమాన్ని గ్రామసర్పంచ్ ముస్కు నిర్మల చంద్రబాబుతో కలిసి నాగిరెడ్డి ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజల అంధత్వ నివారణే లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు ఆయన తెలిపారు. రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖమంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు ఆదేశాల మేరకు చేఇన కంటివెలుగు కార్యక్రమాన్ని ప్రతీ ఒక్కరు సద్వినియోగం చేసుకుని కంటివెలుగు పరీక్షలు నిర్వహించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ముస్కు రాంబాబు, ఎంపీటీసీ యాదగిరి, ఏఎన్ఎం సునీత, అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## నూతన బస్సులను ప్రారంభించిన చైర్మన్



నర్సంపేట, ఏప్రిల్ 10, ప్రభాతవార్త పట్టణంలోని ఆర్టీసి డిపోకు మూడు కొత్త సూపర్ లగ్జరీ బస్సులు మంజూరి కాగా స్థానిక మున్సిపల్ చైర్మన్ గుంటి రజిని కిషన్ ఇట్టి బస్సులను ప్రారంభించారు. వీటిలో ఒక్క బస్సు నిజామాబాద్ రెండు బస్సులను హైదరాబాద్‌కు కేటాయించారు. ఈ కార్యక్రమంలో డిపో మేనేజర్ విజయమాధురి, స్థానిక కౌన్సిలర్ నాగిశెట్టి పద్మ ప్రసాద్,సీనియర్ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ పెద్ది రవీందర్, సూపర్‌వైజర్లు నారాయణ, సాంబయ్య, సిఐ వెంకటేశ్వర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

## రాజన్న ఆలయంలో భక్తుల రద్దీ



వేములవాడ, ప్రభాతవార్త : ప్రముఖ పుణ్యక్షేత్రమైన వేములవాడ శ్రీరాజరాజే శ్వరస్వామివారి ఆలయంలో సోమవారం సందర్భంగా భక్తుల రద్దీ నెలకొంది. వివిధ ప్రాంతాల నుండి స్వామివారి దర్శనార్థం అధిక సంఖ్యలో తరలివచ్చిన భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. వేకువ జామునే పవిత్ర పుష్కరిణిలో పుణ్య స్నానాలు ఆచరించి స్వామివారి దర్శనార్థం క్యూలైన్లలో బారులు తీరారు. స్వామివారికి అత్యంత ప్రీతిపాత్రమైన కోడెమొక్కుతో పాటు ఇతర ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. భక్తుల రద్దీతో ఆలయ పరిసరాల్లో సందడి నెలకొంది. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆలయ అధికారులు అన్ని ఏర్పాట్లు చేపట్టారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం



నల్లబెల్లి, ఏప్రిల్ 10, ప్రభాతవార్త మండలంలోని ఎస్సీ కాలనీలో ఇటీవల అనారోగ్యంతో మరణించిన మనుగొండ దేవరాజు కుటుంబానికి కాలనీ వాసులు 11950 రూపాయలు, ఒక క్వింటా బియ్యం సహాయం అందించారు. ఇక ముందు కూడా వారికి కుటుంబానికి అండగా ఉంటామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో దాతలు, పలువురు నాయకులు పాల్గొన్నారు.

# విగ్రహ ఆవిష్కరణకు ప్రజల తరలింపు

*భూపాలపల్లి, ఎప్రిల్10, ప్రభాతవార్త*

దేశంలో నిర్మించిన 125 అడుగుల ఎత్తైన డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణకు జిల్లా నుండి ప్రజలకు సకాలంలో చేరే విధంగా పకడ్బందీ కార్యాచరణ రూపొందించాలని జిల్లా కలెక్టర్ భవేశ్‌మిశ్రా అధికారులను ఆదేశించారు. ఎప్రిల్ 14న డాక్టర్ అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహిస్తున్న క్రమంలో సోమవారం సంబందిత శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమం చేపట్టినందున పండుగ వాతావరణంలో నిర్వహించటం కోసం అన్ని జిల్లాల నుండి ప్రజలను తరలించటం జరుగుతుందన్నారు. ఇందులో భాగంగా జయశంకర్ భూపాలపల్లి జిల్లా నుండి 8 బస్సులలో 400 మందిని తరలించాలన్నారు.



భూపాలపల్లి నియోజక వర్గం నుండి 5 బస్సులు, మంధని నియోజక వర్గం నుండి 3 బస్సులను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. మండల కేంద్రాల్లో ప్రజలను తరలించుటకు ముందస్తు సమాచారం అందించాలని, సకాలంలో హైదరాబాద్‌కు చేరుకునే విధంగా ప్రణాళికలను రూపొందించాలన్నారు. ప్రతి బస్సులో అవసరమైన వాటర్ బాటిల్స్, ఓఆర్ఎస్, బిస్కట్స్, స్నాక్స్ ఏర్పాటు చేయాలని, టిఫిన్, లంచ్, డిన్నర్‌కు ఏర్పాట్లు చేయాలన్నారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ టిఎస్ దివాకర, డిఆర్‌డిఓ పురుషోత్తం, జడ్పీ సీఈఓ రఘునందన్, డిపిఓ ఆశాలత, కలెక్టరేట్ ఎవో మహేష్‌బాబు, ఎస్సీ కార్పోరేషన్ ఈడి పురుషోత్తం, ఎస్సీ డెవలప్‌మెంట్ అధికారి సునిత పాల్గొన్నారు.

## ఏఆర్ అడిషనల్ ఎస్పీగా శ్రీనివాస్

*భూపాలపల్లి, ఎప్రిల్10, ప్రభాతవార్త*



జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఆర్మ్‌డ్ రిజర్వ్ ఎస్పీగా వేముల శ్రీనివాస్ సోమవారం పదవి భాద్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఎస్పీ సురేందర్‌రెడ్డిని మర్యాద పూర్వకంగా కలసి పూలమొక్కను అందజేశారు. 1992 సంవత్సరంలో ఆర్ఎస్ఐగా ఎంపికైన శ్రీనివాస్ పోలీస్ శాఖలో ఉత్తమ ప్రతిభ విధి నిర్వహణలో సమర్ధవంతంగా పనిచేసి, 2006లో రిజర్వ్ ఇన్స్‌పెక్టర్‌గా పదోన్నతి పొంది అదిలాబాద్, వరంగల్, ఖమ్మం,జగిత్యాల జిల్లాలో పనిచేశారు. నిజామాబాద్ జిల్లాలో ఏఆర్ డీఎస్పీగా విధులు నిర్వహిస్తున్న శ్రీనివాస్‌కు పదోన్నతి లభించింది. పదోన్నతి పొందిన శ్రీనివాస్‌కు భూపాలపల్లి ఏఆర్ అడిషినల్ ఎస్పీగా బదిలీ చేయగా విధుల్లో చేరారు.

## మృతురాలి కుటుంబానికి పరామర్శ

*మహాముత్తారం, ఏప్రిల్ 10, ప్రభాతవార్త*



మండలంలోని కనుకునూర్ గ్రామంలో ఇటీవలె విద్యుత్ షాక్‌తో యానక పెంటక్క మరణించగా ఏఐసిసి కార్యదర్శి, మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, శ్రీపాద ట్రస్ట్ ఛైర్మన్ దుద్దిళ్ల శ్రీనుబాబు ఆదేశాల మేరకు సోమవారం దశదిన కర్మలో జడ్పీటీసీ లింగమల్ల శారధ పాల్గొని పెంటక్క కుటుంబ సభ్యులను పరామర్శించారు. పరామర్శలో మాజీ జడ్పీటీసీ మడిపెల్లి సమ్మయ్య, ఉపసర్పంచ్ వేముల మధూకర్, ఎంపిటీసీ తోలెం వెంకటేష్, ఆత్మూరి పోచయ్య, పులిసే రాజు, బొడిగే రమేష్, రంగు రమేష్, మారవేని లక్ష్మణ్, చీడెం రాజు, రేగా మధూకర్, స్టీఫెన్ విజయ్ కుమార్, రేగా నాగభూషణ్, రాంబాబు, ప్రశాంత్, కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

## జూనియర్ పంచాయతీ కార్యదర్శులను రెగ్యులరైజ్ చేయాలి

### -పంచాయతీ కార్యదర్శుల ఐక్యవేదిక ఏర్పాటు

*మల్హర్‌రావు, ఏప్రిల్ 10, ప్రభాతవార్త*



రాష్ట్రంలో నాలుగు సంవత్సరాల సర్వీసు పూర్తి చేసుకున్న జూనియర్ పంచాయతీ కార్యదర్శులను రెగ్యులరైజ్ చేయాలని మండల పంచాయతీ కార్యదర్శుల సంఘం డిమాండ్ చేశారు. సోమవారం జూనియర్ పంచాయతీ కార్యదర్శులను రెగ్యూలరైజ్ చేయాలనే భవిష్యత్ కార్యచరణపై చర్చించి మండల పంచాయతీ కార్యదర్శుల ఐక్యవేదికను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల కమిటీ అధ్యక్షునిగా కర్ణకంటి నరేష్, ప్రధాన కార్యదర్శిగా మారుపాక కుమార స్వామి, మహిళా అధ్యక్షురాలుగా వేల్పుల సరిత, గౌరవ అధ్యక్షులుగా మల్లిఖార్జున్ రెడ్డిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ప్రకటించారు. నాలుగు సంవత్సరాల సర్వీసు పూర్తి చేసిన జూనియర్ పంచాయతీ కార్యదర్శుల రెగ్యులరైజ్‌పై జిల్లా ఉన్నతాధికారులకు వినతి పత్రాలు, రేపటి నుంచి శాంతి యుతంగా నిరసన కార్యక్రమాలు చేపట్టేందుకు భవిష్యత్తు కార్యాచరణపై సీనీయర్ పంచాయతీ కార్యదర్శుల సంపూర్ణ మద్ధతుపై చర్చించి తమ డిమాండ్ల సాధనకు సంబంధించిన అంశాలను తీర్మానించుకున్నట్లు తెలిపారు. ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలను పరామర్శించిన బిఆర్ఎస్ నాయకులు

*మల్హర్‌రావు, ఏప్రిల్ 10, ప్రభాతవార్త*

మండలకేంద్రమైన తాడిచర్ల గ్రామానికి చెందిన పలువురు మృతుల కుటుంబాలను మంథని నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్, పెద్దపల్లి జడ్పీ ఛైర్మన్ పుట్ట మధు ఆదేశాల మేరకు సోమవారం తాడిచర్ల గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన కోట చంద్రయ్య, బొబ్బిలి నాగభూషణంల కుటుంబాలను బిఆర్ఎస్ పార్టీ మండల నాయకులు పరామర్శించి ఓదార్చారు. అధైర్య పడవద్దని అండగా ఉంటామని తెలిపారు. ఈపరామర్శలో మండల పార్టీ అధ్యక్షునితో పాటు పిఏసిఎస్ ఛైర్మన్ మల్కా ప్రకాష్ రావు, రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు గోనె శ్రీనివాస రావు, యండి తాజోద్దిన్, ఎంపిటీసీ రావుల కల్పన-మొగిలి, కాళేశ్వర దేవస్థాన డైరెక్టర్ బండి రాజయ్య, మండల నాయకులు కోట రవి, అన్నంనేని మధు, బూడిద మల్లేష్, అర్ని సత్యనారాయణ, రామిడి గట్టయ్య తదితరులు పాల్గొన్నారు.



**జయశంకర్ వార్త**

భూపాలపల్లి, కాటారం, ఏటూర్‌నాగారం, ములుగు

## ప్రజావాణిలో వచ్చిన సమస్యలను సత్వరమే పరిష్కరించాలి

*భూపాలపల్లి, ఎప్రిల్10 ప్రభాతవార్త*



ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి వచ్చిన సమస్యలను ప్రాధాన్యత ఇచ్చి సత్వరమే పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్ భవేశ్‌మిశ్రా అధికారులను ఆదేశించారు. సోమవారం ఇల్లందు క్లబ్ హౌజ్‌లో నిర్వహించిన ప్రజావాణిలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 22 ధరఖాస్తులను స్వీకరించారు. ప్రజావాణిలో వచ్చిన ధరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని, పెండింగ్‌లో ఉన్న సమస్యలను సైతం పరిష్కార మార్గం చూపాలని ఆదేశించారు. డిపిఓ ఆశాలత, సీపీఓ సామ్యూల్ తదితరులు పాల్గొన్నారు.

## సమస్యలతో వచ్చే బాధితులతో మర్యాదగా వ్యవహరించాలి

*భూపాలపల్లి, ఎప్రిల్10, ప్రభాతవార్త*



పోలీస్‌స్టేషన్‌కు సమస్యలతో వచ్చే బాధితులతో మర్యాదగా వ్యవహరించాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ సురేందర్‌రెడ్డి అన్నారు. సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజాదివస్ కార్యక్రమంకు వచ్చిన 14 పిర్యాదులను స్వీకరించి, వారికి సత్వరమే న్యాయం జరిగేలా చూడాలని సంబందిత అధికారులకు ఆదేశాలు ఇచ్చారు.

## ప్రమోషన్‌లను త్వరితగతిన భర్తీచేయాలి

*భూపాలపల్లి, ఎప్రిల్10, ప్రభాతవార్త*

భూపాలపల్లి ఏరియాలో పెండింగ్‌లో ఉన్న ప్రమోషన్‌లను త్వరితగతిన భర్తీ చేయాలని సింగరేణి డీజీఎం పర్సనల్ అజ్మీర తుకారాం అధికారులను ఆదేశించారు. సింగరేణి జీఎం కార్యాలయంలో సోమవారం వివిధ గనుల సంక్షేమాధికారులు, ఓఎస్, పీఓఏలతో సమీక్ష నిర్వహించారు. టైమ్ రేటెడ్ ప్రమోషన్లు, టర్మినల్ బెనిఫిట్స్, కారుణ్య నియామక ఉత్తర్వులు అందజేయాలని, రామప్ప కాలనీలో నిర్మించిన 994 క్వార్టర్స్‌ను కార్మికులకు కేటాయించుటకు చర్యలు తీసుకోవాలన్నారు. పెండింగ్‌లోని ఉన్న ప్రమోషన్‌లను సత్వరమే భర్తీ చేసేందుకు చర్యలు చేపట్టాలన్నారు. ఈ సమీక్షలో పర్సనల్ మేనేజర్ శివకేశవరావు, క్రాంతికుమార్, ఏఎస్ఓ డి సంజీవరావు పాల్గొన్నారు.



## కానూరి స్ఫూర్తి కళాకారులకు ఆదర్శం

కురవి, ఏప్రిల్10, ప్రభాతవార్త



కానూరి వెంకటేశ్వర్‌రావు జీవితం నేటి ప్రజా కళాకారులకు ఎంతో ఆదర్శం అని పిడిఎస్‌యు జిల్లా ప్రధానకార్యదర్శి బానోత్ దేవేందర్ అన్నారు. సోమవారం ఆయన వర్ధంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ప్రజాగేయ రచయిత, వామపక్ష ఉద్యమాలకు, ప్రజాపోరాటాలకు కానూరి పాటలు ప్రాణం అన్నారు. ఈ ప్రజావ్యతిరేక పాలనపై రాజీలేని పోరాటాలు నిర్వహించాలని అప్పుడే కానూరి తాతకు మనం ఇచ్చే ఘనమైన నివాళి అన్నారు.

## ఆలయ కమిటీ చైర్మన్ పదవి దళితులకు కేటాయించాలి



కురవి, ఏప్రిల్10, ప్రభాతవార్త

భద్రకాళి సమేత వీరభద్రస్వామి ఆలయ కమిటీ చైర్మన్ పదవిని ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన వారికి కేటాయించాలని బహుజనసమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షుడు తేజావత్ అభినాయక్ డిమాండ్ చేశారు. ఓసిలకు 12సార్లు, బిసిలకు ఒకసారి, ఎస్టీలకు నాలుగు సార్లు ఆలయ చైర్మన్ పదవి ఇచ్చారని ఎస్సీలకు ఒక్కసారి కూడా పదవి ఎందుకు ఇవ్వలేదని ప్రశ్నించారు. ఈసారి ఎస్సీవర్గానికి చెందిన వారికి చైర్మన్ పదవి ఇచ్చి ఎమ్మెల్యే రెడ్యానాయక్ తన చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని లేనిపక్షంలో ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు తగరం నాగన్న, ఐతం ఉపేందర్, మేడి రాములు, శ్రీను, చింటూ, ప్రేమ్‌కుమార్, ఎలేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పథకాలు ప్రజలకు అందాలి -నాయకులు సమష్టిగా పనిచేయాలి

-ఎంపి మాలోతు కవిత



డోర్నకల్, ఏప్రిల్10, ప్రభాతవార్త

ప్రభుత్వం అమలుచేస్తున్న పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు నాయకులు, కార్యకర్తలు సమిష్టిగా పనిచేయాలని మహబూబాబాద్ ఎంపి మాలోతు కవిత అన్నారు. సోమవారం డోర్నకల్‌లో జరిగిన ఆత్మీయ సమ్మేళనంలో ఎమ్మెల్యే రెడ్యానాయక్, జిల్లా పరిశీలకులు పురాణం సతీష్‌తో కలసి మాట్లాడారు. ఈ ఆత్మీయ సమ్మేళనంలో నాయకులందరు సొదరబావంతో కలసిమెలసి పనిచేయాలని సూచించారు. ప్రభుత్వంపై ప్రతిపక్షాలు చేస్తున్న విమర్శలను తిప్పికోట్టాలన్నారు. దేశంలో ఎక్కడలేనివిధంగా అనేక రైతుసంక్షేమ పథకాలను ప్రవేశపెట్టారని అదిచూసి ఓర్వలేని పార్టీలు తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని ఆరోపించారు. తెలంగాణ వచ్చాక రైతులకు కరెంట్, నీటి కష్టాలు పూర్తిగా తొలగిపోయాయన్నారు. తెలంగాణను చూసి ఇతర రాష్ట్రాల వారు ఆ రాష్టాలల్లో కూడా పథకాలను ప్రవేశపెడుతున్నారని అన్నారు. కొన్నిపార్టీలు ఎలాంటి అభివృద్ధి చేయకుండా సిఎం కేసీఆర్‌పై తప్పుడు ప్రచారం చేస్తున్నారని అలాంటి వారికి రాబోయే ఎన్నికల్లో తగినగుణపాఠం చెప్పాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి బాలునాయక్, జెడ్పిటిసి కమల రామనాథం, మార్కెట్ చైర్మన్ విద్యాసాగర్, మండలపార్టీ అధ్యక్షుడు నున్న రమణ, చైర్మన్ వీరన్న, వైస్‌చైర్మన్ కోటిలింగం, సర్పంచ్ సమ్మిరెడ్డి, సొసైటి చైర్మన్ బిక్షంరెడ్డి, సతీష్, వెంకన్న, నున్న మల్లిఖార్జున్, సత్తిరెడ్డి, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

## మా భూములను బలవంతంగా లాక్కొవద్దు



మరిపెడ, ఏప్రిల్10, ప్రభాతవార్త

పూర్వకాలం నుండి వంశ పారంపర్యంగా వ్యవసాయం చేసుకుంటూ వస్తున్న మా భూమిని కొంతమంది ధౌర్జన్యంగా లాక్కుంటున్నారని గిరిజన రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సోమవారం మున్సిపాలిటీ కేంద్రంలో బీచ్‌రాజుపల్లి శివారు జరుపులతండావాసులు జరుపుల వెంకన్న, రమేష్, కాంతి, రవి, బుజ్జి విలేఖరుల సమావేశంలో మాట్లాడారు. తండాలో సుమారు 60సంవత్సరాల క్రితం మా తాత జర్పుల జ్యత్య నూకల రఘునాథ్‌రెడ్డి వద్ద సర్వే నెంబర్44,50లో ఐదు ఎకరాల భూమిని కొనుగోలు చేసి వ్యవసాయం చేసుకుంటున్నామన్నారు. పదిరోజుల క్రితం కొంతమంది వచ్చి దౌర్జన్యంగా మా భూమిలో ఫిన్సింగ్ వేయించారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. సంబంధిత అధికారులు స్పందించి మా భూమిని మాకు ఇప్పించి న్యాయం చేయాలని కోరారు. ఇట్టి భూమిపై నూకల నరేష్‌రెడ్డిని వివరణ కొరగా నూకల రఘునాథ్‌రెడ్డి గిరిజనులకు అమ్మిన భూమి రెండు ఎకరాలకు ఐదు ఎకరాలు అక్రమంగా పట్టా చేయించుకున్నారని అన్నారు.

## కంటివెలుగు గొప్ప అవకాశం

మహబూబాబాద్ రూరల్, ఏప్రిల్10, ప్రభాతవార్త



కంటి సమస్యతో బాధపడుతున్న ప్రతి ఒక్కరికి కంటివెలుగు గొప్ప అవకాశం అని వైస్ ఎంపిపి ఎల్ది మల్లయ్యగౌడ్ అన్నారు. సోమవారం మండలంలోని అమనగల్ గ్రామశివారు బలరాంతండా గ్రామ పంచాయతీ రైతువేధికలో కంటివెలుగు కార్యక్రమాన్ని సర్పంచ్ ఇస్లావత్ నీలవేణితో కలసి ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ప్రతిఒక్కరిలో కంటి సమస్య ఉన్నట్లైతే ఇలాంటి శిభిరాలను ఉపయోగించుకొని వైద్యాన్ని పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ లకావత్ వీరన్న, వార్డు సభ్యులు బానోత్ వీరన్న, పంచాయతీ కార్యదర్శి నరేష్, ఏఎన్ఎం విజయ, అంగన్‌వాడీ, ఆశా కార్యకర్తలు ఎల్ది నాగలక్ష్మి, పుష్పకుమారి, యాకమ్మ, ఉపేంద్ర, శారధ,సిబ్బంది తదితరులు ఉన్నారు.

## మాటలకే బీఆర్ఎస్ ప్రభుత్వం -తండాలల్లో అభివృద్ధి శూన్యం



మహబూబాబాద్ రూరల్, ఏప్రిల్10, ప్రభాతవార్త

రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు మాటలతోనే ఎనమిదిన్నర సంవత్సరాలు పరిపాలన సాగిస్తున్నారని ఇప్పటికీ గ్రామ, తండాలల్లో అభివృద్ధి అంతంత మాత్రంగానే జరిగిందని సిపియం మండల కార్యదర్శి దుడ్డెల రాంమూర్తి విమర్శించారు. సోమవారం మల్యాల గ్రామశివారు లక్ష్మితండా గ్రామపంచాయతీ పరిధిలోని రేకులతండాలో అధ్వాన్నంగా ఉన్న రోడ్లను నాయకులతో కలసి పరిశీలించారు. తండాలో మిషన్ భగీరథ నీళ్ల ట్యాంక్ ఉన్నప్పటికీ ప్రజలకు ఉపయోగం లేకుండా ఉందని, పగిలిన నీటి పైప్‌లను మరామత్తులు చేయక నీరు వృద్ధాగా పొతుందని పట్టించుకునే నాధుడే లేడన్నారు. గ్రామపంచాయతీ పాలక వర్గం నిర్లక్ష్యం వలన సమస్యల వలయంలో తండా ఉందని ఆరోపించారు. ఇప్పటికైనా అధికారులు ప్రజల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వెలిశాల సుధాకర్, చేపూరి గణేష్, ఆంగోతు రవి, లచ్చు, శంకర్, రమేష్, రంగ్య, వీరన్న, సురేష్, సంధ్య ఉన్నారు.

# మహబూబాబాద్ వార్త



మహబూబాబాద్, తొర్రూరు

## స్నేహితురాలి కుటుంబానికి ఆర్థికసాయం



మహబూబాబాద్, ఏప్రిల్10, ప్రభాతవార్త

సొంతమనుషులనే పట్టించుకొని ఈ రోజుల్లో స్నేహితురాలి భర్త అనారోగ్యంతో చనిపోగా ఆమె కుటుంబానికి స్నేహితులు ఆర్ధికసాయం చేసిన సంఘటన సోమవారం మండలంలోని పర్వతగిరి గ్రామంలో చొటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే.. జయ్యారం గ్రామానికి చెందిన పద్మ చిన్నగూడూరులో ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 1987-88లో పదొవ తరగతి వరకు విద్యభ్యాసం పూర్తిచేసింది. విద్యాబ్యాసం పూర్తి అవగానే ఆమెకు పర్వతగిరి గ్రామానికి చెందిన నర్సయ్యతో వివాహం జరిగింది. ఈ క్రమంలో వారికి ఇద్దరు కుమారులు, ఒక కుమార్తె జన్మించారు. జీవితం సజావుగా సాగుతున్న క్రమంలో విది వక్రీకరించడంతో ఆమె భర్త నర్సయ్య అనారోగ్యంతో బాధపడుతూ ఇటీవల మరణించాడు. విషయం తెలుసుకున్న తొటి క్లాస్‌మెట్స్ వివిధ రంగాల్లో పనిచేస్తున్న వారందరు కలసి ఆమెకు ఆర్ధికసహాయంగా రూ.29వేలు ఇచ్చారు. ఆమె కుటుంబానికి ప్రగాఢ సానుభూతి వ్యక్తంచేస్తూ ఎప్పుడు అండగా ఉంటామని హామి ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గాడిపెల్లి శ్రీహరిగౌడ్, కిష్టునాయక్, శ్రీలతగౌడ్ తదితరులు ఉన్నారు.

## సామాజిక న్యాయం కోసం పోరాడాలి



మహబూబాబాద్, ఏప్రిల్10, ప్రభాతవార్త

డాక్టర్ బిఆర్ అంబేద్కర్, మహాత్మజ్యోతిబాపులే స్ఫూర్తితో సామాజిక న్యాయం కోసం ప్రతి ఒక్కరు పోరాడాలని తెలంగాణ గిరిజన సామాజిక చైతన్యవేధిక రాష్ట్ర అధ్యక్షుడు గుగులోతు కిషన్‌నాయక్ అన్నారు. సోమవారం మాట్లాడుతూ.. పూలే భారతదేశంలో సామాజిక విప్లవానికి పునాదివేసిన గొప్ప సంఘసంస్కర్త అని, మహిళల అభ్యున్నతికి కోసం కృషిచేసిన మహనీయుడని కొనియాడారు. అదేవిధంగా డాక్టర్ బిఆర్ అంబేద్కర్ అణిచివేతతోనే అక్షరం నేర్చుకొని ప్రపంచ మేధావిగా పెరు తెచ్చుకొని భారత రాజ్యాంగంలో దళిత, గిరిజన, బడుగు, బలహీన వర్గాలకు హక్కులు, చట్టాలు, స్వేచ్చా, సమానాత్వం కల్పించారన్నారు. అనంతరం అంబేద్కర్, పూలే జీవిత చరిత్ర పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పిఎస్ జాతీయ కార్యదర్శి గుగ్గీళ్ల పీరయ్య, దుడ్డెల రాంమూర్తి, పివైఎల్ నాయకులు పైండ్ల యాకయ్య, ఎండి రజియా, సరిత, చంద్రకళ, కైక, రమ,పద్మ, బీమానాయక్ పాల్గొన్నారు.

## ప్రతి సమస్యను పరిష్కరిస్తా: ఎమ్మెల్యే

మహబూబాబాద్, ఏప్రిల్10, ప్రభాతవార్త



మున్సిపాలిటీలోని ప్రతి సమస్యను పరిష్కరిస్తానని ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్ అన్నారు. సోమవారం 15, 32వార్డులలో పర్యటించి ప్రజల సమస్యలు తెలుసుకున్నారు. రూ.50లక్షలతో కాలనీల్లో అవసరమగు పనులను గుర్తించి చేయాల్సిన అభివృద్ధి పనులను ఎంపిక చేయడం జరిగిందన్నారు. రానున్న రోజుల్లో మున్సిపాలిటీని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్ది రాష్టంలోనే మొదటిస్థానంలో నిలిచేలా చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ డాక్టర్ రామ్మోహన్‌రెడ్డి, వైస్‌చైర్మన్ ఎండి ఫరీద్, గద్దె రవి, గోగుల రాజు, చిట్యాల జనార్ధన్, స్థానిక వార్డు కౌన్సిలర్లు బత్తుల సరస్వతి, సారయ్య, కర్పూరపు పద్మ, నాయకులు గోపి, రాజ్‌కుమార్, ఎల్లయ్య, రఘు, పట్టణ బీఆర్ఎస్ నాయకులు, పాల్గొన్నారు.

# తొర్రూరు వార్త

## పంట సాగులో యాజమాన్య పద్ధతులు

నర్సింహులపేట, ఏప్రిల్ 10, ప్రభాతవార్త



పంటల సాగులో నూతన యాజమాన్య పద్ధతులు పాటిస్తే అధిక దిగుబడులు సాధించవచ్చునని మల్యాల కృషి విజ్ఞాన కేంద్రం ప్రోగ్రాం కోఆర్డీనేటర్ మాలతీ, శాస్త్రవేత్త కిషోర్ కుమార్, క్రాంతి అన్నారు. సోమవారం మండలంలోని పడమటిగూడెం గ్రామంలో వేరుశనగ పంటను పరిశీలించిన అనంతరం వారు మాట్లాడుతూ...ప్రస్తుతం వేరుశనగ పంటలో ఆకుముడుత పురుగును గుర్తించడం జరిగిందన్నారు. దీని నివారణకై క్లోరొపాస్ మందును పిచుకారీ చేయాలన్నారు. పంటసాగు చేసిన 45 రోజుల తరువాత ఎకరాకి 2వందల కిలోల జిప్సం వేయాలని, 7 నుండి 10 రోజులకోసారి నీటిని అందించాలన్నారు. అనంతరం గ్రామంలో సాగుచేసిన 50మంది రైతులకు ఎకరాకి 2వందల కిలోల చొప్పున జిప్సం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ జొన్నలగడ్డ యాదలక్ష్మి, మండల వ్యవసాయ అధికారి రామకృష్ణ, ఏఈఓ కరిష్మా, మౌనిక తదితరులు పాల్గొన్నారు.

## వృద్ధులకు బ్లాంకెట్స్ పంపిణీ

తొర్రూరు రూరల్, ఏప్రిల్ 10, ప్రభాతవార్త



లయన్స్‌క్లబ్ టీచర్స్ తొర్రూరు అధ్యక్షుడు రాయిపెల్లి యాకయ్య ఆధ్వర్యంలో మండలంలోని హరిపిరాల గ్రామంలో వృద్ధులకు లయన్ పుట్ట హరికిషన్ సహకారంతో బ్లాంకెట్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి హాజరైన ఎంపిటిసి వల్లపు గోపమ్మ మాట్లాడుతూ.. ఒక వైపు పేద పిల్లలకు నాణ్యమైన విద్యను అందిస్తూ మిగతా సమయంలో సామాజిక సేవచేయడం హర్షించదగ్గ విషయం అన్నారు. ఈ కార్యక్రమంలో చార్టర్ అధ్యక్షుడు ఉపేందర్, సురేష్, శ్రీనివాసరెడ్డి, ఉప్పలమ్మ, తోట మురళి, బుచ్చిరాములు, తోట రమేష్, ఇల్లందుల శ్రీనివాస్, దేవయ్య తదితరులు పాల్గొన్నారు.

## బహిరంగ మల,మూత్ర విసర్జనను నివారిద్దాం

తొర్రూరు రూరల్, ఏప్రిల్ 10, ప్రభాతవార్త

బహిరంగ మలమూత్ర విసర్జనను నివారించాలని, దానిపై అన్ని గ్రామాల్లో మరింత కృషిజరుగాలని ఎంపిపి తూర్పాటి చిన్న అంజయ్య అన్నారు. సోమవారం స్వచ్ఛభారత్ పేస్-2లో భాగంగా గ్రామాల్లో పారిశుద్ధ్య నివారణ, పరిశుభ్రతపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో సింగారపు కుమార్, ఎంపివో గౌస్, ఎంపివో పార్థసారథి, ఆదాం, శ్రావణ్, రవికుమార్, సర్పంచ్‌లు, అంగన్వాడి టీచర్లు, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## 10వ తరగతి పరీక్ష కేంద్రాల ఆకస్మిక తనిఖీ

వెల్గటూర్,ప్రభాతవార్త :

జగిత్యాల జిల్లా వెల్గటూర్,ఎండపల్లి మండలాల్లోని టిఎస్ మోడల్ స్కూల్ కుమ్మరిపెల్లి ఈ మూడు పదవ తరగతి పరీక్ష కేంద్రాలను రాష్ట్ర పరీక్షల పరిశీలకులు ఎగ్గడి ఉషారాణి సోమవారం తనిఖీ చేశారు.పరీక్ష కేంద్రాలలో విద్యార్థులకు ఏర్పాటు చేసిన వసతులను పరిశీలించారు.పాఠశాలలోని రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించి విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా చూసుకోవాలని చీఫ్ సూపరిండెంట్లకు ఎఎన్ఎంలు చికిత్స చేయాలని అన్నారు.పరీక్ష కేంద్రం చుట్టు 144 సెక్షన్ ఉన్నందున హాల్లోకి ఎవరినీ అనుమతించవద్దని ఎస్కార్డ్‌లకు ఆమె సూచించారు.పరీక్ష కేంద్రాల నిర్వహణ పట్ల సంతృప్తిని వ్యక్తం చేశారు.ఆమె వెంట మండల విద్యాధికారి బత్తుల భూమయ్య ఉన్నారు.కాగా ఎండపల్లి పరీక్ష కేంద్రంలో సిఎస్‌గా బి.తిరుమల,వెల్గటూర్ పరీక్ష కేంద్రంలో సిఎస్‌గా నర్సింగ్,టిఎస్ మోడల్ స్కూల్ కుమ్మరిపెల్లి కేంద్రంలో కె.శారదా విధులు నిర్వహిస్తున్నారు.

## కంటివెలుగును సద్వినియోగం చేసుకోవాలి

దంతాలపల్లి, ఏప్రిల్10, ప్రభాతవార్త



కంటివెలుగు శిభిరాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని ఎంపిపి ఒలాద్రి ఉమమల్లారెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని రామానుజాపురం గ్రామంలో కంటివెలుగు శిభిరాన్ని ఆయన ప్రారంభించాడు. ప్రతి ఒక్కరు కంటి పరీక్షలు చేయించుకొని ఉచితంగా ఇస్తున్న కంటి అద్దాలను పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యురాలు స్పందన, సర్పంచ్ నాగయ్య, ఉపసర్పంచ్ యాదయ్య, సిహెచ్‌వో బాలాజి, చలపతిరావు, సుమతి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## చికిత్స పొందుతూ కౌలురైతు మృతి

దంతాలపల్లి, ఏప్రిల్10, ప్రభాతవార్త



మండంలోని బొడ్లాడగ్రామంలో సందీప్(18)ఈ నెల 8న పొలం పనుల నిమిత్తం అదేగ్రామానికి చెందిన నరేందర్ తోటలో పనులు ముగించుకొని బోజన సమయంలో ఇంటికి వస్తుండగా రెండు ఎడ్లు పోట్లాడుకుంటూ సందిప్‌కు తగలగడంతో తీవ్ర గాయాలయ్యాయి. దీంతో ఎంజిఎంకు తరలించగా చిక్సిత పొందుతూ సోమవారం మరణించాడు. ఎస్సై జగదీష్ కేసునమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## నాణ్యమైన విద్యుత్ అందించడమే ప్రభుత్వ లక్ష్యం

తొర్రూరు రూరల్, ఏప్రిల్ 10, ప్రభాతవార్త



ప్రజలకు పూర్తిస్థాయిలో నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయడమే లక్ష్యంగా రాష్ట్రప్రభుత్వం పనిచేస్తుందని ఎంపిపి తూర్పాటి చిన్నఅంజయ్య, జెడ్పిటిసి మంగళపల్లి శ్రీనివాస్‌లు అన్నారు. రాష్ట్ర మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు సహకారంతో మండలంలోని పొలెపల్లి గ్రామానికి రూ.1.90కోట్ల నిధులతో 33/11 కేవీ విద్యుత్ సబ్‌స్టేషన్ మంజూరు చేయడాన్ని హర్షిస్తూ సోమవారం సిఎం కేసీఆర్, మంత్రి దయాకర్‌రావుల చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పసుమర్తి సీతారాములు, మండల కో ఆప్షన్ సభ్యులు అంకూష్, ఉపసర్పంచ్ గజ్జిరాజు, యాకన్న, రవి, రామూర్తి, సోమన్న, భాస్కర్, రవీందర్, మహేష్, రామస్వామి, సోమలింగం, సైదులు, వెంకన్న, పాండు తదితరులు పాల్గొన్నారు.

## దోబి గట్లను మోతెకు మార్చాలని ఎమ్మెల్యేను కలిసిన రజక సంఘం నాయకులు

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :

జగిత్యాల పట్టణంలో చింతకుంటకు కేటాయించిన దోబి ఘాటును మోతెకు మార్పు చేయాలని ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ ఎమ్మెల్యే క్వార్టర్స్‌లో కలిసి వినతిపత్రాన్ని అందజేసిన రజక సంఘ సభ్యులు.సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే దోబి ఘాట్ స్థలం మోతెకు మార్పు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు ఆవారి శివ,కేసరి బాబు,రజక సంఘం అధ్యక్షులు రాజు,తదితరులు పాల్గొన్నారు.

## పేదలకు ఇండ్ల స్థలాలు కేటాయించాలి

నెల్లికుదురు, ఏప్రిల్ 10,ప్రభాతవార్త

మండల కేంద్రంలో ఉండబడిన ప్రభుత్వ భూమిలో పేదలకు ఇండ్ల



స్థలాలు పంపిణీ చేయాలని సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో స్థానిక తహశీల్దార్ కార్యాలయం ముందు సోమవారం ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి పెరుమాండ్ల తిలక్‌బాబు మాట్లాడుతూ...మండల కేంద్రంలో ఎకరాలకొద్ది ప్రభుత్వ భూములు ఉన్నా, ప్రభుత్వం పేదలకు పంచకుండా నిర్లక్ష్యం వహిస్తుందన్నారు. ప్రస్తుతం సిపిఎం పేదలకు ఇండ్ల స్థలాలు ఇవ్వాలని పోరాడుతన్న మండల కేంద్రంలోని 317సర్వే నెంబర్‌లో గత 20సంవత్సరాల క్రితమే పేదలు గుడిసెలు వేసుకోగా ప్రభుత్వం ఖాళీ చేయించి స్వాధీనం చేసుకుందన్నారు.

అలాంటప్పుడు కొత్తగా పట్టాలు ఎక్కడినుండి వచ్చాయన్నారు. ఇప్పటికైన అక్రమంగా పట్టాలు చేసిన అధికారులను గుర్తించి వారిపై చర్య తీసుకోవాలని, 317ను సర్వే నిర్వహించి పేదలకు పంచాలన్నారు. 317సర్వే నెంబర్‌కు సంబందించిన విషయంలో మండల అధికారులు నిమ్మకునీరెత్తినట్లు ఉంటున్నారన్నారు.సిపిఎం ఆధ్వర్యంలో భూపోరాటం చేస్తామని హెచ్చరించారు.ఈ ధర్నా కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి ఇసంపెల్లి సైదులు, నాయకులు బొల్లం ఎల్లయ్య, జెల్ల వీరెంకులు, తోట నర్సయ్య, బాణాల బిక్షపతి,కోంరయ్య, వెంకన్న, మెర్గు మహేష్, గుండ్ల బిక్షపతి, గుగులోతు రాము, ఆగయ్య తదితరులు పాల్గొన్నారు.

## నీటి సమస్య తలెత్తకుండా చూస్తాం

తొర్రూరు రూరల్, ఏప్రిల్ 10, ప్రభాతవార్త



తొర్రూరు మున్సిపాలిటీలో నీటి సమస్య తలెత్తకుండా అన్ని చర్యలు తీసుకుంటామని మున్సిపల్ కమీషనర్ సింగారపు కుమార్ అన్నారు. సోమవారం పట్టణంలోని పగిలిన మంచినీటి పైప్‌లైన్‌కు మరామత్తులు చేపట్టారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. రానున్న వేసవిని దృష్టిలో పెట్టుకొని పురపాలిక పరిధిలో నీటి ఎద్దడి సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకుంటామన్నారు. ఆయన వెంట మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ ఎన్నమనేని శ్రీనివాస్‌రావు, శానిటరి ఇన్‌స్పెక్టర్ దేవెందర్, మహేందర్, కుమార్, యాకయ్య, పృద్వి తదితరులు పాల్గొన్నారు.

## గీత కార్మికుడికి రూ.10 వేలు ఆర్థిక సహాయం

సారంగాపూర్,ప్రభాతవార్త :

జగిత్యాల జిల్లా సారంగాపూర్ మండలంలోని రెచపల్లి గ్రామానికి చెందిన రంగు శంకరయ్య ఇటీవల ప్రమాదవశాత్తు తాటి చెట్టు మీద నుంచి పడి గాయలయ్యాయి.సోమవారం అతని భార్య లక్ష్మికి గౌడ సంఘం తరపున పది వేల రూపాయలు ఇచ్చినారు.ఈ కార్యక్రమంలో మండల గౌడ సంఘం అధ్యక్షులు మోత్కూరి ప్రసాద్‌గౌడ్, గ్రామ గౌడ్ సంఘం అధ్యక్షులు జోగినపెల్లి శ్రీనివాస్ గౌడ్, ఉపాధ్యాక్షులు మో త్కూరి సత్యనారాయణగౌడ్, సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# ఆదివాసీలకు అండగా కాంగ్రెస్

**గూడూరు, ఏప్రిల్ 10, ప్రభాతవార్త**

ఆదివాసీలకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని మాజీ కేంద్ర మంత్రి పోరిక బలరాంనాయక్, ఎఐసిసి ఆదివాసీ వైస్‌చైర్మన్ తేజావత్ బెల్లయ్యనాయక్‌లు అన్నారు. మండలంలోని దొరవారి తిమ్మాపురం, సరస్వతినగర్, ఊట్ల, సురేష్‌నగర్ గ్రామాలలో సోమవారం నిర్వహించిన హాత సేహాత్‌జోడో కార్యక్రమంలో వారు మాట్లాడారు. తొలుత దొరవారి తిమ్మాపురం గ్రామాన్ని సందర్శించిన నాయకులు అక్కడి ఆంజనేయస్వామి గుడి వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. గ్రామంలో పర్యటించిన నాయకులు గ్రామస్తులతో మాట్లాడి వారి సమస్యలు తెలుసుకున్నారు. అడవుల అభివృద్ధి పేరుతో అధికారులు తమను గ్రామం ఖాళీ చేయించే ప్రయత్నం చేస్తున్నారని గ్రామస్తులు చెప్పడం తో బలరాంనాయక్ వారికి ధైర్యం చెప్పారు. గ్రామస్తులకు తమ పార్టీ అండగా నిలబడుతుందని హామీ ఇచ్చారు. గ్రామంలో ఉన్న ఒకేఒక బోర్‌వెల్‌తో ఇబ్బంది పడుతున్నామని చెప్పడంతో కాం గ్రెస్ పార్టీ తరపున గ్రామంలో మరో బోర్ వేయిస్తామని చెప్పారు. వచ్చే ఎన్నికల్లో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని ఆదివాసీ, గిరిజనుల సమస్యల పరిష్కారానికి తమ ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. గ్రామాల అభివృద్ధికి కావాల్సిన అన్ని చర్యలు చేపడుతుందన్నారు. కేంద్రంలోని బిజెపి, రాష్ట్రంలోని బిఆర్ఎస్ ప్రభుత్వాలు ప్రజా వ్యతిరేక విధానాలను కొనసాగిస్తున్నాయని, ఆ పార్టీలకు బుద్ధి చెప్పాల్సిన సమయం ఆసన్నమైందన్నారు.



జోడోయాత్ర సందర్భంగా రాహుల్‌గాంధీ సందేశంతో కూడిన కరపత్రాలను గడపగడపకు పంచిపెట్టారు. కాంగ్రెస్‌పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పార్టీ వ్యవహారాల ఇంచార్జి ఎడవెల్లి కృష్ణ, మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షరాలు రాధ, ఒబిసి సెల్ అధ్యక్షుడు మేకల వీరన్న, బ్లాక్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు నూనవాత్ రమేష్, కత్తి స్వామి, అమరేందర్‌రెడ్డి, పిఎసిఎస్ వైస్‌చైర్మన్ శ్రీనివాసరెడ్డిలతో పాటు పలవురు ఆ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## ఉత్తర పోరుకు తరలివచ్చిన ప్రజలు



**చెన్నారావుపేట, ఏప్రిల్ 10, ప్రభాతవార్త**

బిఆర్ఎస్ పార్టీ కేంద్రంపై చేపట్టిన ఉత్తర పోరుకు ప్రజలు తరలివచ్చారు. జాతీయ ఉపాధిహామి పథకాన్ని వ్యవసాయ రంగానికి అనుసంధానం చేయాలంటూ గత కొద్ది రోజుల నుండి పోస్టుకార్డు ఉద్యమం కొనసాగుతుంది. ఇందులో భాగంగా నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి ఆదేశాల మేరకు మండల కేంద్రం చెన్నారావుపేటలో మండల పార్టీ కన్వీనర్ కంది కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో పోస్టుకార్డు ఉద్యమాన్ని చేపట్టారు. ఇందుకు నాయకులు, కార్యకర్తలు, రైతు కూలీలు, మహిళలు తరలిరాగా వారంతా తమ తమ అడ్రస్‌తో కేంద్రానికి పోస్టు కార్డు వ్రాసి స్థానిక తపాలా బాక్స్‌లో వేశారు. ఈ సందర్భంగా కృష్ణారెడ్డి మాట్లాడుతూ జాతీయ ఉపాధిహామి పథకం గ్రామాణ ప్రాంతాల్లో ఎంతో మంది ప్రజలకు ఉపయోగపడుతుందన్నారు. అలాంటి పథకాన్ని నేరుగా వ్యవసాయ రంగానికి అనుసంధానం చేయాలన్నారు. కేంద్రం దిగివచ్చేంత వరకు పోస్టుకార్డు ఉద్యమం కొనసాగుతుందన్నారు. రానున్నరోజుల్లో ఉద్యమాన్ని ఉదృతం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కుండె మల్లయ్య, జడ్పి కోఆప్షన్ సభ్యుడు ఎండి.రఫి, జున్నుతుల మహేందర్‌రెడ్డి, కంది కృష్ణచైతన్య, శ్రీధర్‌రెడ్డి, కుమారస్వామి, సతీష్, లింగయ్య, సుదర్శన్‌రెడ్డి, మహిళలు పాల్గొన్నారు.

## విద్యార్థులు ఉన్నత స్థాయిలో రాణించాలి

**-మొగుళ్లపల్లి ఎస్ఐ జాడీ శ్రీధర్**

**మొగుళ్లపల్లి, ఏప్రిల్ 10, ప్రభాతవార్త**

విద్యార్థులు భవిష్యత్‌లో ఉన్నత చదువులు చదివి అత్యున్నత స్థానం సంపాదించి తల్లిదండ్రులకు గురువులకు పేరు తేవాలని మొగుళ్లపల్లి ఎస్ఐ జాడీ శ్రీధర్ అన్నారు. సోమవారం మండలకేంద్రంలోని కేశవ స్కూల్ విద్యార్థులు పోలీస్ వ్యవస్థ అవగాహన కోసం నూతన పోలీస్ స్టేషన్‌ను సందర్శించారు. ఈసందర్భంగా విద్యార్థులు నూతన పోలీస్ స్టేషన్‌లోని విభాగాలను సందర్శించారు. ఎస్ఐ చెప్పిన విధానాలకు విద్యార్థులు సంతోషం వ్యక్తం చేశారు. ఏఎస్ఐ రత్నం, సారగంపాణి, పోలీస్ సిబ్బందితో పాటు పాఠశాల ప్రిన్సిపాల్ గుండారపు రమేష్, కరస్పాండెంట్ సిందే భుజంగరావు, డైరెక్టర్ చిలుకమారి రజిత సదానందం, ఉపాధ్యాయులు స్వప్న, సంధ్య, అనిత,పాల్గొన్నారు.

## పరీక్ష రాస్తున్న విద్యార్థులకు మజ్జిగ ప్యాకెట్లు అందించిన శ్రీ రామకృష్ణ సేవ ట్రస్ట్



**మంగపేట రూరల్ ప్రభాతవార్త:**

మంగపేట మండలం రాజుపేట జడ్పీఎస్ఎస్ పాఠశాలలో వేసవికాలంలో మండుతున్న ఎండల తీవ్రత దృష్ట్యా 10వ తరగతి పరీక్షలు రాస్తున్న విద్యార్థులకు సోమవారం శ్రీరామకృష్ణ సేవా ట్రస్ట్ చైర్మన్ బాడిశ నాగ రమేష్ ఆదేశాల మేరకు 10వ తరగతి విద్యార్థులకు చల్లని మజ్జిగ ప్యాకేట్స్‌ను ట్రస్ట్ సభ్యులు అందజేశారు. ఈ సందర్భంగా రామకృష్ణ ట్రస్ట్ ద్వారా మజ్జిగను విద్యార్థులకు అందజేసినందుకు గాను ఉపాధ్యాయులు శ్రీరామకృష్ణ సేవా ట్రస్ట్ వారికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు బాడిశ ఆదినారాయణ, ఇందారపు రమేష్, మునిగెల మహేష్, గుమ్మల పుష్పంత్, మాటూరి లోకేష్, తేజ, కనుకుంట్ల నాగరాజు, డిజే వెంకట్, ఉండవల్లి వెంకట రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ మండల వర్కింగ్ కమిటీ అధ్యక్షుడిగా సాంబశివరావు

**మంగపేట రూరల్ ప్రభాతవార్త:**



మంగపేట మండలంలోని కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది. కమిటీలో భాగంగా మండల వర్కింగ్ కమిటీ అధ్యక్షులుగా రమణక్కపేట గ్రామానికి చెందిన కొంకతి సాంబశివరావును నియమించారు. ఈ సందర్భంగా కొంకతి సాంబశివరావు మాట్లాడుతూ.. నాపై ఎంతో నమ్మకంతో నా యొక్క పూర్తి సహకారాన్ని పార్టీకి అందించాలని ఎంతో నమ్మకంతో నాపై ఇంతటి బాధ్యతను అప్పగించిన కాంగ్రెస్ పార్టీ జాతీయ మహిళా ప్రధాన కార్యదర్శి, ములుగు ఎమ్మెల్యే డాక్టర్ సీతక్కకు కృతజ్ఞతలు తెలియజేస్తూ, నాపై పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెట్టుకుంటానని, పార్టీ ఆదేశాల మేరకు పని చేస్తానని, పార్టీ నియమ నిబంధనలకు లోబడి వ్యవహరిస్తానని అన్నారు. అదేవిదంగా మండల నాయకత్వానికి కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నాను అని అన్నారు.

## వివిధ శాఖల అధికారులతో పీవో సమీక్షా సమావేశం



**ఏటూర్‌నాగారం, ఏప్రిల్ 10,ప్రభాతవార్త:**

ఐటిడిఏ పరిధిలో జరుగుతున్న వివిధ పనుల పురోగతిపై పలు శాఖల అధికారులతో సోమవారం పీవో సమీక్షా సమావేశం నిర్వహించారు. గిరిజన సంక్షేమ విద్యా సంస్థల మరమ్మతుల పనులు, బీటి రోడ్ల పనులు, గ్రామ పంచాయతీ భవనాలు, తదితర భవనాలు, మన ఊరు - మన బడి పనులు, మరియు గిరిజన భవనాల నిర్మాణాలు, గురుకుల ఆశ్రమ పాఠశాలల పనులు, సబ్ సెంటర్‌లు, మోడల్ అంగన్‌వాడీ మరమ్మతుల పనులు పరోగతిపై వివరాలను అడిగి తెలుసుకున్నారు. గిరిజన ఆశ్రమ పాఠశాలు, హాస్టల్లలో ప్లాస్టిక్ కులాయిలను ఎట్టి పరిస్థితులలో ఉపయోగించవద్దని, స్టెయిన్‌లెస్ స్టీల్ ట్యాప్‌లను ఉపయోగించాలని, నిరంతరం నీటి సరఫరా, కిటికీలకు మెస్‌లు బిగించాలని, మే నలాఖరులోగా గ్రౌండింగ్ పనులను పూర్తి చేయాలని, మంజూరైన రోడ్ల పనులను వర్షాకాలానికి ముందస్తుగానే పూర్తి చేయాలని, టెండర్ ప్రక్రియను ఖరార్ చేయడానికి పెండింగ్‌లో ఉన్న పనులను ఎస్ఇ ఆఫీస్, లేదా సిఈ కార్యాలయాలతో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సమన్వయం చేసుకోవాలని పీఓ సూచించారు. మోడల్ అంగన్‌వాడీ కేంద్రాల పుణరుద్ధరణ పూర్తయినందున సంక్షేమ శాఖకు అప్పగించేందుకు ఏఈలందరూ మరో సారి ధృవీకరించానలి పీవో సూచించారు. ఈ కార్యక్రమంలో టిడబ్ల్యూ ఇఇ హేమలత, డీఈలు సంపత్ కుమార్, రామిరెడ్డి, ఈఏఇ లు ప్రశాంత్, ప్రణీత, దేవిశ్రీ, ఏఇ చందర్‌రావు, టిఏలు రవి, శంకర్, లక్ష్మణ్, రాము, తిరుపతి, శ్రీనివాస్, జ్యోతి,ఎర్రయ్య, శోభన్‌బాబు, శ్రీనివాస్‌లు పాల్గొన్నారు.

## యువతను ప్రోత్సహిస్తున్న బ్లడ్ డోనర్స్

**ప్రాణాపాయ స్థితిలో రోగులకు పలువురి రక్తదానం**

**పలువురి మన్ననలు పొందుతున్న బ్లడ్ డోనర్స్**




**ఏటూర్‌నాగారం, ఏప్రిల్ 10,ప్రభాతవార్త:**

రక్తదానం ప్రాణదానం అంటూ పలువురు యువతను ప్రోత్సహిస్తూ ప్రాణాపాయ స్థితిలో ఉన్నవారికి రక్తదానం చేస్తూ మన్ననలు పొందుతున్న ఏటూర్‌నాగారం " బ్లడ్ డోనర్స్ సహాయ నిధి " సభ్యులను పలువురు అభినందిస్తున్నారు. స్థానిక సమాజిక వైద్యశాలలో సోమవారం మంగపేట, వాజేడు, ఏటూర్‌నాగారం, శనగకుంట గ్రామాలకు చెందిన పలువురు రోగులకు అత్యవసర పరిస్థితులలో రక్తం అవసరం కాగా, వెంటనే స్పందించిన ఏటూర్‌నాగారం బ్లడ్ డోనర్స్ ఆధ్వర్యంలో షఫి, రాజేష్, అనీల్, త్రివిక్రమ్‌లు రక్త నిధి కి రక్తదానం చేసి మానవత్వాన్ని చాటుకున్నారు. రక్తదానం చేసిన సభ్యులను ములుగుజిల్లా కెమిస్ట్ అండ్ డ్రగిస్ట్ ప్రధాన కార్యదర్శి అజ్మత్ ఖాన్ శాలువాలతో సన్మానించి ప్రశంసించారు. అనంతరం ఏటూర్‌నాగారంర బ్లడ్ డోనర్స్ సహాయనిధికి రూ. 1000 ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏటూర్‌నాగారం బ్లడ్ డోనర్స్ సంఘ సభ్యులు వాహిద్, ఖాజా పాషా, బండారి సంతోష్, హరీశ్, ప్రశాంత్, మరియు వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

# మహిళలకు కుట్టుమిషన్లు పంపిణీచేసిన మంత్రి

**కొడకండ్ల, ఏప్రిల్ 10 ప్రభాతవార్త :** మండలకేంద్రంలోని ఐకేపీ సెంటర్‌లో ఉచిత కుట్టు శిక్షణ, ఉపాధి, ఉద్యోగ కార్యక్రమంలో భాగంగా రాష్ట్రంలోని మొదటిసారిగా పాలకుర్తి నియోజకవర్గంలో పైలెట్ ప్రాజెక్టుగా ప్రారంభించి మొదటి విడత శిక్షణ పూర్తి చేసుకున్న మహిళలు మిషన్లను రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖమంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు సోమవారం పంపిణీ చేశారు. ఈసందర్భంగా శిక్షణ తీసుకున్న మహిళలతో వారి అనుభవాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మంత్రి దయాకర్‌రావు మాట్లాడుతూ మహిళలు ఆర్థికంగా బాగుపడితేనే కుటుంబం, గ్రామం, రాష్ట్రం, దేశం బాగుపడుతుందని, మహిళల సామాజిక ఆర్థిక పరిస్థితులు బాగా తెలుసుననీ, అనాదిగా మహిళలు పడుతున్న ఇబ్బందులు కళ్లారా చూశానని, అందుకే కుట్టు శిక్షణ మిషన్ల పంపిణీకార్యక్రమం చేపట్టినట్లు మంత్రి తెలిపారు. రూ.5.10కోట్లతో ఈ కార్యక్రమాన్ని పాలకుర్తిలో ప్రయోగాత్మకంగా చేపట్టినట్లు ఇందులో పదివేల మందికి శిక్షణ ఇవ్వడం తన లక్ష్యం అన్నారు. మొదటివిడతగా మూడువేల మందికి శిక్షణ ఇస్తున్నామన్నారు. ప్రస్తుతం వేయిమందికి శిక్షణ పూర్తయ్యిందని, సీఎంను ఒప్పించి ఒక్క పాలకుర్తి నియోజకవర్గంలో మాత్రమే ఈ శిక్షణ కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. ఒక్కోగ్రామంలో వందమంది మహిళలు శిక్షణ తీసుకోవాలన్నారు. శిక్షణ పూర్తయిన వారికి జూలై నుంచి వరంగల్ టెక్స్‌టైల్ పార్కులో ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామనానరు. ఉద్యోగాలకు వెళ్లడం ఇష్టంలేనివారికి స్వయం ఉపాధి అవకాశాలు కల్పిస్తామని, అందరికి శిక్షణ ఇచ్చే బాధ్యత తనదేనని మంత్రి తెలిపారు. మహిళలు ఆర్థికంగా ఎదిగేవిధంగా కృషిచేస్తానని, మీకు ఇచ్చిన మాట మీద నిలబడే మంచి మనుషులు మహిళలు అన్నారు. మీకోసం నేను ఇదంతా చేస్తున్నాను నాకోసం సీఎం కేసీఆర్ కోసం మీరు నిలబడాలని, ప్రభుత్వానికి, కేసీఆర్‌కు అండగా నిలవాలన్నారు. కేసీఆర్‌ను ప్రభుత్వాన్ని విమర్శించే వారికి ముందుండి బుద్ధిచెప్పాలన్నారు. జిల్లా కలెక్టర్ శివలింగయ్య మాట్లాడుతూ నియోజకవర్గంలో ఇరవై చోట్ల కుట్టు శిక్షణ ఇస్తున్నట్లు, అవసరం ఉన్నవారికే శిక్షణ జరిగిందని, శిక్షణ వల్ల తప్పకుండా ఉపయోగం ఉంటుందన్నారు. ఈరోజు శిక్షణ పూర్తి చేసుకున్న వారందరికి ఉపాధి లభిస్తుందని, నైపుణ్యం ఉన్నవారికి మంచి అవకాశాలు ఉంటాయని తెలిపారు. కార్యక్రమంలో ఆర్డీవోకృష్ణవేణి, డీఆర్‌డీవో జి.రాంరెడ్డినద, ఏపీడీ నూరుద్దీన్, డీపీఎంలు, సీసీలు, ఎంపీపీ జ్యోతి రవీంద్రనాయక్, జడ్పీటీసీ కెలోతు సత్తెమ్మ, మండలపార్టీ అధ్యక్షుడు సిందెరామోజీ, స్థానిక సర్పంచ్ పసునూరి మధుసూదన్,స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.





# ప్రజావాణి దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలి



## జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య

**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :** ప్రజావాణిలో ప్రజలు చేసుకున్న దరఖాస్తులను సంబంధిత అధికారులు త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ సిహెచ్. శివలింగయ్య సూచించారు. సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో అదనపు కలెక్టర్ ప్రఫుల్‌దేశాయ్‌తో కలిసి ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా పాలకుర్తి మండలం బొమ్మెర గ్రామానికి చెందిన దండెబోయిన కుమార్ అక్రమంగా తనభూమిని పట్టాదారు పాసుపుస్తకాలు చేసుకుని తనను బెదిరిస్తున్నారని వారిపై తగినచరనయలు తీసుకోవాలని దరఖాస్తు చేసుకోగా, లింగాలఘనపురం మండలం పటేల్‌గూడెం గ్రామానికిచెందిన కదుదూరి వెంకటయ్య కొనుగోలు చేసిన వ్యవసాయ భూమిని అప్పటినుంచి ఇప్పటివరకు కబ్జాలో ఉన్నానని అట్టి భూమిపై ధరణి పోర్టల్‌లో ఎక్కించి పాసుబుక్కు ఇచ్చి రైతుబంధు పథకం వర్తింపచేయాలని కోరారు. అలాగే పట్టణంలోని జీఎంఆర్ కాలనీవాసుల యాక్టైఫేట్ల రోడ్డును అక్రమంగా ఫినిషింగ్‌చేసి గోడ నిర్మాణం చేస్తున్న వారిపై చర్యలు తీసుకుని అట్టినిర్మాణాన్ని నిలిపివేయాల్సిందిగా కాలనీవాసులు దరఖాస్తు చేశారు. జిల్లా వ్యాప్తంగా రెవెన్యూశాఖకు సంబంధించి 44దరఖాస్తులు రాగా ఇతర విభాగాలకు చెందినవి మొత్తం కలిపి 62దరఖాస్తులు ప్రజావాణిలో వచ్చాయని ఇట్టి దరఖాస్తులను పరిశీలించి తమ పరిధిలో ఉంటే వెంటనే పరిష్కరిస్తామని లేనిపక్షంలో వారికి తగిన సూచనలు ఇవ్వడం జరుగుతుందని ఆయన తెలిపారు. జిల్లాస్థాయి ప్రజావాణి నుంచి వచ్చే దరఖాస్తులను అధికారులు వెంట వెంటనే పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశించారు. కార్యక్రమంలో ఆర్డీవోలు సిహెచ్.మధుమోహన్, కృష్ణవేణి, డీఆర్‌డీవో జి.రాంరెడ్డి, ఎస్‌డీసీఎస్ఎల్ఎస్ఈ వేణుమాధవ్, డీపీవో రంగాచారి, జడ్పీ సీఈవో వసంత, మున్సిపల్ కమిషనర్ రజిత, ఆర్టీసీ డీఎం జ్యోత్స్న, సీపీవో ఇస్మాయిల్, కలెక్టరేట్ పరిపాలన అధికారి మన్సూరి, జిల్లాలోని అధికారులు, సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు.

# వరంగల్ ఎంజిఎంలో
# అరకొర వసతులు

## కానరాని సీనియర్ వైద్య నిపుణులు
## ఎంజీఎను సందర్శించిన రిటైర్డ్ ఐఏఎస్ అధికారి

**ప్రభాతవార్త- పోచమ్మమైదాన్:** ఉత్తర తెలంగాణ ప్రజలకు పెద్ద ఆసుపత్రి అయిన వరంగల్ ఎంజీఎం ఆసుపత్రిలో రిటైర్ ఐఏఎస్ అధికారి ఆకునూరి మురళి సోమవారం ఆకస్మికంగా ఎంజీఎం ఆసుపత్రిని సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా నిర్వహించిన పత్రిక విలేకరుల సావేశంలో ఆయన మాట్లాడుతూ పేరుకే పేదల పెద్ద ప్రభుత్వ ఆసుపత్రి అరకొర వసతులు, సీనియర్ వైద్య నిపుణులే కానరాకుండా ఆస్పత్రిలోని రోగులకు జూనియర్ డాక్టర్లచే వైద్యం అందిస్తున్నారని రోగులపై సీనియర్ వైద్యులు పర్యవేక్షణ లేకపోవడం, ఎమ్మెర్జె వంటి వసతులు ఇంత పెద్ద ఎంజీఎం ఆస్పత్రిలో లేకపోవడం వీటిని గురించి వైద్య ఉన్నతాధికారులు పట్టించుకోకపోవడం వల్ల కొన్ని దురదృష్ట సంఘటన జరుగుతున్నాయని ఏండ్లు గడిచిన ఎంజీఎం ఆసుపత్రి పరిస్థితి మారడం లేదని ఆయన విచారణ వ్యక్తం చేశారు. అంతేకాకుండా ఎంజీఎం ఆస్పత్రిలోని ఐసీయు, ఆర్ఐసీయూ, ఇతర ముఖ్య విభాగాలలో ఉండవలిసిన సంబంధిత సీనియర్ వైద్య నిపుణులు అందుబాటులో ఎందుకు లేరని వైద్య సిబ్బందిని ప్రశ్నించారు. పేద ప్రజల ప్రాణాలు నిలపెట్టవలసిన ఎంతో చరిత్ర కలిగిన ఎంజీఎం ఆసుపత్రిని గాలికి వదిలేసారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం చొరవ తీసుకొని పేదల ఆసుపత్రి అయిన ఎంజీఎం ఆస్పత్రిలో అత్యాధునిక వైద్య పరికరాలచే వసతులు కల్పించాలని అంతేకాకుండా ముఖ్యంగా సంబంధిత మంత్రి, వైద్య శాఖ ఉన్నతాధికారుల పర్యవేక్షణ ఎంతైనా అవసరమని ఆయన పేర్కొన్నారు.



# గ్రీవెన్స్ ధరఖాస్తులు త్వరితగతిన పరిష్కరించాలి

## అధికారులను ఆదేశించిన జిల్లాకలెక్టర్ కె.శశాంక



**మహబూబాబాద్, ఏప్రిల్10, ప్రభాతవార్త**

ప్రజావాణిలో ప్రజలు ఇచ్చిన గ్రీవెన్స్ ధరకాస్తులను అధికారులు ఆలస్యం చేయకుండా త్వరితగతిన పరిష్కరించాలని అధికారులను కలెక్టర్ కె.శశాంక ఆదేశించారు. సోమవారం ఐడిఓసిలోని కాన్ఫరెన్స్ హాలులో నిర్వహించిన ప్రజావాణిలో అదనపు కలెక్టర్ అభిలాష అభినవ్‌తో కలిసి ప్రజల నుండి ధరఖాస్తులు స్వీకరించారు. పట్టణంలోని సిగ్నల్‌కాలనీకి చెందిన జి.ఉమ కాలనీలోని బస్తీ దవాఖానలో బతుకుదెరువు కోసం హెల్పర్‌పోస్టు ఇప్పించి సహాయం చేయాలని కోరారు. పట్టణానికి చెందిన మల్లం రాములు సర్వే నెంబర్.287ఎ లోని మా భూమిని మున్సిపాలిటీ వారు ఆక్రమించి షెడ్డు, స్తంభాలు పాతారని వాటిని తీసివేసి తమ భూమిని తమకు ఇప్పించి న్యాయం చేయాలని కోరారు. మరిపెడ మండలం ఉల్లెపల్లి గ్రామంలో లూనావత్ తండాకు చెందిన లూనావత్ యాకుబ్ తనకు వారసత్వంగా వచ్చిన భూమిని తనకు తెలియకుండా అన్యాయంగా ఇతర వ్యక్తులు పట్టా చేసుకొని ప్రభుత్వం ద్వారా వచ్చే పథకాలతో లబ్ధిపొందుతున్నారని తిరిగి తన పేరుపై పట్టా చేయించాగలరని కోరారు. అనంతరం అధికారులు తమ లాగిన్‌లో ఉన్న పెండింగ్ ధరఖాస్తులను త్వరగా పరిష్కరించాలన్నారు. అధికారులు యాసంగి వడ్ల కొనుగోలు కేంద్రాల ఏర్పాటుకు చర్యలు చేపట్టాలని తెలిపారు. ప్రజావాణిలో మొత్తంగా 78ధరఖాస్తులు అందాయని వాటి పరిష్కారం కొరకు సంబంధిత అధికారులకు ఆదేశించినట్లు పేర్కొన్నారు. ఈ ప్రజావాణిలో జిల్లా అధికారులు, ప్రజలు పాల్గొన్నారు.

# రసాబసాగా జిల్లాపరిషత్ సమావేశం

## అభివృద్ధి నిధులపై ప్రశ్నించిన జెడ్పీటీసీలు



**మహబూబాబాద్, ఏప్రిల్10, ప్రభాతవార్త**

మహబూబాబాద్ జిల్లాకేంద్రంలో సోమవారం జరిగిన జిల్లాపరిషత్ సమావేశం రసాబసాగా సాగింది. జెడ్పీటీసీలకు, అధికారులకు మధ్య జరిగిన వాగ్వివాదంతో కొంతమేర ఉద్రిగ్త వాతావరణం చోటుచేసుకొంది. కొంతమంది జెడ్పీటీసిలు జిల్లాపరిషత్‌లో అసలు ఏం జరుగుతుంది.. తమకు నిదులు ఎందుకు కేటాయించట్లేదని ప్రశ్నించారు. కేసీఆర్ ప్రవేశపెట్టిన పథకాలు అమలుకావట్లేదని ఆరోపించారు. సభకు ఎలాంటి హామీలు ఇస్తారో ఇచ్చి సభను నడపాలని కోరారు. నిధులు పక్కదారి పట్టిస్తున్నారని వాపోయారు. జిల్లాపరిషత్ చైర్మన్ అంగోతు బిందు అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఎమ్మెల్యే శంకర్‌నాయక్ మాట్లాడుతూ.. గ్రామపంచాయతీలు, మండలపరిషత్ కార్యాలయాలు సమన్వయంతో పనిచేసి గ్రామాల అభివృద్ధికి కృషిచేయాలన్నారు. గ్రామాలలో, పట్టణాలలో దెబ్బతిన్న రోడ్లను అధికారులు ప్రత్యేక దృష్టిపెట్టి బాగుచేయాలన్నారు. వేసవివిద్దడి దృష్ట్య ప్రజలకు నీటి ఇబ్బందులు కలుగకుండా చూసుకోవాలన్నారు. జెడ్పీచైర్‌పర్సన్ అంగోతు బిందు మాట్లాడుతూ.. జెడ్పిటిసిలకు, ఎంపిటిసిలకు ఇవ్వాల్సిన నిధులను ప్రభుత్వం నుండి ఉత్తర్వులు రాగానే విడుదల చేస్తామన్నారు. జిల్లా కలెక్టర్ శశాంక మాట్లాడుతూ.. జిల్లాలోని గ్రామపంచాయతీలలో అన్ని సదుపాయాలు కల్పించడానికి ప్రభుత్వం కృషిచేస్తుందన్నారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ అభిలాషఅభినవ్, ట్రైనీ కలెక్టర్ పింకేశ్వర్, జెడ్పీసీఈవో రమాదేవి, డిప్యూటి సిఈవో నర్మద, వైస్‌చైర్మన్ నూకల వెంకటేశ్వర్‌రెడ్డి, జిల్లాలోని జెడ్పిటిసిలు, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.